www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శుక్రవారం 6 జూన్ 2025
సంపుటి :07 సంచిక : 10 , పేజీలు : 12 వెల:రూ.5/-

## గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌తో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



## నేడు యాదాద్రికి సిఎం రేవంత్

**హైదరాబాద్,జూన్5( వెలుతురు):**
యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేయనున్నారు. గంధమల రిజర్వాయర్‌కి , ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి, యాదగిరిగుట్ట వేద పాఠశాలకి శంకుస్థాపన చేస్తారు. యాదగిరిగుట్ట మెడికల్ కాలేజీకి ఫౌండేషన్ స్టోన్ వేయనున్నారు. తుర్కపల్లి పబ్లిక్ మీటింగ్‌లో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించనున్నారు.

## స్థానిక ఎన్నికలకు కేబినేట్ ఆమోదం

- నెలాఖరులోగా లేదా జూలైలో స్థానిక ఎన్నికల నిర్వహణ
- ఉద్యోగుల డిఎ తదితర డిమాండ్లపై సానుకూలత
- ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమి
- కేబినేట్‌లో పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు

**హైదరాబాద్,జూన్5( వెలుతురు):**
స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగానే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోగా లేదా జూలైఓ ఎన్నికల నిర్వహణపై కసరత్తు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం కేబినెట్ సమావేశం జరిగింది.





## పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకమే శరణ్యం

- అమ్మ పేరుతో మొక్క నాటండి....
- మొక్కను కాపాడుకుంటే అమ్మను కాపాడుకున్నట్లే
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ లో తన నివాసంలో మొక్కలు నాటిన కేంద్ర మంత్రి

# స్టేటస్ రిపోర్ట్ వెంటనే ఇవ్వాలి

### తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు

### ఆర్సీబి జట్టుకు సన్మానంపై పలు ప్రశ్నలు

### బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ



- తొక్కిసలాట ఘనటపై పోలీసుల కేసు నమోదు
- దర్యాప్తును సిఐడికి అప్పగించిన ప్రభుత్వం
- ఘటనపై మెజిస్టీరియల్ విచారణకు ఆదేశం

**బెంగళూరు,జూన్5( వెలుతురు):**
చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు చేయాలని బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. మంగళవారం స్టేటస్ రిపోర్టును పరిశీలన చేస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. తొక్కిస్లాట ఘటనపై బెంగళూరు హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ఘటనపై ప్రభుత్వానికి సంబంధించి వివరాలను అడ్వొకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. రెండున్నర లక్షల మంది స్టేడియం వద్ద చేరుకున్నారని.. తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి చెందారని.. 56 మంది గాయాలు, 15 మంది డిశ్చార్జ్ అయ్యారని కోర్టుకు తెలిపారు. భద్రతాపరంగా అన్ని పటిష్టమైన చర్యలు చేపట్టామని ఏజీ కోర్టుకు వివరించారు. ఇంతటి భారీ స్థాయి కార్యక్రమాలు జరుగుతుంటే ఎందుకు భద్రతాపరమైన చర్యలు తీసుకోలేదని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు. అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని కానీ ఊహించని విధంగా ఘటన జరిగిందని అడ్వొకేట్ జనరల్ తెలిపారు. తొక్కిసలాట జరిగిన సమయంలో అంబులెన్స్ లో ఉన్నాయా? అని సీజే ప్రశ్నించారు. స్టేడియం వెలుపలే అంబులెన్స్‌లు ఉన్నాయని.. అయితే లెక్కకు మించి గాయపడిన వారు ఉండటంతోనే కాస్త సమస్య వచ్చిందని ఏజే సమాధానమిచ్చారు. మెజిస్టేరియల్ విచారణకు ప్రభుత్వం ఆదేశించిందని... 15 రోజుల్లోనే ఘటనపై నివేదికను కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు. స్టేడియంలోని 21 గేట్లు- తెరిచారా? అని కోర్టు ప్రశ్నించింది. మొత్తం గేట్లు- తెరిచామని అసలు ఎందుకు తొక్కిసలాట జరిగిందో విచారిస్తున్నామని అడ్వొకేట్ జనరల్ పేర్కొన్నారు.... ఇప్పటికే నిర్వాహకులకు

## మంత్రి కొండ సురేఖకు స్వల్ప అస్వస్థత..

- అభిమానులు ఆందోళనకు గురికావద్దు వైద్యులు

**హైదరాబాద్ వెలుతురు జూన్ 05:**
విరామం లేకుండా గత కొద్ది రోజులుగా వరంగల్ ఈస్ట్ నియోజకవర్గంలో విస్తృతంగా కార్యక్రమాలకు హాజరు కావడం, గురువారం రోజున ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాదు పీసీబీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రొగ్రాంలో



## మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

- ఎన్‌కౌంటర్‌లో మరో అగ్రనేత సింహాచలం మృతి
- నెలలోపే నంబాల తరవాత మరో అగ్రనేత హతం
- సింహాచలంపై కోటి రివార్డు ఉన్నట్లు పోలీసుల ప్రకటన

**రాయ్‌పూర్, జూన్5(వెలుతురు):**
మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలో విస్తరించిన నేషనల్ పార్క్‌లో కాల్పులు కొనసాగుతున్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు- భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం




## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడాలి

- మొక్కలు నాటడం, పెంచడం జీవిత చర్యల్లో భాగం చేయాలి
- కాలుష్య రహిత తెలంగాణ కొరకు కృషి చేద్దాం
- సమాజంలోని ప్రతి వ్యక్తి పర్యావరణాన్ని కాపాడుతానని ప్రతిన బూనాలి
- గోల్కొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మొక్కలు నాటిన మంత్రి
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 05:**
భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు మొక్కలు నాటి, వాటిని పెంచి కాపాడాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాలుష్యమండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన గోల్కొండ ఏరియా హాస్పిటల్ లో జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహిద్దిన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ మండలి పక్షాన జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నమని,చెట్లు నీడ ఇవ్వడంతో పాటు ఆక్సిజన్ అందిస్తాయని అన్నారు. చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ లో వచ్చే తరం ఆక్సిజన్ పెట్టుకునే స్థాయికి వస్తుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని అన్నారు. కాలుష్యం పెరిగిపోయి ప్రజలు క్యాన్సర్, షుగర్ వ్యాధులను బారినపడి మందులపై ఆధారపడుతున్నారని, కాలుష్యం పెరగకుండా హైదరాబాద్ మరో ఢిల్లీ కానీయకుండా, హైదరాబాద్ ప్రకృతి కి మారు పేరుగా ఉండాలంటే ఇక్కడ మనం చెట్లు నాడాలని, కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. గోల్కొండ ఏరియా హాస్పిటల్ కి వచ్చే వారికి మొక్కలు నాటే అవగాహన కల్పించాలని అన్నారు. తెలంగాణ మాది అనుకునే ప్రతి వ్యక్తి పర్యావరణాన్ని కాపాడడానికి ఒక శక్తిగా పర్యావరణాన్ని కాపాడడానికి మొక్కలు నానాటి ప్లాస్టిక్ ను మన దైనందిన జీవితం నుండి దూరం చేయాలని,మొక్కలు పెంచడం మన దిన చర్య గా భావించి




## వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యం

- పర్యావరణ పరిరక్షణలో ఎపిని అగ్రగామిగా నిలబెడతాం
- వచ్చే ఏడాదికల్లా ప్లాస్టిక్ వినియోగం లేకుండా చేస్తాం
- వ్యర్థాలతో విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం ఇస్తాం
- రాఖీ రోజున అన్నల నక్షాత్రానికి అనుగుణంగా విత్తనాల పంపిణీ
- వనజీవి రామయ్య స్ఫూర్తిని మరువలేము
- పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు
- పవన్ కళ్యాణ్‌తో కలసి మొక్కలు నాటిని బాబు

**అమరావతి, జూన్5(వెలుతురు):**
వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజధాని అమరావతి పరిధిలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతవరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మొన్నటి వరకు వనజీవి రామయ్యను చూశామని.. ఆయన లేకపోయినా ఇప్పుడు నల్లమల పరిరక్షణ కోసం అంకారావు కృషి చేస్తున్నారని అన్నారు. ఈరోజు ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు





## చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం


- వారికోసం అక్కడక్కడా ఊయలలుఏర్పాటు చేసే యోచన
- మహిళా స్వచ్ఛంద సంస్థలతో త్వరలో సమావేశం
- మేధోమధన సదస్సులో మంత్రి సీతక్క వెల్లడి

**హైదరాబాద్,జూన్5( వెలుతురు):**
త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళు



## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సీరియస్

- హుటాహుటిని ఎఐజి ఆస్పత్రికి తరలింపు
- ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్న హరీష్ రావు



**హైదరాబాద్,జూన్5( వెలుతురు):**
హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను వెంటనే గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. గుండె సంబంధిత సమస్యతో అస్వస్థతకు గురైనట్టు గుర్తించిన

(మొదటి పేజీ తరువాయి..)

## గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌తో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు

**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 05:**

గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ తో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. గురువారం ఆదిలాబాద్ రూరల్ మండలం తంతోలి గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సును ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. పలువురు రైతులతో మాట్లాడారు. రెవెన్యూ సదస్సులకు వచ్చే రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో అధికారులు మహేష్ నాయకులు దయాకర్ వెంకన్న, ముకుంద. మల్లేష్ తదితరులు ఉన్నారు

## పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకమే శరణ్యం



**న్యూఢిల్లీ వెలుతురు జూన్ 05:**

వాతావరణ మార్పులపై పోరాటానికి, భవిష్యత్ తరాల పరిరక్షణకు మొక్కలు నాటడమే శరణ్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. అందులో భాగంగా భారతీయ పౌరులందరూ తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రోజున ఉదయం న్యూఢిల్లీ జంతర్ మంతర్ లోని తన అధికారిక నివాసంలో బండి సంజయ్ మొక్కలు నాటారు. తన కార్యాలయ సిబ్బందితో మొక్కలు నాటించారు. అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. మొక్కల పెంపకం ద్వారా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు. వాతావరణ మార్పులపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అట్లాగే జీవ వైవిధ్య పరిరక్షణ, భవిష్యత్ తరాలకు హరిత భూమిని అందించేందుకు మనమంతా సామూహిక బాధ్యతగా భావించాలని అభిప్రాయపడ్డారు. అందులో భాగంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగితోపాటు ప్రతీ భారతీయ పౌరుడు “ఏక్ పేడ్ మా కే నామ్” నినాదంతో తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తద్వారా పర్యావరణ పరిరక్షణ అనేది ఇంటి నుంచే ప్రారంభమవుతుందని, తల్లుల అనురాగానికి, పోషణకు గుర్తుగా మొక్కలు నాటడం ఒక అర్థవంతమైన నివాళి అవుతుందని చెప్పారు.

## మంత్రి కొండ సురేఖకు స్వల్ప అస్వస్థత..

పాల్గొనడం... అటు తర్వాత సచివాలయంలో జరిగే క్యాబినెట్ సమావేశానికి హాజరు అయ్యేందుకు అవసరమైన డేటాను అధికారుల నుంచి సేకరిస్తున్న నేపథ్యంలో సకాలంలో ఆహారం తీసుకోలేకపోయారు. ఈ నేపథ్యంలోనే మంత్రి కొండా సురేఖ సచివాలయంలో స్వల్ప అస్వస్థతకు గురి అయ్యారు. అయితే, ఎటువంటి ఆందోళన అక్కర్లేదని వైద్యులు స్పష్టం చేశారు. అనంతరం అక్కడే వైద్యులు ప్రథమ చికిత్సను మంత్రి గారికి అందించారు. విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు.. సీఎం రేవంత్ రెడ్డి గారు మంత్రి గారి చెంతకు వచ్చి పరామర్శించారు. కొద్ది సేపు మంత్రి గారి వద్దనే ఉండి ఆమె యోగక్షేమాలు సీఎం గారు వైద్యులను అడిగి తెలుసుకోగా... ఒకటి, రెండు రోజులు విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని వైద్యులు ముఖ్యమంత్రి గారికి చెప్పారు. కాగా, ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోవాలని, ఇంటికి వెళ్ళి రెస్టు తీసుకోవాలని మంత్రి సురేఖ గారికి సీఎం గారు సూచించారు. ఈ నేపథ్యంలో మంత్రి సురేఖ గారు విశ్రాంతి తీసుకునేందుకు తన హైదరాబాద్ నివాసానికి వెళ్ళారు. కాగా, ఈ విషయం మీద తన వరంగల్ ఈస్ట్ నియోజకవర్గవాసులు, జిల్లాకు చెందిన వారు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి సురేఖ ఉద్ఘాటించారు. గత కొన్ని రోజులు బిజిబిజి షెడ్యూల్ నేపథ్యంలో ఆహారం సకాలంలో తీసుకోకపోవడంతోనే ఇబ్బంది తలెత్తిందని సురేఖ గారు చెప్పుకొచ్చారు. ప్రస్తుత పరిస్థితుల సందర్భంగా తన ఆరోగ్య నిమిత్తం వాకబు చేసిన మిత్రులు, సోదరులందరికీ మంత్రి సురేఖ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## స్థానిక ఎన్నికలకు కేబినేట్ ఆమోదం

ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రిమండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. కేబినెట్‌లో ప్రధానంగా లోకల్ బాడీ ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వర్షాకాలం నేపథ్యంలో జూన్, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అలాగే కాళేశ్వరంపై 300 పేజీల ఎన్డీఎస్ఏ రిపోర్ట్, 150 పేజీల విజిలెన్స్ రిపోర్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇచ్చారు. రిపోర్ట్‌పై మంత్రుల అభిప్రాయాలను సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకున్నారు. ఏపీలో పరిశ్రామికాభివృద్ధికి వివిధ జిల్లాల్లో ప్రభుత్వ భూములను బదిలీ చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్పెషల్ ఎక్సైజ్ సెస్ అమలు చేయాలని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాశాఖలో మరో డైరెక్టర్ నియామకం చేపట్టాలని మంత్రి మండలి నిర్ణయించింది. విద్యుత్ శాఖలో 300 పోస్టుల క్రియేషన్‌కు ఆమోదించింది. ఉద్యోగుల డిమాండ్లపై సుదీర్ఘంగా తెలంగాణ కేబినెట్ చర్చించింది. అధికారుల కమిటీ నివేదికపై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, ఆరోగ్య భద్రత సహా..పెండింగ్ బిల్లుల అంశాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. జహీరాబాద్ ఇండస్ట్రీయల్ అథారిటీ–ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళా సంఘాలకు బీమా నిధుల విడుదలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ–కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కేరాఫ్‌గా కొత్తగూడెం నిలిచింది. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీతో తెలంగాణ ఖ్యాతి పెరుగనుంది. ఈ సందర్భగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ– సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సీరియస్

వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకంగా ఉన్నట్టు సమాచారం. మాజీ మంత్రి హరీశ్‌రావు, పలువురు భారాస నేతలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకుని గోపీనాథ్ ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని హరీశ్‌రావు తెలిపారు. ప్రస్తుతం మాగంటి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు– సమాచారం. ఏఐజీ ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులిటెన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రి పాలయ్యారని తెలియటంతో మాజీ మంత్రి హరీష్ రావుతోపాటు– పలువురు బీఆర్ఎస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితిపై హరీష్ రావు స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. 'ఎమ్మెల్యే మాగంటి ఐసీయూలో ఉన్నారు. ఆయనకు చికిత్స కొనసాగుతోందని తెలిపారు.

# స్టేటస్ రిపోర్ట్ వెంటనే ఇవ్వాలి

నోటీ–సులు జారీ చేశామని స్పష్టం చేశారు. ప్రతి విచారణను పూర్తిస్థాయిలో వీడియో రికార్డింగ్ చేసి కోర్టులో ప్రవేశపెడతామని చెప్పారు. ఈ సందర్భంగా కోర్టులోని న్యాయవాది అడ్వొకేట్ జనరల్‌కు నాలుగు సూటి ప్రశ్నలు వేశారు. జరిగిన ఘటనలోని వాస్తవాలను కప్పిపుచ్చాలని చూస్తున్నారని... నాలుగు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరారు. క్రికెటర్లకు సన్మానం చేయాలని నిర్ణయించింది ఎవరు? ఆర్సీబీ నా లేక కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ నా... లేక రాష్ట్ర ప్రభుత్వామా...? రాష్ట్రం కోసం ఆడిన ఆటగాళ్లను సన్మానించడానికి రాష్ట్రానికి ఉన్న అర్హత ఏంటి? ఎందుకు అలా చేయాలని అనుకున్నారు? విధాన సౌధ, చిన్న స్వామి స్టేడియంలో రెండు చోట్ల కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన అవసరమేంటి? రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భద్రతా పరమైన చర్యలు ఏంటి? ఈ ప్రశ్నలకు అడ్వకేట్ జనరల్ సమాధానాలు చెప్పాలని లాయర్ కోరారు. విచారణ అనంతరం వెల్లడిస్తామని సమాధానం చెప్పారు.

- **తొక్కిసలాట ఘనటపై పోలీసుల కేసు నమోదు**

ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11మంది మృతి చెందిన ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఘటనపై సమాచార హక్కు కార్యకర్త స్నేహమయి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై కబ్బన్ పార్క్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆర్సీబీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్ఏ ఎంటర్–టైన్‌మెంట్ నెట్‌వర్క్స్, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ సహా తొక్కిసలాటతో సంబంధం ఉన్న పలువురిపై కేసు నమోదు చేసినట్లు– పోలీసులు వెల్లడించారు. నేరపూరిత నిర్లక్ష్యం కేసులో ఈ సంస్థలను నిందితులుగా పేర్కొని ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. మరోవైపు, ఈ కేసు దర్యాప్తును సీఐడీకి బదిలీ చేస్తున్నట్లు కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు కోర్టుకు ఇచ్చిన స్టేటస్ రిపోర్టులో ఈ విషయాన్ని ప్రభుత్వం పేర్కొంది. సీఐడీకి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఈ కేసును దర్యాప్తు చేస్తుందని తెలిపింది. తదుపరి దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు– చేయాలన్న ఆదేశాలతో పాటు ఎఫ్ఐఆర్ కాపీని సీఐడీకి అప్పగించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. ఈ విషాద ఘటనపై మెజిస్టీరియల్ విచారణ జరుపుతున్నట్లు– ప్రభుత్వం ప్రకటించింది. తొక్కిసలాటకు కారణాలేంటి? తలెత్తిన లోపాలు, జవాబుదారీతనం వంటి అంశాలను పరిశీలించేందుకు డిప్యూటీ– కమిషనర్, బెంగళూరు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ 15 రోజుల్లోగా విచారణ చేస్తారని ప్రభుత్వం తెలిపింది. స్టేడియం వద్ద 2.5లక్షల మంది ప్రజలు గుమిగూడారని, బెంగళూరు నగర పోలీసుల నుంచి 1380 మంది సిబ్బంది, 13 కేఎస్ఆర్పీ ప్లాటూన్ల ని మోహరించి విస్తృత ఏర్పాట్లు– చేసినట్లు– ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. కానీ, జనం భారీగా తరలిరావడంతో పలు గేట్ల వద్ద తొక్కిసలాట జరిగి 11మంది మృతిచెందగా.. 56మంది గాయపడ్డారని తెలిపింది.క్షతగాత్రుల్లో 50మంది అవుట్ పేషెంట్లుగా చికిత్స పొందగా, మరో ఆరుగురికి ఇంకా చికిత్స కొనసాగుతున్నట్లు– పేర్కొంది. స్టేడియం వద్ద పోలీస్ సిబ్బందితో పాటు– మూడు అగ్నిమాపక వాహనాలు, రెండు అంబులెన్స్‌లు, రెండు డి–శ్వాట్ యూనిట్లు–, ఒక నీటి ట్యాంకర్, కమాండ్ కంట్రోల్ వాహనం మోహరించినట్లు ప్రభుత్వం తెలిపింది. మృతుల కుటు–ంబాలకు రూ.10లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం క్షతగాత్రులకు వైద్య ఖర్చులన్నింటినీ భరించినట్లు తెలిపింది. అలాగే, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ సైతం మృతులకు రూ.5లక్షలు చొప్పున పరిహారం ఇస్తామని హామీ ఇచ్చింది.

# మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

చేసుకున్నాయి. మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు–లక్ష్మీ నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి –టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ నేతలు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్జీ, ఎస్టీ–ఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు–మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం. బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ చేయలేదు. బీజాపూర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీ–కి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం. ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ–సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు– బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది.

ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబంధించిన సమాచారం వెల్లడి కాలేదు. కేవలం మూడు వారాల వ్యవధిలో అగ్రనేతలను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా చత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోలు లొంగిపోయారు. మరోవైపు ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడాలి

జన్మదినం లకు ప్రత్యేక రోజులకు మొక్కలు నాటాలన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ చెట్టు నీడతోపాటు ప్రకృతి సహజమైన ఆక్సిజన్ ను అందిస్తుందని,చెట్టు నీడ వెలకట్టలేనిదని చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరూ చెట్టు ను నాటి సమాజంలో మార్పు తీసుకురావాలని శుభ కార్యక్రమాల్లో కేకులను కట్ చేసి హంగామా సృష్టించే బదులు మొక్కలు వాడాలని అన్నారు. కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడే బదులు జూట్ బ్యాగులను వాడాలన్నారు. కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మహియుద్దీన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని అన్నారు. గోల్కొండ ఆసుపత్రిలో ప్రతిరోజు 1200 నుండి 1500 మంది అవుట్ పేషెంట్లు వస్తున్నారని తెలిపారు. ఆసుపత్రిలో కొత్త భవనం నిర్మించేందుకు 6 కోట్లు , యంత్రాల కొనుగోలు కోసం 1.80 ట్ల రూపాయలు మంజూరైనవని తెలిపారు ఆస్పత్రిలో డాక్టర్లు, నర్సులు అదనంగా అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ పి. సురేష్, డి సి హెచ్ ఎస్ సూర్య కుమారి, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు శ్రీనివాసరావు, కార్పొరేటర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు , గోల్కోడ ఏరియా హాస్పిటల్ వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు

# వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యం

నాటుతున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. రాయలసీమ ప్రాంతంలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోందని.. దీని పర్యవసానంగా ఇతర ప్రాంతాల్లో కూడా గ్రీన్ కవర్ పెరుగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వానికి చెట్ల వల్ల ఉపయోగం తెలియదని.. వారికి చెట్లు నరకడం తప్ప చెట్లు పెట్టడం తెలియదని విమర్శించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో వెళితే కింద రోడ్డుపై చెట్లు నరికేవారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వస్తుంటే ఎక్కడైనా ఒక్క చెట్టు తాము నరుకుతున్నామా అని ప్రశ్నించారు. కొన్ని దేశాల్లో చెట్లు నరికితే శాశ్వతంగా జైల్లో పెడతారన్నారు. చెట్లు నరికితే మనిషిని చంపినట్టే అని కొన్ని దేశాల్లో చట్టాలు కూడా ఉన్నాయన్నారు. నాలుగు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 37 శాతం గ్రీన్ కవర్ రావాల్సి ఉందన్నారు. జీవితంలో 10 చెట్లు కంటే ఎక్కువ పెట్టి పెంచుతున్నవారు ఉన్నారని.. అసలు చెట్లు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది అని సీఎం చంద్రబాబు నిలదీశారు. అందుకే ఈ ఏడాది 5 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. రాష్ట్రంలో అడవులను 37 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది. అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలన్నారు. గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికే పెద్ద సవాల్‌గా మారింది. దీంతో వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. పద్మశ్రీ వనజీవి రామయ్య నా వద్దకు ఎప్పుడు వచ్చినా.. మొక్క తీసుకుని వచ్చేవారు. ఆయన్ను అందరం స్మరించుకోవాల్సిన అవసరముంది. ఇవాళ 16 రకాల మొక్కలు నాటాం. మూడేళ్ల వరకు మనం మొక్కను కాపాడితే తర్వాత అదే పెరుగుతుంది. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం కూడా పర్యావరణ పరిరక్షణలో కీలకమైంది. స్వర్ణాంధ్ర అంటే కేవలం ఆదాయం పెంచడం మాత్రమే కాదు. ఆరోగ్యం, పర్యావరణాన్ని రక్షించుకోవడమూ అందులో భాగమే. నా మనసుకు బాగా దగ్గరగా ఉండే సబ్జెక్ట్ పర్యావరణ పరిరక్షణ అని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం మనుషులకే కాదు.. జంతువులకూ ప్రమాదంగా మారింది. మనం తినే తిండి, పండించే పంటలు ప్లాస్టిక్ మయం అవుతున్నాయి. కొందరు చికెన్ వ్యర్థాలను చేపల పెంపకంలో వాడుతున్నారు. చేపలకు చికెన్ వ్యర్థాలు వేస్తే... అనారోగ్య సమస్యలు వస్తాయి. స్వార్థంతో కాకుండా అందరం భావితరాల కోసం బతకాలి. రాయలసీమలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోంది. చెత్త నుంచి కూడా సంపద సృష్టించే మార్గాలు ఉన్నాయి. వరి వ్యర్థాల నుంచి కూడా బయో ఫ్యూయల్ తయారు చేసే అవకాశం ఉంది. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రయత్నాలను గతంలోనే ప్రారంభించాం. తెదేపా ప్రారంభించిన ప్రయత్నాలను గత వైకాపా ప్రభుత్వం మధ్యలోనే నిలిపివేసిందని చంద్రబాబు అన్నారు.రాఖీలు కట్టే చెల్లెమ్మలకు ఇకపై అన్న నక్షత్రం పేరుకు తగ్గట్టుగా విత్తనాలు ఇస్తామన్నారు. ఈ ఏడాదిలోనే ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చూడతామని తెలిపారు. నక్షత్రం చూసుకుని అన్నకు రాఖీ కడితే చెట్ల పెంపకానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఇంట్లో రూఫ్ టాప్ గార్డెన్ లేదా కిచెన్ గార్డెన్ ఏర్పాటు– చేసుకోవాలని సూచించారు. చేపలు, చికెన్, ఇళ్లలో నుంచి వచ్చే వెస్ట్‌తో రీసైక్లింగ్‌కు ఉపయోగిస్తామన్నారు. నల్లమల అడవుల్లో విలువైన మూలికలు ఉన్నాయన్నారు. ఎర్రచందనంతో పాటు– నల్లమల అడవులలో ఉన్న వనమూలికలనూ కాపాడుకోవాలని చెప్పుకొచ్చారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని.. వచ్చే మూడేళ్లలో వెస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు వస్తున్నాయన్నారు. వచ్చే ఏడాది నాటికి పూర్తిగా ప్లాస్టిక్‌ను నిషేధిస్తామన్నారు. 175 నియోజక వర్గాల్లో నగర వనాలు ఏర్పాటు– చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఇదే రోజు కోటి మొక్కలు నాటాలని సంకల్పం పెట్టుకున్నాం అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.. అమరావతి రాజధాని ప్రాంతం అనంతవరంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం - వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభం అయింది. సభ ప్రాంగణంలో ఏర్పా–టైన స్టాళ్లను పరిశీలించారు సీఎం చంద్రబాబు డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్, కొంతమంది మంత్రులు అధికారులు కూడా స్టాళ్లు పరిశీలించారు.. స్టాల్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు చంద్రబాబు, పవన్ కల్యాణ్... పర్యావరణ దినోత్సవానికి గుర్తుగా మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా ఏర్పాటు– చేసిన కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ఇదే రోజు కోటి మొక్కలు నాటాలని సంకల్పం పెట్టుకున్నాం అన్నారు.. అడవుల్లో కార్చిచ్చు ఆపే ప్రయత్నాలు చేయాలన్న ఆయన.. అటవీ పరిరక్షణ సమితి ఉద్యమకారులు అంకారవు అడవుల పరిరక్షణకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు.. గతంలో ఇంటి అడ్రెస్ కావాలంటే అదిగో.. ఆ మర్రిచెట్టు పక్కవీధిలో అనేవారు.. ఇప్పుడు అసలు అలాంటి పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ తలమానికంగా ఉండాలని ఆకాక్షించారు.. ఇక, అందరికి మనస్ఫూర్తిగా పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

## చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం

తున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేథో మధన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు– జరిగిన మేథో మధన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేథో మధన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. ౖ÷లంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు.మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు.1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారని అన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. అంగన్వాడీ గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని.. కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బంది అని తెలిపారు. కరీంనగర్‌లో ప్రతీ శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను , హాజరును పెంచాలని మంత్రి ఆదేశించారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీంలను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని హెచ్చరించారు. అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు తప్పవన్నారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క వెల్లడించారు.

వెలుతురు

# ప్రకృతిని కాపాడుకుంటేనే మనుగడ

- అదే మనలను కాపాడుతుంది
- పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా ముందుకు రావాలి
- సిఎం రేవంత్ రెడ్డి పిలుపు



**హైదరాబాద్,జూన్5( వెలుతురు):**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కార్యాలయం తరపున ఒక ప్రత్యేక సందేశాన్ని విడుదల చేశారు. ప్రకృతిని మనం కాపాడితే, అదే మనల్ని కాపాడుతుందని సీఎం స్పష్టంగా తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణగా ఉన్న నేపథ్యంలో, ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించే దిశగా కృషి చేయాలని, దానికి సంబంధించి ప్రతిజ్ఞ చేయాలని సీఎం కోరారు. సహజ వనరుల సంరక్షణకు ప్రతిసారీ ప్రభుత్వం కట్టు-బడి ఉంటుందని, రాబోయే తరాల కోసం ఈ వనరులను నిలుపుదల చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ సందర్భంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా ఓ ప్రకటనను విడుదల చేశారు. చెట్లను పెంచాలి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. మన ఆరోగ్యం కోసం కాదు, మన భవిష్యత్ తరాల భద్రత కోసమూ పర్యావరణాన్ని కాపాడాలని అంటూ ఆమె పిలుపునిచ్చారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న వేళ, రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా వన మహోత్సవం నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. గత ఏడాది అనుభవాల నేపథ్యంలో, ఈసారి మరింత విస్తృతంగా చెట్ల నాటే కార్యక్రమాలను చేపట్టేందుకు మంత్రి సురేఖ అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు.

# 25 కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేశాం

- ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డిఎ కృషి
- ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ,జూన్5( వెలుతురు):**

పేద ప్రజల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. ప్రజలను పేదరికం నుంచి బయట పడేయటానికి, వారు స్వయంసమృద్ధి సాధించేందుకు ఎన్‌డీఏ దశాబ్ద కాలంగా సాగిన పాలనలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్నట్లు తెలియచేశారు. 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయంసమృద్ధి భారత్‌ను తయారుచేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాము ప్రవేశపెట్టిన అన్ని పథకాలు పేదల జీవితాలను మార్చాయన్నారు. పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించాయి. మోదీ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీంతో ఆయన 11 ఏళ్లపాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగినట్లవుతుంది. ఈసందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన మంత్రివర్గ సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశిరచుకొని.. వాటిని సాధించేందుకు ఉత్సాహంగా పనిచేయాలని సహచరులకు సూచించారు. ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

# అయోధ్యలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కరణ

- రామ దర్బార్ విగ్రహాలకు వేదోక్తంగా ప్రాణప్రతిష్ట



**అయోధ్య,జూన్5( వెలుతురు):**

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయంలో గురువారం మరో అద్భుతం చోటుచేసుకుంది. అంగరంగ వైభవంగా రామమందిర మొదటి అంతస్థులో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హాజరయ్యారు. వేద మంత్రోచ్చారణ, హవనంతో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి సముదాయంలో రాజారామ్, ఇతర దేవతలను ప్రతిష్టించారు. గతేడాది జనవరిలో జరిగిన మొదటి ప్రాణ ప్రతిష్ఠ తర్వాత జరిగిన రెండవ కార్యక్రమం ఇది. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుక జూన్ 3న ప్రారంభమైంది. జూన్ 5న ముగింపు వేడుకతో ముగుస్తుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఆంజనేయ సేవా ట్రస్ట్ నిర్వహించింది. రామాలయంలోని మొదటి అంతస్తులో రామ దర్బార్ విగ్రహాలకు (రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడు) ప్రాణ ప్రతిష్ఠతో పాటు మరో ఏడు దేవాలయాల్లో విగ్రహాల ప్రతిష్ఠ జరిగింది. ఈ ప్రాణ ప్రతిష్ఠ ఆచారాన్ని చందౌలి జిల్లాకు చెందిన ప్రసిద్ధ పండిట్ జైప్రకాష్ నేతృత్వంలో 101 మంది వేద ఆచార్యులు నిర్వహించారు.

# బెంగుళూరు ఘటనపై దిద్దబాటు చర్యలు

- పోలీస్కమిషనర్‌పై సస్పెన్షన్ వేటు

**బెంగళూరు,జూన్5( వెలుతురు):**

ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో చోటుచేసుకున్న విషాద ఘటనపై కర్ణాటక ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. బెంగళూరు పోలీస్ కమిషనర్‌తో పాటు తొక్కిసలాటతో సంబంధం ఉన్న ఇతర పోలీస్ ఉన్నతాధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు సీఎం సిద్ధరాయ్య ఆదేశాలు జారీ చేశారు. ఆర్సీబీ, డీఎన్ఏ ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులను అరెస్టు చేయాలని సీఎం ఆదేశించారు. తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు చేసేందుకు విశ్రాంత హైకోర్టు జడ్జి నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు- సిద్ధరామయ్య తెలిపారు. ఈ కమిషన్ 30 రోజుల్లో నివేదిక సమర్పిస్తుందని తెలిపారు.

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం... భవిష్యత్ ప్రపంచాన్ని కాపాడుదాం

- ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రభుత్వం, ప్రజలు సంయుక్త కృషి అవసరం
- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- పీసీబీ కార్యాలయంలో వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే వేడుకల్లో పాల్గొన్న మంత్రి సురేఖ




**హైదరాబాద్ వెలుతురు జూన్ 05:**

పర్యావరణాన్ని పరిరక్షించుకొని... భవిష్యత్ ప్రపంచాన్ని కాపాడుకోవాల్సిన అవసరం, బాధ్యత... మన అందరిపై ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. యావత్ ప్రపంచానికే సవాలుగా మారిన ప్లాస్టిక్ మహమ్మారి నిర్మూలనకు తెలంగాణ ప్రభుత్వం, ప్రజలు సంయుక్త కృషి అవసరం ఆమె అభిప్రాయపడ్డారు.

మనం అందరం కలిసి మన పర్యావరణాన్ని రక్షించుకోవాలి.. సంరక్షించుకోవాలనే బాధ్యతను ఈ వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ఇదొక విప్లవాత్మకమైన చర్యగా తాను




అభివర్ణిస్తున్న అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పీసీబీ మెంబర్ సెక్రటరీ రవి గూగులోత్, పిసిబీ బోర్డు మెంబర్లు సత్యనారాయణ రెడ్డి, విజయ లక్ష్మీ, జయదేవ్, పిసిబి ఉద్యోగులు, సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాగా, ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ ఉద్దేశించి విద్యార్థులు పలు అవగాహన సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. ఈ సంవత్సరం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని ప్రపంచవ్యాప్తంగా అంతం చేయడం,"(Ending Plastic Pollution- Globally) అనే థీమ్ తో ఈ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నమని గుర్తు చేశారు. ఈ రోజు మన రాష్ట్రం, దేశమే కాకుండా యావత్ ప్రపంచమంతా ప్లాస్టిక్ సమస్యను పెద్ద ఎత్తున ఎదుర్కొంటున్నదన్నారు. అందుచేత, ప్లాస్టిక్ కాలుష్యం నిర్మూలన వైపు మనమంతా దృష్టిసారించాల్సిన అవసరం ఉన్నదన్నారు.

ప్లాస్టిక్ అనేది సులభంగా కుళ్ళిపోయే పదార్థం కాదని మన అందరికీ తెలిసిందే అని... అది వందల, వేల సంవత్సరాల పాటు మన మట్టి, నదులు, సముద్రాలలో ఉండిపోతూ తీవ్ర నష్టం చేస్తున్నదనీ ఆందోళన వ్యక్తం చేశారు. భూమి మీద ఉన్న వనరుల్లోకి విష పదార్థాలను విడుదల చేస్తూ సమస్త జీవరాశు లకు పెను ముప్పుగా మారుతోందని వాపోయారు. 1960, 1970ల నుంచి సముద్రాలలో ప్లాస్టిక్ పెద్ద ఎత్తున పేరుకుపోతున్నట్లు శాస్త్రీయ అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. నీటిలో జీవ వైవిధ్యానికి, ఆహార భద్రతకు ఈ ప్లాస్టిక్ ప్రమాదంగా మారుతున్నదన్నారు. భారతదేశం ప్రతి సంవత్సరం సుమారు 12.65 కోట్ల కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తోందని నిపుణులు చెబుతున్నారన్నారు. ప్రతి నిమిషం ప్రపంచవ్యాప్తంగా సుమారు 20 లక్షల సింగిల్-యూస్ ప్లాస్టిక్ సంచులు పంపిణీ అవుతున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయన్నారు. నిమిషానికి 10 లక్షల ప్లాస్టిక్ బాటిళ్లు కొనుగోలు అవుతున్నాయని, 2026 నాటికి ఈ సంఖ్య 50 కోట్లకు పైగా ఉంటుందని మన పర్యావరణ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం 80 లక్షల నుంచి 120 లక్షల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ సముద్రాల్లోకి చేరుతోందని... ఇది ప్రపంచ తీర ప్రాంతాలను అనేక వ్యర్థాలతో కప్పేసేంత ప్రమాదం ఉందన్నారు. 91% ప్లాస్టిక్ వ్యర్థాలు రీసైకిల్ కావడం లేదని... 1950ల నుంచి ఇప్పటివరకు 830 కోట్ల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అయిందన్నారు. అందులో సుమారు 500 కోట్ల టన్నులు పర్యావరణ కాలుష్యంగా మారాయన్నారు. ఇదే ధోరణి కొనసాగితే, 2050 నాటికి ఈ సంఖ్య 1200 కోట్ల టన్నులకు చేరవచ్చన్నారు. అయితే, గణాంకాలు మనల్ని హెచ్చరిస్తున్నది ఏమిటంటే ప్లాస్టిక్ నిర్మూలనకి వెంటనే, కఠిన చర్యలు తీసుకోవాలని నొక్కి చెబుతున్నదన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నదని గుర్తు చేశారు. గత ఏడాది 20.2 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంటే . 19.04 కోట్ల మొక్కలను నాటినమని... అంటే 95 శాతం టార్గెట్ రీచ్ అవడం చాలా గొప్ప విషయం అని చెప్పుకొచ్చారు. ఇందుకు ఫారెస్టు డిపార్టుమెంట్ ఉన్నతాధికారులు, సిబ్బందిని తాను ప్రత్యేకంగా అభినందిస్తునట్టు చెప్పారు. ఈ సంవత్సరం కూడా వనమహోత్సవంను భారీ స్థాయిలో చేపట్టాలని నిర్ణయించామని తెలిపారు. పర్యావరణ మెరుగు పరిచేందుకు తమ ప్రభుత్వం, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎకో టూరిజం, పార్కుల్లో కీలక మార్పులు చేపడుతున్నమని వివరించారు. సహజ వనరులు మన సమిష్టి వారసత్వమని... వీటిని జాగ్రత్తగా, న్యాయంగా వినియోగించి భావితరాలకు అందించడం మన బాధ్యత అని మంత్రి సురేఖ నొక్కి చెప్పారు. పాలసీ రూపకర్తలుగా, నిర్వాహకులుగా, పౌరులుగా మనం రాజ్యాంగబద్ధంగా ప్లాస్టిక్ నిర్మూలించేందుకు పని చేయాలని అన్నారు. సింగిల్-యూస్ ప్లాస్టిక్‌లను తొలగించి, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలన్నారు. బాధ్యతాయుతమైన రీసైక్లింగ్, పునర్వినియోగం కోసం మౌలిక సదుపాయాలను నిర్మించాలని అన్నారు. అందుకోసం తమ ప్రజా ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నదన్నారు. ముఖ్యంగా, ప్రతి పౌరుడికి పర్యావరణ పరిరక్షణ బాధ్యతను గుర్తు చేయాల్సిన అనివార్యత ఉందన్నారు. తద్వారా భావి తరాల కోసం మనం పర్యావరణాన్నీ కాపాడగలుగుతామన్నారు.

1972లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రారంభమైన ప్రపంచ పర్యావరణ దినోత్సవం, 150కి పైగా దేశాలను ఒకే వేదిక కిందకి తీసుకువచ్చి, పర్యావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు కృషి చేస్తున్నదన్నారు. ఈ సంవత్సరం, ప్లాస్టిక్ కాలుష్యం అనే కీలక సమస్యపై దృష్టి సారించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్లాస్టిక్ రహిత పర్యావరణాన్ని సృష్టించేందుకు కట్టుబడి ఉందన్నారు. వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా... గురువారం రోజున కొన్ని మంచి నిర్ణయాలతో ప్లాస్టిక్ నివారణలో ముందంజలో ఉంటామని మరోసారి ప్రతిజ్ఞ చేస్తున్నామని మంత్రి సురేఖ చెప్పారు.లి కాగా, 2018లో, భారతదేశం 2022 నాటికి సింగిల్-యూస్ ప్లాస్టిక్‌లను తొలగించాలని ప్రతిజ్ఞ చేసిందనీ మంత్రి వెల్లడించారు. ఈ చర్యే దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ సంచులు, కట్లరీలపై నిషేధానికి ప్రేరణగా నిలిచిందన్నారు. తెలంగాణ ఈ నిర్ణయం, విధానాన్ని మరింత ఉత్సాహంతో కొనసాగిస్తోందన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు-2025లో జెనీవాలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి యావత్ ప్రపంచమంతా కీలక చర్చలు జరపనున్నదన్నారు. తెలంగాణ ఈ లక్ష్యాలకు సంఘీభావంగా ఉంటుందని వెల్లడించారు. 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి ఆతిథ్యం ఇస్తున్న రిపబ్లిక్ ఆఫ్ కొరియా, ప్లాస్టికును మరింత వేగంగా నిలువరించేందుకు వ్యూహాలు రచించనున్నదన్నారు. అయితే, మనం 5Rలను రిఫ్యూజ్ (తిరస్కరించాలి ), రిడ్యూస్ (తగ్గించాలి), రీయూస్ (పునర్వినియోగించాలి, రీసైకిల్ (పునఃచక్రీకరణ), రీథింక్ (పునరాలోచన)

పాటించాలన్నారు. తెలంగాణలో ప్లాస్టిక్ రహిత ప్యాకేజింగ్‌ను వినియోగిస్తున్న చేస్తున్న స్టార్టప్‌లు, పరిశ్రమలను తమ ప్రజా ప్రభుత్వం సమర్థిస్తున్నదన్నారు. మొక్కల ఆధారిత ప్లాస్టిక్‌లు, పునర్వినియోగ కంటైనర్‌లు ఇందులో భాగంగా ఉన్నాయన్నారు. పాఠశాలలు, యువత, పర్యావరణ ప్రేమికులు, సామాజిక కార్యకర్తలను ప్లాస్టిక్ వ్యతిరేక ప్రచారాలలో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడిన తరాన్ని తయారు చేస్తున్నామన్నారు. తెలంగాణలోని వ్యాపార సంస్థలు తమ ఉత్పత్తుల నుంచి వచ్చే వ్యర్థాలను నిర్వహించే విస్తరిత ఉత్పాదక బాధ్యతను స్వీకరించాలని... ఆ మేరకు బాధ్యత తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రతి పౌరుడినీ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలనీ, రీసైక్లింగ్‌కు సహకరించాలని ఆ శాఖ మంత్రిగా కోరుతున్నట్టు సురేఖ చెప్పారు.

తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (TGPCB) చేసే ఈ అవగాహన ప్రచారం, "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం,"ను ప్రారంభిస్తున్నందుకు తనకు గర్వంగా ఉందన్నారు. ఈ ప్రచారం మన రాష్ట్రంలో అవగాహన కల్పించి, చర్యలకు స్ఫూర్తినిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో యువతతో పాటు సమాజానికి కూడా ప్రత్యేక బాధ్యత ఉందన్నారు. మన దేశ యువత మనకి కేవలం వారసులు మాత్రమే కాదనీ, పర్యావరణ పరిరక్షణ వైపు మనల్ని నడిపించే శక్తులన్నారు. మన రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ క్రుషి చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అనివార్యత ఉందన్నారు. ఈ సందర్భంగా, ప్రభుత్వ విభాగాలు, ప్రైవేట్ సంస్థలు, సామాజిక సంస్థలు అందరూ కలిసి ఆదర్శవంతంగా పర్యావరణ పరిరక్షణ కోసం నడుం బిగించాలని మంత్రి సురేఖ కోరారు.

ఈ కార్యక్రమం అనంతరం మంత్రి సురేఖ ఉత్తమ పర్యావరణ ప్రదర్శన అవార్డు గ్రహీతలను అభినందించారు. ఆ వివరాలు కింద గమనించవచ్చు.

తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు
టీజీపీసీబీ గ్రీన్ ఛాంపియన్ అవార్డులు 2025:
కాలుష్య నియంత్రణ విభాగంలో ఉత్తమ పరిశ్రమలు
1 మెస్సర్స్. హిందూస్తాన్ కోకా కోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్, సిద్దిపేట జిల్లా
2 మెస్సర్స్. లారస్ సింథసిస్ ప్రైవేట్ లిమిటెడ్. మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా

టీజీపీసీబీ గ్రీన్ ఛాంపియన్ అవార్డులు 2025:
ఉత్తమ ప్రభుత్వ ఆసుపత్రులు
1 మెస్సర్స్. సౌత్ సెంట్రల్ రైల్వే సెంట్రల్ హాస్పిటల్
2 మెస్సర్స్. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆసుపత్రి (TGSRTC)

టీజీపీసీబీ గ్రీన్ ఛాంపియన్ అవార్డులు 2025:
ఉత్తమ ప్రైవేట్ ఆసుపత్రులు
1 మెస్సర్స్. యశోద హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సెరిలింగంపల్లి
2 మెస్సర్స్. AIG హాస్పిటల్స్ సెరిలింగంపల్లి

టీజీపీసీబీ గ్రీన్ ఛాంపియన్ అవార్డులు 2025:
ఉత్తమ గ్రామ పంచాయతీలు
1 చామనపల్లి గ్రామ పంచాయతీ కరీంనగర్
2 మల్లంపల్లి గ్రామ పంచాయతీ ములుగు
3 మేడేపల్లి గ్రామ పంచాయతీ ఖమ్మం

టీజీపీసీబీ గ్రీన్ ఛాంపియన్ అవార్డులు 2025:
ఉత్తమ మునిసిపాలిటీలు
1 నార్సింగి మున్సిపాలిటీ
2 నారాయణపేట మున్సిపాలిటీ
3 తుర్కయంజల్ మున్సిపాలిటీ
4. శంకర్‌పల్లి మున్సిపాలిటీ
5. గజ్వేల్ మున్సిపాలిటీ
6. కోరుట్ల మున్సిపాలిటీ

టీజీపీసీబీ గ్రీన్ ఛాంపియన్ అవార్డులు 2025 :
ఉత్తమ స్వయం సహాయక బృందాలు (గ్రామీణ)
1 సుబ్రమణ్య స్వామి స్వయం సహాయక బృందం
2 డ్వాక్రా కమల స్వయం సహాయక బృందం
3 సంపంగి స్వయం సహాయక బృందం

టీజీపీసీబీ గ్రీన్ ఛాంపియన్ అవార్డ్స్ 2025 :
ఉత్తమ స్వయం సహాయక బృందం (అర్బన్)
1 శ్రీ గణేష్ స్వయం సహాయక బృందం
2 స్టార్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్
3 జయభారతి స్వయం సహాయక బృందం

టీజీపీసీబీ గ్రీన్ ఛాంపియన్ అవార్డులు 2025:
పర్యావరణ నిర్వహణలో ఉత్తమ కళాశాలలు
1 ప్రభుత్వ నగర కళాశాల
2 ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్దిపేట
3 ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మహిళలు) బేగంపేట

టీజీపీసీబీ గ్రీన్ ఛాంపియన్ అవార్డులు 2025:
ఉత్తమ పాఠశాలల పర్యావరణ నిర్వహణ
1 ZPH స్కూల్ వేంసూర్ ఖమ్మం
2 ZPH స్కూల్ రెంగర్ల నిజామాబాద్
3 ఎంపీపీ స్కూల్ నిజాంపూర్ సంగారెడ్డి

టీజీపీసీబీ గ్రీన్ ఛాంపియన్ అవార్డ్స్ 2025:
నైట్ పెట్రోలింగ్ విధుల్లో అత్యుత్తమ ప్రదర్శన:
1 శ్రీ.పి.శ్రవణ్ కుమార్ అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్
2 శ్రీ.ఎస్.వి.ఫణి కిరణ్ ప్రాజెక్ట్ విశ్లేషకుడు
3 శ్రీ.బి.సేవా నాయక్ ప్రాజెక్ట్ విశ్లేషకుడు.

# మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వద్దు

- మాస్కులు ధరించే పరిస్థితి రావద్దన్న పొన్నం
- తార్నాక ఆర్టీసీ ఆస్పత్రికి పర్యావరణ అవార్డు

**హైదరాబాద్,జూన్5( వెలుతురు):**

మొక్కలను నాటడంలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మంత్రి మొక్కలు నాటారు. కాలుష్య నియంత్రణ చేయకపోవడంతో అనేక రకాల వ్యాధులు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని.. వాటిని సంరక్షించుకోవాలని కోరారు. ఇదిలావుంటే తెలంగాను రోడ్డు రవాణ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న తార్నాక ఆస్పత్రికి పర్యావరణ అవార్డు లభించింది. టీ-జీఎస్ ఆర్టీసీ తార్నక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు దక్కింది. పర్యావరణ పరిరక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఈ అవార్డు లభించింది. ప్రభుత్వ ఆస్పత్రుల కేటగిరిలో బయోమెడికల్ వేస్ట్ మేనేజ్ మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ తగ్గింపులో ఆస్పత్రి చేసిన కృషికి గాను ఈ అవార్డు వచ్చింది. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని సనత్ నగర్ టీ-బీపీసీబీ కార్యాలయంలో ఈ అవార్డును ఆస్పత్రి బృందానికి మంత్రి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ అవార్డును టీ-జీఎస్‌ఆర్టీసీ ఆస్పత్రి బృందానికి ముఖ్యఅతిథిగా వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేశారు. తార్నాక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు లభించడం పట్ల ఆ సంస్థ ఎండీ సజ్జనార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ఆస్పత్రిలో ఆరోగ్య సంరక్షణను మెరుగుపర్చడం తోపాటు-, పర్యావరణ పరిరక్షణ కొనసాగించేందుకు ప్రేరణ అని అన్నారు ఆస్పత్రిలో బయో-మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఎ÷-లాస్టిక్ వేస్ట్ తగ్గింపు, ఘన వ్యర్థాల నిర్వహణ పకడ్బందిగా చేస్తోన్న వైద్యులు, సిబ్బందిని ఈ సందర్భంగా సజ్జనార్ అభినందించారు.

# సంపాదకీయం..

## పర్యావరణ విధ్వంసం ఆగేదెప్పుడు?

ఏటా జూన్ 5న పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నా.... ప్రయోజనాలు, విధ్వంసాల గురించి చర్చించుకుంటున్నా మార్పు మాత్రం కానరావడం లేదు. ఈ భూమి ఏమైతే మనకేంటి అన్న ధోరణిలో పాలకులు, ప్రజలు ఉన్నారు. ప్రకృతికి మనిషే ప్రథమ శతృవుగా మారాడు. అదే మనలను విధ్వంసం చేస్తోంది. రకరకాల జబ్బులకు కారణమవుతోంది. అయినా మనలను మనం సంస్కరించుకోలేక పోతున్నాం. దుష్పరిణామాలపై మేల్కోవడం లేదు. సంస్కరించుకుని పయనించలేక పోతున్నాం. ఏటా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఉపన్యాసాలు ఇవ్వడం,మొక్కలు నాటడంతో పని పూర్తి చేస్తున్నారు. కానీ కార్యాచరణ కానరావడం లేదు. ప్రధానంగా ప్లాస్టిక్ భూతం కలిగిస్తున్న దుష్ఫలితాలపై చర్చించడం లేదు. ప్లాస్టిక్ మన జీవితంలో భగంగా మారింది. దానిని బయటపడేయంతో చేతులు దులుపుకుంటున్నాం. చెట్లను పూర్తిగా నరికేశాం. అసలు అడవులను పూర్తిగా నిర్మూలించాం. కొండలను పిండి చేసి వాటి మనుగడ లేకుండా చేస్తున్నాం. పశువులను కూడా బతకనీయ కుండా మనం ఆహారంగా తీసుకుంటున్నాం. అడవుల నరికివేత వల్ల జంతువులు పూర్తిగా తగ్గిపోయాయి. కొతులు గ్రామాలపై పడి ప్రజలను రక్కుతున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. పంటల కోసం విపరీతంగా రసాయన ఎరువులు వాడేస్తున్నాం. ఇవన్నీ మనకు క్యాన్సర్ లాంటి జబ్బులకు కారణం అవుతున్నాయి. ఇవన్నీ తెలిసీ జరుగుతున్న అతిపెద్ద పొరపాట్లు. అయినా మనకు జ్ఞానోదయం కలగడం లేదు. యూరోప్ దేశాల్లో ప్రకృతి పరిరిక్షణకు ప్రాధాన్యం ఇస్తుంటే మనం మాత్రం విధ్వంసం సృష్టిస్తున్నాం. నదులను, చెరువులును మింగేస్తున్నాం. భారీ వర్షాలుకురిసినప్పుడు ఊళ్లకు ఊళ్లు కొట్టుకు పోయాక కానీ మనకు తెలిసి రావడం లేదు. గతేడాది బుడమేరు, ఖమ్మం ఘటనలు ఇంకా మన కళ్లముందే కదలాడుతున్నాయి. ఏటా భారీ వర్షాలు కురిసినా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాక తప్పడంలేదు. ఉత్తరాదిలో ముఖ్యంగా అసోం తదితరరాష్ట్రాల్లో అప్పుడే వరదలు మొదలయ్యాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడ్డారు. వరదనీరు సముద్రం పాలు కాకుండా నీటిని ఒడిసి పట్టి తరవాతి కాలంలో ఉపయోగించే ప్రణాళికలు ఇంకా రూపుదిద్దుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా ఆలోచనలు చేయక పోవడంతో ఏటా వరదల్లో ప్రజలు మునిగిపోతున్నారు. నదులు ఉప్పొంగినప్పుడు వేలాదిగ్రామాలు వరదల్లో చిక్కుకుంటున్నాయి. ఏటా కృష్ణా,గోదావరి జలాలు సముద్రం పాలు కాక తప్పడంలేదు. వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఎపి, తెలంగాణలో పలుప్రాంతాలతో పాటు ఉత్తరాదిలో వరదలు ముంచెత్తడం ఆనవాయితీగా మారింది. బీహార్,గుజరాత్,అసోం ,కేరళ తదితర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు, పట్టణాలు వరదనీటిలో మునిగి పోతున్నా మేల్కోవడం లేదు. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. భారీ వర్షాలు, వరదల వలన కలిగే నష్టాలు విషాదకరం. నదీ ప్రవాహాలను సమర్ధవంతంగా నియంత్రించి నీటిని ఒడిసిపట్టే బదులు పర్యావరణ నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘించి వరదనీటి ప్రవాహాలు అదుపు తప్పేందుకు కారణభూతమవుతోంది. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రానురాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణవేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గనుల,క్వారీల తవ్వకాలు,అడవుల విధ్వంసం, పట్టణీకరణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. గతేడాది నాటి కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జలవిపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖండ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తినప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంకపర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ నేటికీ ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలూ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాలు చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్భంధంలో చిక్కుకుంటున్నాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు. ఇటీవల ఆర్థిక నగరం ముంబయి ముంపునకు గురైంది. ఇవన్నీ పర్యావరణ విధ్వంసానికి కారణంగా చూడాలి. వీటిని నిరోధించేలా మన కార్యాచరణ ఉంటే తప్ప భవిష్యత్ ఉత్పాతాలను తట్టుకోలేమని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు.

## పోరుగడ్డ వరంగల్ అమర రక్తబిందువుతో
# చరిత్ర మార్చిన మొగలయ్య గౌడ్...

***దేశానికి స్వాతంత్ర్యం వచ్చేముందే, సామాజిక న్యాయం కోసం, ప్రాంతీయ దమనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేసుకున్న అజ్ఞాత వీరుల గాధలు నేటి తరానికి తెలియక మిగిలిపోయాయి. అలాంటి గాథలలో ఒకటి మొగలయ్య గౌడ్ యొక్క వీరత్వ చరిత్ర. ఆయన ఒక సామాన్యుడైనప్పటికీ, చారిత్రాత్మకంగా కీలకమైన వ్యతిరేక పోరాటానికి తన రక్తబిందువును అర్పించిన ధీరుడు.***



తెలంగాణా ప్రాంతంలో నిజాం పాలన కాలంలో ప్రజలు భయభ్రాంతుల మధ్య జీవనం గడుపుతుండేవారు. నిరంకుశ పాలన, సామంతవాదం, మతపరమైన అణచివేత, మరియు సామాజికంగా నీచస్థితికి తొక్కివేయడం – ఇవన్నీ కలిసిన దారుణ పరిస్థితుల్లోనే మొగలయ్య గౌడ్ వంటి వ్యక్తులు ఎదిగారు. మొగలయ్య గౌడ్ గారు ఒక గౌడ్ కుటుంబంలో జన్మించారు. సంప్రదాయంగా తాడి, కల్లుగీతల జీవనోపాధితో జీవించే వర్గం ఆయనది. కానీ ఆయనకు బాల్యంలో నుంచే సామాజిక అసమానతల పట్ల విముఖత ఉండేది. ప్రజల దయనీయ స్థితిని చూస్తూ ఎదిగిన ఆయన, విద్యను సాధించలేకపోయినా జ్ఞానాన్ని సంపాదించారు. ధైర్యం, సమర్థత, సమాజ పట్ల బాధ్యత అనే లక్షణాలు ఆయనను ప్రత్యేకతగల నాయకునిగా తీర్చిదిద్దాయి. ఇకతెలంగాణ భూమిని శత్రువుల నుంచి రక్షించేందుకు, ప్రజాస్వామ్యం కోసం, ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధులు ఎంతోమంది ఉన్నారు. అలాంటి యోధుల్లో ఒకరు బత్తిని మొగలయ్య గౌడ్. ఆయన చేసిన త్యాగం గురించి తెలుసుకునే ప్రయత్నం చేసినవారు అరుదు. కానీ, ఒక సమాజం తన యోధులను గుర్తించకపోతే, తాను నిలబడే భవిష్యత్తుకు నీడ ఉండదు. మొగలయ్య గారి జీవితం, పోరాటం, త్యాగం తెలంగాణ చరిత్రలో ఒక గొప్ప అధ్యాయం. కానీ ఆ అధ్యాయాన్ని ఇప్పటికీ అధికారిక చరిత్రలో చోటు కల్పించలేదు. ఇది దురదృష్టకరం.బత్తిని మొగలయ్య గౌడ్ నిజాం పరిపాలనలో ఉన్న అక్రమాలను, అత్యాచారాలను, అణచివేతలను ఎదురించి ప్రజల కోసం పోరాడిన పోరాట యోధుడు. రాజకీయం ఆయన లక్ష్యం కాదు, సమాజానికి సేవ చేయడం ఆయన జీవన విధానం. ఆయన పోరాటం సామాన్య ప్రజల హక్కుల కోసం, స్వేచ్ఛ కోసం సాగింది. నిజాం సైనికులతో ఎదురెదురు తలపడి, ప్రజల భద్రత కోసం తన ప్రాణాలనే సైతం సైతం పణంగా పెట్టారు. అలాంటి ఘనత గల వ్యక్తిని, గత 76 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం గుర్తించకపోవడం నిజంగా విడ్డూరంగా ఉంది. తెలంగాణ ఉద్యమం అనంతరం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటికీ, ప్రజల కోసం పోరాడిన నాయకులను గుర్తించడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైంది. పాలకులు పార్టీ పేర్లు మారినప్పటికీ, ఈ యోధుల పట్ల ఉన్న అనాసక్తి మాత్రం మారలేదు. వీరి జీవిత చరిత్రలను పాఠ్యపుస్తకాలలో చేర్చకపోవడం, ప్రభుత్వం ఆధ్వర్యంలో కార్యక్రమాల్లో స్మరణ చేయకపోవడం, జయంతులు, వర్ధంతులు అధికారికంగా జరపకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనాలు. తెలంగాణ ఉద్యమం లోపల, నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన స్థానిక ప్రజా ఉద్యమాలన్నింటిలోనూ మొగలయ్య పాత్ర కీలకమైనది. ఆయన ఔత్సాహికత, ధైర్యం, ప్రజల పట్ల ఉన్న అనురాగం తెలంగాణ గౌరవాన్ని నిలబెట్టింది. ఒకవేళ అలాంటి యోధులు లేని పోతే, ఈ ప్రాంత ప్రజలు ఇంకా వలస శాసనాల కింద నలిగిపోయేవారు. ఆయన కలలు కన్న సమాజం సిద్ధం కావడానికి ఈ రోజు ఉన్న ప్రభుత్వం కృషి చేయాలి. ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రత్యేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని పాలకులు, తెలంగాణ పోరాట యోధుల పట్ల చరిత్రను వెలికి తీయడంలో చురుగ్గా వ్యవహరించాలని ప్రజలు ఆశిస్తున్నారు. మొగలయ్య గారి వంటి ఉద్యమకారులను గుర్తించి, వారి సేవలకు గుర్తింపు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

**ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు:**

*మొగలయ్య గారి జీవితం పాఠ్యాంశాలలో చేర్చడం*
*ఆయన పేరు మీద ప్రాథమిక పాఠశాలలు, వీధులు లేదా ప్రభుత్వ భవనాలకు నామకరణం*
*జయంతి, వర్ధంతి రోజుల్లో అధికారిక కార్యక్రమాలు నిర్వహించడం*
*ఆయన కుటుంబ సభ్యులను గుర్తించి వారికి సన్మానం చేయడం*
*ఆయనపై బయోపిక్ రూపొందించేందుకు ప్రోత్సాహం ఇవ్వడం*
*పరిశోధనకు ప్రోత్సాహిస్తూ ఆయన్ను చరిత్రలో స్థిరస్థానం కల్పించడం*

ఈ పోరాట యోధులు గౌరవించబడకపోతే, నేటి తరాలు తాము ఎవరని, ఎక్కడి నుంచి వచ్చామని తెలుసుకోవలేరు. అందుకే, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బత్తిని మొగలయ్య గౌడ్ జీవితాన్ని వెలికి తీసి, చరిత్రకు పట్టాలెక్కించి, తగిన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం ఒక యోధుడి పట్ల గౌరవం చూపించడమే కాదు, తెలంగాణ చరిత్ర పట్ల నిజాయితీగా ఉండడమూ అవుతుంది.తెలంగాణ రాష్ట్రం ఒక ప్రత్యేక గౌరవం కోసం పుట్టింది. అలాంటి గౌరవాన్ని స్థాపించడంలో భాగమైన బత్తిని మొగలయ్య గౌడ్ గారు గుర్తింపునకు నోచుకోకపోవడం దురదృష్టకరం. తెలంగాణ పోరాట స్ఫూర్తిని కూడా నిర్లక్ష్యం చేయడమే. ఇకనైనా ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించి, చరిత్రను సరిదిద్దాలి.

***ఆయన ఉద్యమ పోరాట స్ఫూర్తి :***

స్వాతంత్ర ఉద్యమంలో నిజాం సర్కార్‌కి వ్యతిరేకంగా పోరాడిన బహుజన నాయకుల త్యాగాలను మనం మరచిపోవలేం. బత్తిని మొగలయ్య గౌడ్ నిజానికి తెలంగాణ గౌరవాన్ని నిలబెట్టిన యోధుడు. ఆయన్ను ఊచకోత కోసిన విధానం నిజాం నిరంకుశత్వానికి నిదర్శనం. భారతస్వాతంత్ర్యోద్యమ చరిత్రలో అనేక మంది గౌరవనీయులు, నిర్భయులు, నిరాకార త్యాగధనులు తమ ప్రాణాలు సైతం అర్పించి దేశానికి అమూల్య సేవ చేశారు. వారిలో చాలామంది మనకు పేరుప్రఖ్యాతులు అయినా, మరికొంతమంది ఉద్యమాల్లో ప్రాణత్యాగం చేసినా, చరిత్రలో తక్కువ గుర్తింపు పొందారు. అలాంటి త్యాగధనుల్లో బత్తిని మొగలయ్య గౌడ్ ఒకరు. ఆయన త్యాగం స్వాతంత్ర్యోద్యమంలోని చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోవాలి.బత్తిని మొగలయ్య గౌడ్ వరంగల్ జిల్లా పరిధిలోని ఓ సాధారణ కుటుంబంలో జన్మించారు. గౌడ్ కులానికి చెందిన ఆయన, అప్పట్లో సామాజికంగా వెనుకబడ్డ వర్గానికి చెందారు. కానీ దేశ భక్తి, సామాజిక బాధ్యత ఆయనను యువకుడిగా స్వాతంత్ర్యోద్యమంలోకి నెట్టింది. ఆయన సామాన్య జీవితం, ఆదాయవలేమితో సాగినప్పటికీ, దేశం కోసం ఎంతటి త్యాగనికైనా సిద్ధంగా ఉన్నవారిగా నిలిచతారు.

భారతదేశానికి 1947, ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చింది. అయితే, హైదరాబాద్ రాష్ట్రంపై నిజాం నవాబు కిరాతక పాలన మాత్రం కొనసాగింది. అతడు భారతంలో విలీనమవడాన్ని నిరాకరించి, స్వతంత్రమైన “హైదరాబాద్ రాజ్యం”గా కొనసాగాలని భావించాడు. దీనికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజల్లో ముఖ్యంగా బహుజన వర్గాల్లో అసహనం పెరిగింది. ఇదే సమయంలో వరంగల్ జిల్లా నుంచి ఉద్యమాన్ని నడిపించిన ఒక ధైర్యవంతుడైన నాయకుడు – బత్తిని మొగలయ్య గౌడ్. బత్తిని మొగలయ్య గౌడ్ గారు వరంగల్ ప్రాంతానికి చెందిన గౌడ్ సామాజికవర్గానికి చెందినవారు. తాడిచెరువుల గౌడుల మధ్యే కాదు, రైతు శ్రామిక లోకాల్లో విస్తృత గౌరవాన్ని సంపాదించుకున్న నాయకుడు. ఆయనకు దేశభక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, నిజాం దురాచారాన్ని ఎదుర్కొనే ధైర్యం ఉండేది.దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజు %–% ఆగస్టు 15, 1947న, బత్తిని మొగలయ్య గౌడ్ గారు వరంగల్ ఖిల్లా వద్ద స్వాతంత్ర వేడుకలు నిర్వహించారు. ఇది నిజాం సర్కార్‌కు అసహ్యంగా అనిపించింది. ఎందుకంటే నిజాం ఇప్పటికీ తనను గది పరిపాలకుడిగా భావిస్తూ, భారత రాజ్యంలో విలీనాన్ని నిరాకరించడమే కాకుండా, స్వాతంత్ర వేడుకలే నిషేధించాడు. వాటిని పట్టించుకోకుండా మొగలయ్య గౌడ్ ప్రజలతో కలిసి ఖిల్లా వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. నిజాం సర్కార్‌కు చెందిన రజాకార్లు, పోలీసు దళాలు ఆయనపై విరుచుకుపడ్డారు. తల నరికి, రక్తపాతంలో ముంచెత్తి, ఆ తలను వరంగల్ ఖిల్లా వీధుల్లో తిరిపించారు. ఆయన రక్తాన్ని సానిపిగా ప్రజల పైనే జల్లారు. ఇది హృదయాన్ని చీల్చే ఘోరమైన ఘటన. ఒక వ్యక్తిని అంత అనాథూరంగా, దుర్ఘటనాత్మకంగా చంపడం సైనిక మానవతకు, రాజకీయ చట్టాలకు వ్యతిరేకం. రజాకార్లను నిజాం ఉద్దేశపూర్వకంగా తయారుచేసి, ప్రజల్లో భయాన్ని కలిగించడానికి ఉపయోగించాడు. ఈ సంఘటనలు తెలివిగా భారతంలో విలీనానికి అడ్డుపడేలా చేశాయి. మొగలయ్య గౌడ్ వంటి నాయకులు ప్రజల స్ఫూర్తిని బలపరిచారు కానీ అదే సమయంలో నిరంకుశ ప్రభుత్వ హింసకు బలయ్యారు.బత్తిని మొగలయ్య గౌడ్ మరణం ప్రజల్లో విప్లవ భావనను పెంచింది. ఆయన తల నరికి చూపించినదాన్ని చూసి భయపడలేదు. బదులుగా ప్రజల్లో మరింత నిరసన పెరిగింది. తెలంగాణ హక్కుల కోసం, భారతంలో విలీనానికి మద్దతుగా ఉద్యమాలు జోరందుకున్నాయి. ఆయన్ని స్ఫూర్తిగా తీసుకుని వేలాది మంది యువకులు ఉద్యమాల్లో పాల్గొన్నారు. దురదృష్టవశాత్తూ అలాంటి వీరయోధుల చరిత్రను ప్రధాన ధార రాజకీయాలు గుర్తించలేదు. పాఠశాల పుస్తకాల్లో కూడా బత్తిని మొగలయ్య గౌడ్ పేరు కనిపించదు. బ్రాహ్మణ్య రాజకీయాలు, వర్గపరమైన ఆధిపత్య వాదం బహుజన పోరాటాల చరిత్రను నామోషిగా నిలిపాయి. ఇదే తత్వం వల్ల గౌడ్ వంటి నాయకుల స్థానం జాతీయ చరిత్రలో తగ్గించబడింది.

***నేటి తరానికి సందేశం***


ఇలాంటి చరిత్రలు మనకి రెండు విషయాలు చెప్తాయి – ఒకటి, నిజాయితీగా పోరాడిన నాయకులను గుర్తుంచుకోవడం మన బాధ్యత. రెండవది, నేటికీ మన చుట్టూ ఆధిపత్య పాలనల ఆకలిముక్కలు ఉన్నాయి. అప్పుడు నిజాం ఉండేవాడు, నేడు రాజకీయ పార్టీల ఆధిపత్య ధోరణి ఉంది. వీటిని ఎదిరించేందుకు మొగలయ్య గౌడ్ వంటి త్యాగాలను మనం స్మరించాలి.బత్తిని మొగలయ్య గౌడ్ గారి త్యాగం అనేది తెలంగాణ ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిపే సంఘటన. నిజాం సర్కార్ చేసే దుర్మార్గాలను ఎదుర్కొన్న బహుజన నాయకుల్లో ఆయన ముందువరుసలో ఉన్నారు. నేడు తెలంగాణ స్వయం ప్రతిపత్తి సాధించుకున్నప్పుడు, అలాంటి వీరులను గుర్తించి ప్రభుత్వమే గౌరవించాలి. వారి పేరుతో విద్యాసంస్థలు, రహదారులు, విగ్రహాలు ఏర్పడాలి. లేకపోతే మనం చరిత్ర పాఠాలు మరచిన సమాజంగా నిలబడతాం అనేది గుర్తెరగాలి.



**మన్నారం నాగరాజు**

(ఆధ్యాత్మికం)

# మంచి ఆలోచనలే శ్రీరామరక్ష



**తిరుమల,జూన్5( వెలుతురు):**

చెడు వ్యసనాలు వదిలి నిర్మల మనస్సుతో ఉన్నంత కాలం మనలను ఏ మలినం ఆవరించదు. ఓ రకంగా నిర్మలమైన మనస్సు ఆరోగ్యానికి హేతువు.మన మనస్సు చేసే మంచి ఆలోచనలతోనే మన దేహం కూడా అదుపులో ఉంటుంది. ఆరోగ్యంగా ఉంటుంది. చెడు ఆలోచనలను మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఇకపోతే ఇది సత్యం. సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది. అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే– వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. మనిషి బాగుపడాలంటే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతిపాలైన తరవాత జ్ఞానోదయమైనా– చేయగలిగిందేమీ ఉండదు. మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. ఎవరో రావాలని, ఏదో చేయాలని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు.

# సమాజహితమే ఏం ఆర్ పి ఎస్ ఉద్యమతత్వం

- సమాజానికి కృతజ్ఞతగా భవిష్యత్ ఉద్యమ ప్రయాణం.
- ఏం ఆర్ పి ఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి.
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. గోవిందు నరేష్ మాదిగ.



**నల్లగొండ వెలుతురు జూన్ 05:**

సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతల లేని నూతన సమాజ నిర్మాణం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎంఆర్పిఎస్) రాష్ట్ర అధ్యక్షులు డా: గోవింద్ నరేష్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం టిఎన్జీవో కార్యాలయంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగుల వృద్దులు వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగింది. గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్ల రేషన్ కార్డు ప్రజలకు 6 కిలోల బియ్యం పెంపు మొదలగు ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని అన్నారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని , అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమలని అని అన్నారు. కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు. మాదిగల కోసం ముప్పై ఏళ్లుగా జరిగిన రాజీలేని పోరాటం విజయవంతమై తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమే అని అన్నారు .దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ లక్ష్యం సాధించే వరకు ఏ ఉద్యమం నిలబడలేకపోయాయి కాని ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు. కనుక సమాజానికి కృతజ్ఞతగా భవిష్యత్ ఉద్యమ కార్యాచణలో ముందుకు సాగుతామని అన్నారు . ఈ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ మేరకు MSF జాతీయ కార్యదర్శి డాక్టర్ పల్లర్ల సుధాకర్ మాదిగ, జానకి రామయ్య చౌదరి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు మల్లేపాక వెంకన్న మాదిగ, ఎంజేఏఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్ మాదిగ, ఏంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాదిగ, కూరుపాటి కమలమ్మ, మేడి శంకర్, కందుల మోహన్, వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెరిక శ్రీనివాసులు, జీడిమడ్ల రవీందర్, మడుపు శ్రీనివాస్, బొజ్జ చిన్న, బొజ్జ దేవయ్య, మాసరం వెంకన్న, తరి ఏడుకొండలు, మాచర్ల సుదర్శన్, వంగూరి ప్రసాద్, జలంధర్, సైదులు, చింత ఎల్లయ్య, గిరి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**వెలుతురు నారాయణఖేడ్ జూన్ 05 :**

నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విఠల్.. బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ లు అన్నారు.. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లో బిజెపి నాయకులు మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు.. వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు ఎం కృష్ణ. సుభాష్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు..

# 2027 మార్చిలో కులగణన షెడ్యూల్ ప్రకటించడానికి బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది

- షెడ్యూల్ ను సవరించి 2025 లోనే కులగణన ప్రారంభించాలి
- బీసీ నేత జాజుల లింగంగౌడ్ డిమాండ్



**మిర్యాలగూడ వెలుతురు జూన్ 05:**

బిజెపికి బీసీల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యంగా కనిపిస్తున్నాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2027 మార్చి 17న కులగణన షెడ్యూల్ ప్రకటించడాని బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో జరగబోయే తమిళనాడు,బీహార్,ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి బిసిల కులగణన అనే అంశాన్ని లేవనేత్తుకుందని కానీ బీసీల ప్రయోజనాల కోసం కాదని అన్నారు నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే షెడ్యూల్ సవరించి 2025 ఈ సంవత్సరం నుంచే ప్రారంభించాలని ఆయన అన్నారు. ఆలస్యం చేయడం వల్ల బీసీలకు దక్కవలసినటువంటి విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో అన్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య కుమ్మరి కుంట సుధాకర్ దోనేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ ఒక ఆపరేషన్ కాదు, ఒక భావోద్వేగానికి రూపం

- బాధితుల పట్ల బాధ్యతకు సంకేతం....
- ఇండియన్ ఆర్మీ పవర్ ఏంటో, యుద్ధం భయం ఏమిటో పాకిస్తాన్ రుచి చూసింది..
- మన శక్తి ప్రపంచానికి తెలిసింది..
- అంతర్జాతీయ వ్యవహారాల, టీవీ విశ్లేషకులు, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ గిరిధర్ మామిడి....




**కరీంనగర్ వెలుతురు జూన్ 05:**

ఆపరేషన్ సిందూర్ అనే పేరుకు ఉన్న అర్థం అత్యంత భావోద్వేగపూరితమైనదని, ఈ పేరును ఎంపిక చేయడంలో భారత ప్రభుత్వం చూపిన సామాజిక స్పర్శ, మానవీయ దృక్పథం, న్యాయం పట్ల ఉన్న నిబద్ధత స్పష్టంగా కనిపిస్తాయని , అందుకే ఆపరేషన్ సింధూరం ఒక ఆపరేషన్ కాదని, ఒక భావోద్వేగానికి రూపం , బాధితుల పట్ల బాధ్యతకు సంకేతం లాంటిదని అంతర్జాతీయ వ్యవహారాల , టీవీ విశ్లేషకులు, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ గిరిధర్ మామిడి అన్నారు. ప్రజ్ఞాభారతి, వైశ్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ (సీజ్ ఫైర్) అంశంపై కరీంనగర్లోని వైశ్య భవన్లో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పేరు వెనుక ఉన్న గాఢమైన భావన ను ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. 'సిందూర్' అంటే భారత సాంప్రదాయంలో ఒక మహిళ భర్త బతికివున్న ప్రతీక కు నిదర్శనం లాంటిదని, . అది ఆమె గౌరవానికి, భద్రతకు, భార్యగా ఉన్న స్థానానికి చిహ్నంగా వ్యవహరించ బడుతుందన్నారు. పహల్గామ్ లో ఉగ్రవాదులు కేవలం పురుషులనే లక్ష్యంగా చేసుకుని 26 మందిని అత్యంత కిరాతకంగా హత్య చేయడం వలన, అనేక మంది స్త్రీలు ఒక్కసారిగా వితంతువులయి , సింధూరం కోల్పోయినవారయ్యారన్నారు. ఈ విషాదంలో మహిళలకు జరిగిన అన్యాయాన్ని గుర్తు చేస్తూ, ఆపరేషన్ సిందూర్ అనే పేరు ఎంపిక చేశారని తెలిపారు. ఇది కేవలం సైనిక ప్రతీకార చర్యకే కాదు, ఒక సాంఘిక న్యాయం కోసం భారత సైన్యం చేసిన ప్రయత్నానికి గుర్తు లాంటిదన్నారు. దీనివల్ల దేశం మొత్తానికి, ముఖ్యంగా బాధిత మహిళలకు , ఒక భద్రతా భరోసా ఇచ్చే ప్రయత్నం జరిగిందన్నారు. భారత సైన్యం బాధితులను మరచిపోకుండా వారికోసం నిలబడుతున్న తీరును చూసి దేశం మొత్తం గర్వపడుతుందన్నారు. భారతదేశ – పాక్ యుద్ధ వాతావరణ నేపథ్యంలో ముఖ్యంగా మన ఆయుధ సంపత్తి అందరినీ అబ్బురపరిచాయన్నారు. పాకిస్తాన్లో ఉన్న తీవ్రవాద స్థావరాలన్నీ కచ్చితత్వంతో నేలమట్టం చేసిన ఘనత ఇండియన్ ఆర్మీకి దక్కుతుందన్నారు. అందుకే దేశంలో అందరి నోటా "సెల్యూట్ టు ఇండియన్ ఆర్మీ " అని ఒకే మాట వినిపించిందన్నారు. అమెరికా ఆఫ్ఘనిస్తాన్ పై దశాబ్దాలు యుద్ధం చేసి కంట్రోల్ లోకి తెచ్చుకోలేకపోయిందని, రష్యా ఉక్రెయిన్ పై మూడు సంవత్సరాలుగా యుద్ధం చేసి కంట్రోల్ లోకి తెచ్చుకోలేక పోయిందన్నారు. టర్కీ, చైనా లాంటి దేశాలు దొంగ చాటుగా పాకిస్తాన్కు అన్ని విధాలా సహకరించిన భారత్ ఆపరేషన్ సింధూర్ తో కేవలం 25 నిమిషాల ట్రయల్ వార్ మాత్రం చూపించి పాకిస్తాన్నీ అష్టదిగ్బంధనం చేసి కంట్రోల్లోకి తెచ్చి, కాలభైరానికి వచ్చేటట్లు చేసిందన్నారు. యుద్ధంలో ప్రాణాలకు తెగించి పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించిన భారతదేశ త్రివిధ దళాలకు అశేష పనితీరుపై సర్వత్ర అభినందనలు , విజయ నీరాజనాలు వెల్లువత్తాయ అన్నారు. సీజ్ ఫైర్ విషయంలో భారతదేశం వ్యూహాత్మకంగా వ్యవహరించిందన్నారు. రాజు అంటే శత్రువులను చంపడమే కాదు తన దేశాన్ని ఎలా రక్షించుకోవాలన్నా రాజనీతి తెలిసి ఉండాలని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ప్రపంచానికి దేశం యొక్క శక్తి సామర్థ్యాలను చూపించి , మెప్పించి ఒకింత ఉలికిపాటు గురి చేయగలిగే లాజిక్ తెలిసి ఉండాలని, సంవత్సరాలు యుద్ధం చేసి తన దేశ ఆర్థిక వ్యవస్థను మానసిక స్థితిని దిగజార్చకుండా, తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో గెలుపును అందుకోగలిగే బుద్ధి కుశలత ఉండాలని తెలిపారు. అలాంటి దిశలోనే భారత ప్రభుత్వం నడిచిందని, మన శక్తి ప్రపంచానికి తెలిసేలా చాటి చెప్పారన్నారు. యుద్ధం ముగియలేదని ఇది తాత్కాలిక విరామమే న్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజ్ఞాభారతి అధ్యక్షులు సముద్రాల నాగేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ , రాష్ట్ర బాధ్యులు ఎల్ రాజా భాస్కర్ రెడ్డి, సీఏ నిరంజనా చారి , కార్య దర్శి మందల నగేష్ రెడ్డి, వైశ్య సేవ కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్, కార్యదర్శి పెద్ది విద్యాసాగర్, సత్యనారాయణ రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# గోవుల అక్రమ రవాణాను నియంత్రించి గోవదను అరికట్టాలి

- నాగర్ కర్నూల్ జిల్లా భాజపా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్ :**

అమ్రాబాద్ పోలీస్ స్టేషన్లో హిందు వాహిని అమరేశ్వర దేవాలయ కమిటీ, వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ కృష్ణ ను కలిసి వినతి పత్రం సమర్పించారు . ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి, శ్రీశ్రీశ్రీ అమరేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు,గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ. ఈ నల్లమల అడవి ప్రాంతంలో ఎక్కువగా పశు సంపద కలిగి ఉన్నది వాటి మనుగడకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉండి పశుజాతి అభివృద్ధికి దోహదపడుతుంది. ఆరోగ్యకరంగా ఉన్న ఆవులు ఎద్దులు దున్నలు గేదేలు దూడలను కబేలాలకు తరలిస్తూ వాటిని వధిస్తున్నారు. అమ్రాబాద్ మండలంలో ఆవులను వధించడానికి ఎన్నో కుట్రలు జరుగుతున్నాయి. కావున పోలీస్ శాఖ వారు అప్రమత్తంగా ఉండి ఈ ప్రాంత అరుదైన తూర్పు పోడ జాతి ఆవులను కాపాడాలని ఆయన అన్నారు. హిందువుల ఆరాధ్య దైవమైనటువంటి ఆవులను కాపాడి హిందూ మనోభావాలకు ఇబ్బంది కలగకుండా చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అధ్యక్షులు నోముల పరమేష్ గౌడ్ హిందూ వాహిని అధ్యక్షులు నోముల శంకర్ గౌడ్ మొగిలి గణేష్ నోముల అక్షిత్ గౌడ్ ఏలిజాల రాఖి ఎలిజాల రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

# దివ్యాంగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ


- మాతృభూమి సంస్థ అధ్యక్షులు మంజుల రమాకాంత్

**వెలుతురు న్యూస్, అచ్చంపేట:**

నాగర్ కర్నూలు జిల్లా,అచ్చంపేట పట్టణం మాతృభూమి సంస్థ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ద్వారా పదవ తరగతి ఆపైన పాసైన18 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన దివ్యాంగ యువతి యువకులకు రిటైల్ కోర్సులో 45 రోజులు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇప్పిస్తామని మాతృభూమి సంస్థ అధ్యక్షులు మంజుల,రామాకాంత్ తెలిపారు. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వారు తెలిపారు ఆసక్తి కలవారు ఆధార్ కార్డు , సదరం సర్టిఫికెట్ ఎస్ ఎస్ సి మేమో ఇంటర్ ,డిగ్రీ మెమోలు(ఉన్నచో) ఒక ఫుల్ ఫోటో రెండు పాస్ ఫోటోలతో వచ్చి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇట్టి 45 రోజుల శిక్షణలో ప్రతిరోజు మధ్యాహ్న భోజనం వసతి ఉంటుందని శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ఇస్తామని అన్నారు. అచ్చంపేట కొత్త బస్టాండ్ ఎదురుగా మాతృభూమి సంస్థ ఆఫీసులో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9441016450,756975781 సంప్రదించాలని అన్నారు.

# రామన్నపేట సిపిఐ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ రచ్చయాదగిరి , సహాయ కార్యదర్శిగా కామ్రేడ్ ఏనుతల రమేష్

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 05**







సిపిఐ పట్టణ 18 వ మహాసభ రామన్నపేట సిపిఐ పార్టీ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శిగా నచ్చే యాదగిరి సహాయ కార్యదర్శిగా ఎన్నికల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మండల కార్యదర్శి ముత్తుకూరు నరసింహ తెలిపారు. సిపిఐ పార్టీ రామన్నపేట పార్టీ కార్యాలయంలో 18వ మహాసభ ఊటుకూరు భగవంతు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, హాజరై మాట్లాడుతూ, సీపీఐ పార్టీ నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, కార్మిక కర్షక అండగా పేదలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలపై, అనేక పోరాటాలు చేస్తూ ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అందుకే గ్రామ గ్రామాల్లో, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తాను కోరాడు. ఈ కార్యక్రమంలో శివరాత్రి సమయం సీనియర్ కామ్రేడ్ బాలగోని మల్లయ్య, వీరమల్ల ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, పల్లె మల్లేశం, గంగాపురం మల్లమ్మ, ఊటుకూరు కృష్ణ, సిహెచ్ మల్లేశం, కళ్యాణ్, యాదగిరి, పర్స సుదర్శన్, పట్ల నర్సింలు, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాద ఆంక్షలను ఎదుర్కొంటున్న క్యూభకు అండగా నిలబడండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్
- సిపిఎం ఆధ్వర్యంలో క్యూభ సంఘీభావ నిధి సేకరణ

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 05**


అమెరికా సామ్రాజ్యవాద ఆంక్షలను ఎదుర్కొంటున్నా క్యూబా ప్రజలకు ప్రపంచం ప్రజానికం అండగా నిలబడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ పిలుపునిచ్చారు. రామన్నపేట మండల కేంద్రంలో ప్రపంచ అగ్ర రాజ్యం అమెరికా ఆర్థిక ఆంక్షలు విదిస్తున్న సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో క్యూభ సంగీభావ నిధి సేకరణ చేయటం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయుధ సంపత్తిత్తో చిన్న చిన్న దేశాలను బెదిరింపులకు గురించేస్తూ దేశాధినేతలను హత్య చేస్తున్న అమెరికాకు నికరంగా ఎదురునిలుస్తున్న క్యూభ దేశంపై ఆంక్షలు విధిస్తూ దేశాన్ని పేదరికంలోకి నెట్టేసే ప్రయత్నం చేస్తుందని ప్రపంచానికే వైద్యులను అందించే కమ్యూనిస్ట్ దేశానికి అండగా నిలబడి ఆర్థిక సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి, బాలరాజు,వేముల సైదులు, అవనగంటి నగేష్,మేడి గణేష్, మునికుంట్ల లెనిన్,మెట్టు శ్రవణ్ కుమార్, కునూరు మల్లేశం, ఎర్ర రవీందర్, దోమలపల్లి,నర్సింహా,శానగొండ వెంకటేశ్వర్లు, పండుగ రాజమల్లు, బావండ్లపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.





# అమ్రాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివిధ కోర్సులకు దరఖాస్తు చేసుకోండి.

-కళాశాల ప్రిన్సిపాల్ ప్రభువర్ధన్ రెడ్డి




**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:**

అమ్రాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025 – 26 విద్యా సంవత్సరంకు గాను ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో అడ్మిషన్ కొరకు విద్యార్థులు తమ పేర్లను ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నమోదు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ప్రథమ సంవత్సరం గాను ఎంపీసీ, బైపిసి, సిఈసి, యంఈసి గ్రూపులలో తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ తీసుకునేవారు ద్వితీయ భాషగా తెలుగు, హిందీ కోర్సు అందుబాటులో ఉన్నదని కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మా కలశాలలో అడ్మిషన్ తీసుకునే విద్యార్థి, తల్లిదండ్రులు ముందుగా తెలుసుకునేది మా అధ్యాపక బృందం ప్రవేట్ కు ధీటుగా మంచి విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు అందించటానికి కృషి చేస్తామని. మా కళాశాల ప్రత్యేకతలు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ, స్టడీ అవర్స్ నిర్వహణ, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన, విద్యార్థులకు స్పోర్ట్స్ కోసం అనుకూలమైన మైదానం,త్రాగునీరు వసతి ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కాలర్షిప్, బస్సు పాస్ సౌకర్యం ఉంటుందని వీటితో పాటు అడ్మిషన్స్ ఉచితంగా కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే ప్రవేశాలు తీసుకునేవారు కళాశాలలో సంప్రదించాలని, తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. జూనియర్ కళాశాలలో అడ్మిషన్ కొరకు 9492990288, 8309925698, 9440836493 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# ప్లాస్టిక్ ను నిషేదిద్దాం విరివిగా మొక్కలు నాటుదాం
# రేపటి తరాలకోసం పర్యావరణాన్ని కాపాడుదాం

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ స్పృహ, స్ఫూర్తిని నింపడం కోసం అనేక సదస్సులు సమావేశాలు ర్యాలీలు నిర్వహించడం జరుగుతుంది. ఎందుకంటే 1972 లో ఈ రోజున, ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం పర్యావరణ పరిరక్షణపై మొదటి ప్రపంచ శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహించిందిబీ దీనిని స్టాక్ హోమ్ సమావేశం అని పిలుస్తారు. ఈ సమావేశంలో అనేక దేశాలు పాల్గొని పర్యావరణ సవాళ్లను చర్చించాయి. దీని తరువాత, ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యుఎన్ఇపి)స్థాపించబడింది. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం జూన్ 5 రోజును ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా ప్రకటించారు. ఆనాటి నుండి ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.

ఒకప్పుడు పచ్చని చెట్లు, గలగల పారే సెలయేర్లు, పక్షుల కిలకిల రాగములు, స్వచ్ఛమైన గాలి, కాలనుగుణంగా వచ్చే వర్షాలు ఇవి ప్రకృతి మానవునికై ప్రసాదించిన వరాలు. కానీ మానవుడు ఈ అందమైన ప్రకృతిని తన స్వలాభం కోసం తాత్కాలిక ప్రయోజనాల కొరకు విచక్షణారహితంగా ప్రకృతి వనరులను ఉపయోగిస్తూ నాశనం చేస్తున్నారు. రాబోయే కాలంలో ఈ సమస్య ఇలాగే కొనసాగించబడినచో మానవుని మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. దశాబ్దాలుగా, ప్లాస్టిక్ కాలుష్యం ప్రపంచంలోని ప్రతి మూలలోకి చొరబడి, మనం త్రాగే నీటిలోకి, తినే ఆహారంలోకి మరియు మన శరీరాల్లోకి చొరబడుతోంది. ప్లాస్టిక్ కాలుష్యం ఒక ప్రధాన ఆందోళన అయినప్పటికీ, ఇప్పటికైనా మనమంతా మేల్కొని ప్లాస్టిక్ భూతం నుండి మన భూమిని కాపాడుకుందాం. లేకుంటే మానవాళికి మనుగడ లేదు. ఇప్పుడంటే ప్లాస్టిక్ బ్యాగ్లు వచ్చాయి. కానీ నాన్న తరం వరకూ చేతి సంచులు వాడలేదా రోజూ గుడ్డ సంచిలో కూరలు తెచ్చుకోలేదా కిరణా నుంచి బియ్యం వరకూ గోనె సంచుల్లో మూటగట్టి వంటికి తేలేదా అవన్నీ పాత కాలం అలవాట్లు కాదు! ప్రకృతి మీద ప్రేమ! పుట్టిన నేల పది కాలాలు పచ్చగా ఉండాలన్న తపన!! కానీ ఇప్పుడేం జరుగుతోంది డజను అరటిపళ్లు కొని కవర్ ఇవ్వకపోతే కస్సుమంటారు. షాపింగ్కి వెళ్లినప్పుడల్లా ఐదు రూపాయలు పెట్టి ప్లాస్టిక్ కవర్లు కొంటారు. ఇక ప్రయాణాల్లో రెస్టారెంట్లలో కొనే డిస్పోజబులు వాటర్ బాటిళ్లకు లెక్కేలేదు. పాలు, నీళ్లు, కిరాణా, ఆహార పొట్లాలు, మందులు, చివరకు గుళ్లో ప్రసాదాలకు కూడా పాలిథీన్ క్యారీ బ్యాగ్లు ఉండాల్సిందే! రోజులో ఓ గంట కూడా కాలుష్యాన్ని అధిగమించండి అన్న సందేశంతో ప్రపంచ వ్యాప్తంగా ఈ ఏడాది అనేక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను భారత్ నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో.. ఒకసారి వాడి పడేసే (డిస్పోజబులు) ప్లాస్టిక్పై విస్తృతంగా ప్రచారం చేయాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కేంద్రం ఆదేశించింది. 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం కల్గిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్లపై 2016 లోనే దేశమంతా నిషేదం విధించినప్పటికి అమలు చేయడంలో రాష్ట్రాలు విఫలమవుతున్నాయి. తాజాగా జమ్మూ, కాశ్మీర్, మహారాష్ట్రాలతో సహా దేశంలో 25 రాష్ట్రాలు కేంద్రపాలిత పాలిథీన్ క్యారీ బ్యాగులను పూర్తిగానో పరోక్షం గానో నిషేదించాయి. ప్లాస్టిక్కు ప్రత్యామ్నాయం చూపించలేకపోవడంతో చిన్న వ్యాపారుల నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. అయితే సంకల్పం గట్టిదైతే ప్లాస్టిక్ నిషేదం




అమలు పెద్ద కష్టమేమీ కాదని పర్యావరణవేత్తలు అభిప్రాయపడుతున్నరు. ఇది అతిశయోక్తి అనిపించినా 2050 నాటికి సముద్రాల్లో చేపల కంటే ప్లాస్టిక్ వ్యర్థాలే ఎక్కువ అవుతాయట. మన తాతలు మంచి నీళ్ళు కొనుక్కొని తాగుతామని అనుకోలేదు. మన కాలంలో మంచినీళ్ళు బాటిల్స్ లో, ప్లాస్టిక్ క్యాన్లలో కొనుక్కొని తాగుతున్నాం. ఇప్పుడైతే ఆక్సిజన్ అందరికీ లభిస్తుంది. రేపటి తరాలకు ఆక్సిజన్ కొనుక్కొని వీపుకు చిన్నపాటి సిలిండర్ పెట్టుకొని పీల్చాల్సి రావచ్చు. నేడు ఎందెందు వెతికినా అందందే కలదు ప్లాస్టిక్. ప్లాస్టిక్ తగ్గించడం కోసం మార్కెట్ కు వెళ్ళినప్పుడు ప్రతి ఒక్కరు విధిగా జేబులో చేతి సంచి పెట్టుకొని వెళ్ళాలి. వ్యాపారులు ఇచ్చే ప్లాస్టిక్ కవర్లలో సరుకులు తీసుకోకుండా తీసుకెళ్లిన చేతి సంచిలో తెచ్చుకోవాలి. మాంసం, చికెన్ లాంటి వి తెచ్చుకోవడానికి వెళ్ళేప్పుడు విధిగా టిఫిన్ బాక్స్ తీసుకెళ్లాలి. మాంసం కొట్టు వాళ్ళు ఇచ్చే రెండు కవర్లు నివారించవచ్చు. ఏ పనైనా 21 రోజులు క్రమం తప్పకుండా చేస్తే అది ఒక అలవాటుగా మారుతుంది. ఆ దిశలో మనం చేసే ఈ చిరు ప్రయత్నాలే రేపటి ప్లాస్టిక్ భూతం నివారణకు దోహదం చేస్తాయి.

వాతావరణ మార్పులవల్ల భూగోళం గడియ గడియకు రోగగ్రస్తమై తన సుస్థిరతను కోల్పోతోంది. ముందు ముందు ఓ పెను ప్రమాదం మనల్ని అవరించబోతోంది. 1990 సంవత్సరంతో పోలిస్తే గ్రీన్ హౌస్ వాయువు ఉత్పత్తి 50% పెరగడం, కాలుష్యభూతం, దాని పర్యావసానంగా భూతాపం విపరీతంగా పెరగడం. సహజనవనరుల, భూసార క్షీణత, జలవనరుల లభ్యత తగ్గడం, అటవి విస్తీర్ణం కుచించుకుపోవడంతో వృక్తి జంతు సముదాయాల సంఖ్య బాగా తగ్గడం, కొన్ని అంతరించిపోవడం, ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు, అతివృష్టి, అనావృష్టి, ఊహించని వైద్య, ఆరోగ్య మానసిక సమస్యలు ప్రపంచ దేశాల్ని ,ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ప్రకృతి లేనిదే జీవకోటి మనుగడ లేదన్న వాస్తవాన్ని తెలుసుకొని దానికి దగ్గరై సంరక్షణ చర్యలు చేపట్టడం, ప్రకృతితో పూర్తిగా మమేకం కావడం. సుస్థిరవిద్య అభ్యసన మరియు చర్యలను నిజాయితీగా వ్యక్తిగత శ్రద్ధలతో ప్రతి ఒక్కరూ పాటించడం ద్వారా మాత్రమే ఈ పర్యావరణ సమస్యలు పరిష్కరించుకొని, తద్వారా మనల్ని మనం, ధరిత్రిని కాపాడుకోగలం.

కావున ప్రపంచ పర్యావరణ దినం సందర్భంగా మనమంతా మనసారా చేయి చేయి కలిపి ప్రకృతిని సంరక్షించుటకోసం ప్రతిజ్ఞ చేద్దాం. ప్రకృతిని కాపాడి దాని ఒడిలో సేదతీరుదాం. భూగోళాన్ని 'సుస్థిర ధరిత్రిని' చేద్దాం. హాయిగా జీవిద్దాం. భవిష్యత్ తరాలకు వారసత్వంగా అందిద్దాం.



**ఇంజమూరి రఘునందన్,**
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
బాలల హక్కుల సంక్షేమ సంఘం
(సెల్: 9865102962)



గురువారం రోజున లిబర్టీలో ఉన్న బాలాజీ భవన్ లో నిర్వహిస్తున్న టిటిడి బ్రహ్మోత్సవాలకు డిసిసి అధ్యక్షుడు డాక్టర్ రోహిన్ రెడ్డి విచ్చేశారు. వారికి డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జై రామన్ గౌడ్ దగ్గర పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

**హైదరాబాద్ వెలుతురు జూన్ 05:**

## పర్యావరణ జీవనశైలిలో జీవితం

- **పర్యావరణ ఉద్యమ నాయకులు జీడిమెట్ల రవీందర్**




**నల్లగొండ వెలుతురు జూన్ 05:**
పర్యావరణ జీవనశైలిలో జీవితం మానవ మనుగడ కాపాడుకోవడం కోసం ప్లాస్టిక్ ను అరికట్టి కాలుష్యాన్ని నివారించాలని ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ పర్యావరణ జీవనశైలిలో జీవించి కాలుష్య నివారణకైతగిన చర్యలు తీసుకొని నిత్యజీవితంలో పర్యావరణానికి తోటుపడాల్సిన మానవులు,ప్రాణకోటికి చెందిన ప్రతి ఒక్కరు సుస్థిర భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన అన్నారు.

## మనోహరాబాద్ మండల బిజెపి నూతన కమిటీని ప్రకటించిన అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్

**మనోహరాబాద్ వెలుతురు జూన్ 05:**
భారతీయ జనతా పార్టీ మనోహరాబాద్ మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ గారు మండల బి.జె.పి నూతన కమిటీని ప్రకటించడం జరిగింది, ఈ కమిటీ లో మండల ఉపాధ్యక్షులు గా సాదు సత్యనారాయణ, ముయడి కిరణ్ కుమార్, చర్లపల్లి రాజేష్ గౌడ్, చాకలి మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శులు నత్తి మల్లేష్ ముదిరాజ్ (కరాటే ), వెంకటోళ్ల సాయి కిరణ్ గౌడ్, కార్యదర్శులు నర్సుగారి కృష్ణ ముదిరాజ్, బొల్లెబోయిన నరేందర్ యాదవ్, మన్నే శ్రీకాంత్ యాదవ్, గున్నాల పాండు గౌడ్, కోశాధికారి గా బడికోల్ భూపాల్ రెడ్డి గారిని నియమించడం జరిగింది ఈ కమిటీ తక్షణమే అమలులోకి వస్తుంది అని సూచించారు.

## నిదానపెల్లి గ్రామంలో భూ సమస్యల పై ఆర్జీలను స్వీకరించిన తహసిల్దార్ లాల్ బహదూర్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 05**
మండలం నిదాన పెల్లి గ్రామంలో గురువారం రోజున మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రామన్నపేట మండలం తాసిల్దార్ సి లాల్ బహదూర్ రెవెన్యూ సదస్సులో పాల్గొని రైతు ల నుండి ఆర్జీలను స్వీకరించారు. భూ సమస్యలు ఉన్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేయవచ్చునని వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించడం,జరుగుతుందని తాసిల్దార్ తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శోభ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, జూనియర్ అసిస్టెంట్ స్రవంతి, గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 05**
మండలం ఎన్నారం గ్రామ మాజీ సర్పంచ్ మెట్టు మహేందర్ రెడ్డి వివాహము మిర్యాలగూడలో బండి కన్వెన్షన్ హాల్లో జరగగా, అట్టి వివాహమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు,తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, నాయకులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేశపాక లక్ష్మీనరసింహ, మాజీ ఉప సర్పంచులు పల్సం భిక్షం, సామ సుధాకర్ రెడ్డి, నాయకులు మల్లయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా పర్యావరణ దినోత్సవం




**ఎదురు న్యూస్, అమ్రాబాద్:**
అమ్రాబాద్ మండల కేంద్రంలో పర్యావరణం దినోత్సవం సందర్భంగా ఏకల్ గ్రామో గ్రామోథన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా మొక్కలు నాటారు. అనంతరం చెత్తను తీసి రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఏకల్ గ్రామోథన్ ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ మడ్డి హరీష్ మాట్లాడుతూ వర్షాకాల సీజన్లో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అధ్యక్షులు పరమేశ్వర్ గౌడ్ , గంగిశెట్టి నాగరాజు, గ్రామపెద్దలు, విద్యార్థులు , కంప్యూటర్ ట్రైనర్ శివ, కుట్టుమిషన్ ట్రైనర్ పావని తదితరులు పాల్గొన్నారు.

## నందనం లో నీరా మరియు తాటి,ఈత ఉత్పత్తుల కేంద్రం తక్షణమే ప్రారంభించాలి

### కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 5**
మండల కేంద్రంలో కల్లు గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి జిల్లాలో కల్లు గీత కార్మికుల సమస్యలను,పరిష్కరించాలని బహిరంగ లేఖ విడుదల చేయడమైనది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేజీ కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు,మాట్లాడుతూ రేపు ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి .06.06.2025.. తేదీన. మన యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో,పర్యటిస్తున్న సందర్భంగా జిల్లాలో గీత కార్మికులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కల్లుగీత కార్మిక సంఘం కోరుచున్నదని యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనం లో గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 8 కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిగింది. బిల్డింగ్ నిర్మాణం పూర్తయింది. అందుకు సంబంధించిన మిషనరీ నిర్మాణం చేశారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనము, మిషనరీ నేడు పడావు పడి ఉంది. దీని పనులు పూర్తి చేసి ప్రారంభించాలని అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి మొర పెట్టుకున్నప్పటికీ ఎలాంటి చలనం లేదు. తమరు వెంటనే జోక్యం చేసుకొని తగిన నిధులు కేటాయించి ఈ కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాం. కల్లుగీత కార్మిక సంఘం పోరాట ఫలితంగా గతంలో నందనం లో నీరా ప్రాజెక్టు ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం అంగీకరించింది. ఇక్కడ ఐదు ఎకరాలు టాడి కార్పొరేషన్ కు భూమిని కొనుగోలు చేసింది. విస్తారంగా తాటి ఈత చెట్లు ఉన్నాయి. కానీ దీనిని పట్టించుకోకపోవడంతో పడావు పడిపోయింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం మిషనరీ ఏర్పాటు చేసింది. ఇంకా కొన్ని పనులు మిగిలి ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ప్రారంభమైతే జిల్లాలో మరియు రాష్ట్రము లోని వివిధ ప్రాంతాల నుండి నీరా సేకరించి ఇక్కడ శుద్ధి చేయవచ్చు. బాటిలింగ్ చేసి అమ్మకాలు చేపడితే జిల్లాలోని గీత కార్మికులకు ఉపాధి అవకాశం కలుగుతుంది. హైదరాబాదు నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ కు మరియు వివిధ ప్రాంతాలకు సమృద్ధిగా నీరా ను పంపిణీ చేయవచ్చు. ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన పానీయాన్ని అందించవచ్చు. మరియు నీరాతో బెల్లము చక్కర, చాక్లెట్లు తదితర పదార్థాలు తయారు చేయవచ్చు. తాటి ఈత కమ్మల ద్వారా బుట్టలు, బ్యాగులు, దండలు తదితర ఫ్యాన్సీ వస్తువులు తయారు చేయవచ్చు. తద్వారా గీత కార్మిక కుటుంబాల మహిళలు, యువతీ యువకులకు ఉపాధి కలుగుతుంది..అందుకని ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని. పనులు పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అదేవిధంగా జిల్లాలో 298 టిసిఎస్ లో 52 టిఎఫ్టి లలో మొత్తం 350 సంఘాలలో 14262 మంది ప్రభుత్వ లెక్కల ప్రకారం గీత కార్మికులు కల్లుగీత వృత్తి చేస్తున్నారు. వారికి ఇప్పటివరకు ప్రభుత్వం గీత కార్మికులకు వృత్తి రక్షణ కోసం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు 597 మంది కార్మికుల వరకే ఇవ్వడం జరిగింది. మిగతా కార్మికులకు అందలేదు కావున జిల్లాలోని గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచలు అందించవలసిందిగా కోరుచున్నాం. జిల్లాలో ఇటీవల వృత్తి చేస్తూ ప్రమాదాలకు గురై మృతి చెందిన 14 మంది శాశ్వత వికలాంగులైన 49 మంది తాత్కాలిక వికలాంగులైన 26 మంది మొత్తం 89 మంది గీత కార్మికులకు మందికి సుమారు మూడు కోట్ల రూపాయలను విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందించాలని కోరుచున్నాము. అదేవిధంగా జిల్లాలో తాటి ఈత చెట్ల పెంపకానికి 50 సొసైటీలకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కేటాయించిన, ఐదు ఎకరాల భూమికి బోరు మోటర్ కు నిధులు కేటాయించి, నీటి వసతి కల్పించాలి. గీత కార్మికులందరికీ వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేసి 4000 రూపాయల పెన్షన్లు అందించాలని, పైన పేర్కొన్న సమస్యలన్నిటిని పరిష్కరించాలని జిల్లా కమిటీ తరపున, కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీ కేఎస్ సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు భవండ్లపల్లి బాలరాజు, బత్తుల లక్ష్మయ్య, అంతటి అశోక్, మారగోని అశోక్,అబ్బగాని బిక్షం, జిల్లా నాయకులు ఎర్ర రవీందర్, కూనూరు మల్లేశం, మునుకుంట్ల లెనిన్,మచ్చ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## Walk-In Interview పద్ధతిలో (02) మెడికల్ మెడికల్ ఆఫీసర్లు, (01) జనరల్ ప్రాక్టీషనర్ నియామకము

### జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జె.వెంకటి

**హైదరాబాద్ వెలుతురు జూన్ 05:**
వెల్నెస్ సెంటర్, ఖైరతాబాద్ హైదరాబాద్ లో తాత్కాలికంగా, అవుట్సోర్సింగ్ పద్ధతిలో ఎంబీబీఎస్ డిగ్రీతో తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్లో నమోదయిన, అర్హత గల అభ్యర్థులు Walk-In Interview కు తేదీ : 10-06-2025న ఉ: 11:30 నుండి మధ్యాహ్నము 1:00గంట వరకు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము, 4వ అంతస్తు, జి.హెచ్.ఎం.సి భవనము, ప్యాట్నీ సెంటర్ సికింద్రాబాద్ లో ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కాగలరు. దరఖాస్తు ఫారంతో పాటు రిజిస్ట్రేషన్ ఫీజు రూ:లు 500/- "District Medical & Health Officer, Hyderabad" గారి పేరున సమర్పించగలరు. దరఖాస్తు ఫారం మరియు ఇతర వివరములకు జిల్లా అధికారిక వెబ్ సైట్ website:www.hyderabad.telangana.gov.in నందు పొందగలరు.

హైదరాబాద్ వెలుతురు

# ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న ఆర్ఎస్.ప్రవీణ్

- మండిపడ్డ టీపీసీసీ రాష్ట్ర నేత డాక్టర్ సగరపు ప్రసాద్



**హైదరాబాద్, వెలుతురు జూన్ 05 :** మాజీ ఐపిఎస్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర నేత డాక్టర్ సగరపు ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. దళిత పిల్లల పేర్ల మీద వారికి అందాల్సిన సంక్షేమ పథకాలు పక్కదారి మళ్ళించారని ఆరోపించారు. అంబేద్కర్ పేరుచెప్పి ఆయన రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని అన్నారు. కేంద్రం కాగ్ నివేదికలో పొందుపర్చిన అంశాలే బయట పెడుతున్నాం అని పేర్కొన్నారు. ఆయన కార్యదర్శిగా ఉన్నప్పుడు రెండు స్కూళ్లు, ఒక కాలేజీలో కోడింగ్ శిక్షణ పేరుతో ఏడాదికి 4.5 కోట్లు ఖర్చు చేశారని, కానీ ఒక్క పాఠశాలలో మాత్రమే శిక్షణ ఇచ్చారని పేర్కొన్నారు. ఒకే పాఠశాలలో మాత్రమే కోడింగ్ శిక్షణ అందించారన్నారు. కానీ మూడు సంస్థల్లో ఇచ్చినట్టుగా ఏడాదికి 4.5కోట్ల బిల్లులు చెల్లించారని తెలిపారు. 240 మంది పిల్లలకు కోడింగ్ చేస్తే ఏడాదికి 4.5 కోట్లు అవుతాయా? అని ప్రశ్నించారు. ఈ-టెండర్ ప్రక్రియను ఏనాడు కూడా పాటించలేదని అన్నారు. అంబేద్కర్ పేరు చెప్పి దళిత విద్యార్థుల పేర్లపై లూటీ చేశారని అన్నారు. ఆయన విధానంలో ఆర్థిక శాఖ అనుమతి కూడా లేదని అన్నారు. ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ పై ప్రభుత్వం విజిలెన్స్ విచారణ జరిపించాలని అన్నారు. టాపర్ లైసెన్స్ పేరు మీద ఐఐటీ, జేఈఈ, నీట్ ఆన్ లైన్ కోర్స్ కి రూ.20 కోట్లు ఖర్చు పెట్టారని, దీనికి టెండర్ లేదు, ఆర్థిక శాఖ అనుమతి లేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం 1 లక్ష 52 వేల మంది విద్యార్థులకు రాస్బెరీ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వంపై రూపాయి ఆర్థిక భారం లేకుండా కోడింగ్ శిక్షణ ఇస్తున్నాం అన్నారు. కాగ్ ప్రభుత్వం నివేదిక కోరిందన్నారు. సమ్మర్ క్యాంప్ ల పేరు మీద కూడా నిధులు పక్కదారి పట్టించారని అన్నారు. 11 ఏండ్లలో ఎస్సీ గురుకులలో 100 శాతం ఆక్యుపెన్సీ లేదన్నారు. కానీ ఇప్పుడు సీట్లు అన్నీ భర్తీ అయ్యాయని పేర్కొన్నారు. యూనిఫాం, దుప్పట్లు కూడా ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ వదిలి పెట్టలేదని మండి పడ్డారు.

## ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటిన బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య



**మునుగోడు వెలుతురు జూన్ 05:**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కొరకు మునుగోడు మండల కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య గారి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగినది ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్మదా, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పందుల యాదయ్య. కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్ దళిత మోర్చా మండల పార్టీ ఉపాధ్యక్షులు పెరమండ్ల రాము. ANM లు ధనమ్మ అరుణ. నారగోని యాదయ్య.తదితరులు పాల్గొన్నారు



తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన పెద్ది మణెమ్మ అనారోగ్యానికి గురి కావడం జరిగింది. ఇది తెలుసుకున్న గ్రామనికి చెందిన కోలా రమేష్ గౌడ్ మంత్రి కోమటిరెడ్డి గారి దృష్టికి తీసుకవెళ్ళడం జరిగింది. వారు వెంటనే స్పంధించి సీఎం రిలీఫ్ ఫండ్ ను 25.000 వేల రూపాయల చెక్ ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ చెక్ ని స్థానిక గ్రామ నాయకులు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబనికి ఇవ్వడం జరిగింది...

**తిరుమలగిరి వెలుతురు జూన్ 05:**

## శాన్వి శ్రీ మొబైల్స్ ప్రారంభించిన నయీమ్ ఖురేషి..

**భద్రాద్రి కొత్తగూడెం వెలుతురు జూన్ 05:**



నిజాయితీగా వ్యాపారాన్ని నిర్వహించి అందరి మన్ననలు పొందాలని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ నాయకులు, ఉర్దూగర్ చైర్మన్ డాక్టర్ ఎం ఏ నయీమ్ ఖురేషి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంజీ రోడ్ పాత బస్ డిపో సెంటర్ మసీద్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటుచేసిన శాన్వి శ్రీ మొబైల్స్ షోరూమ్ ను గురువారం నాడు డాక్టర్ నయీమ్ ఖురేషి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానికంగానే కాకుండా చుట్టుపక్కల పల్లె ప్రాంతాల నుంచి ఎంతోమంది కొత్తగూడానికి అనేక అవసరాలకే వస్తుంటారని సెల్ ఫోన్ రిపేర్లు రీఛార్జిలు కావచ్చు మరి ఇతర అవసరాలైన ప్రభుత్వ పథకాలకు సంబంధించిన లావాదేవీలు జిరాక్సులు లాంటి అవసరాలకు పాత బజ్ డిపో సెంటర్ లో ఉన్న శాన్వి శ్రీ మొబైల్స్ దినదిన ప్రవర్ధమానమై ఉపయోగపడాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు జాఫర్ ఖురేషి జిల్లా టి. ఎం. హెచ్. ఎస్ అధ్యక్షులు సయ్యద్ తాజుద్దీన్ , ఏఎస్జె అధ్యక్షులు అమీర్ ఖాద్రి, జిల్లా ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అధ్యక్షులు మహమ్మద్ షరీఫ్, ఏటియుసి జిల్లా సహాయ కార్యదర్శి బాబు జానీ ఖాన్, బడా బచ్చా, ఉషోదయ ఫ్లెక్స్ ప్రింటింగ్ యజమాని ఇమంది ఉదయ్ కుమార్, సాన్వి శ్రీ మొబైల్స్ యజమాని మాడెం వేణుగోపాల్, ఇమంది గణేష్, ఇమంది హరికృష్ణ చిట్టిమల్ల బ్రహ్మం చారి, ప్రేమ్ కుమార్, హాసన్, సుమన్ నయీమ్ హర్ష, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నగరపాలక సంస్థను 66 డివిజన్లుగా ప్రకటించిన డీలిమిటేషన్ ముసాయిదా పూర్తిగా అశాస్త్రీయంగా అసంబద్ధంగా ఉంది

- భారతీయ జనతా పార్టీ పక్షాన ముసాయిదాను వ్యతిరేకిస్తున్నాం
- మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు




**కరీంనగర్ వెలుతురు జూన్ 05:**
కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో గురువారం రోజు బీజేపీ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మరియు ఎంఐఎం పార్టీ కక్షపూరితంగా కుట్ర చేసి... బలమైన ప్రతిపక్షం ఉన్నచోట వారు మాత్రమే లబ్ధి పొందడానికి డివిజన్లను విభజన చేశారని మండి పడ్డారు. ప్రజా క్షేత్రంలో కొట్లాడటం చేతకాక...ప్రత్యర్థులను ఎదుర్కోలేక డీ లిమిటేషన్ పక్రియలో కుట్రలు చేశారని ధ్వజమెత్తారు. కరీంనగర్ లో ఏ ఎన్నికలు వచ్చినా భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని...బీజేపి వైపే ప్రజలు ఉన్నారని భావించి ఎలాగైనా అడ్డుకోవాలని కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కుట్రలకు తెరలేపారని నిప్పులు చెరిగారు. నగరపాలక సంస్థ అశాస్త్రీయంగా విడుదల చేసిన డివిజన్ల విభజన ముసాయిదాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందంటేనే ఎంఐఎం అధికారంలోకి వచ్చినట్లేనని మండపడ్డారు. 2005 లో తొమ్మిది మంది ఎంఐఎం కార్పోరేటర్లు గెలిచేలా డివిజన్ల విభజన చేసి... ఎంఐఎం పార్టీకి డిప్యూటీ మేయర్ పదవిని కట్టబెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని మండిపడ్డారు. దాని కొనసాగింపుగానే 2025 లో మళ్లీ ఎంఐఎం పార్టీకి మేయర్ పీఠం కట్టబెట్టే కుట్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మరోసారి డివిజన్ల విభజను అశాస్త్రీయంగా చేయడం జరిగిందని అన్నారు. ఎంఐఎం పార్టీకి కరీంనగర్ కార్పోరేషన్ కట్టెబెట్టే కుట్ర కాంగ్రెస్ పార్టీ చేస్తుందని నిప్పులు చెరిగారు. ఈ మోసపూరిత చర్యను బారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఆక్షేపించడం జరుగుతుందని తెలిపారు. కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన తర్వతా స్మార్ట్ సిటీకి నిధులు తీసుకోచ్చి గత 5 సంవత్సరాల కాలంలో నగరాన్ని చాలా గొప్పగా అభివృద్ధి చేశారని అన్నారు. నగరం సుంధరంగా తయారైందన్న విషయం ప్రజల కళ్లకు కనబడుతుందని తెలిపారు. ఈ అభివృద్ధిని చూసి నగర ప్రజలంతా... మళ్లీ బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నగరపాలక సంస్థ ఉన్నట్లయితే ఇంగా గొప్పగా అభివృద్ధి చెందుతుందనే ఆశతో ప్రజలు బీజేపి వైపు చూస్తుంటే... దాన్ని ఒర్వలేక... తట్టుకొక కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎం పార్టీ నాయకులు తెరచాటు ఒప్పందాలు పెట్టుకొని డివిజన్లను అశాస్తీయంగా విభజన చేసి నగర ప్రజలను మరో మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. స్మార్ట్ సిటీ నిధులే కాకుండా బండి సంజయ్ కుమార్ గారు గత ఐదు సంవత్సరాల కాలంలో అమృత్ పథకంలో రు 132 కోట్ల నిధులతో నగర ప్రజలకు ప్రతిరోజు మంచినీటి సౌకర్యం కల్పించింది కేంద్ర ప్రభుత్వం చొరవే అన్నారు. అదే విధంగా అమృత్ 2 పథకంలో విలీన గ్రామాలకు సంబంధించీ రూ 147 కోట్ల నిధులు తెచ్చి ప్రస్తుతం విలీన గ్రామాల ప్రజలకు త్రాగు అందించడానికి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇట్టి విషయాలను నగర ప్రజలు పూర్తిస్థాయిలో గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాల సహకారం నగర పాలక సంస్థకు లేకున్నా.... నిధులు మంజూరు చేయకున్న నగరం ఇంత గొప్పగా అభివృద్ధి చెందింది అంటే అది కేవలం కేంద్ర మంత్రి బండి సజయ్ గారే కారణం అని ప్రజలు పూర్తి స్థాయిలో విశ్వసిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు సేవలు అందించే కేంద్ర మంత్రిని ఎదో విదంగా సైడ్ ట్రాక్ చేయాలని.... డివిజన్లను వారికి అనుకూలంగా చేస్కోని భారతీయ జనతా పార్టని అడ్డుకునే కుట్ర చేస్తున్నారని అన్నారు. ఈ కుట్రలో భాగంగానే నగరపాలక సంస్థ డివిజన్ల డీ లిమిటేషన్ ప్రక్రియ అశాస్తీయంగా చేశారని మండి పడ్డారు. కరీంనగర్ లో ఏ సమస్య పరిష్కారం కావాలన్నా.... ప్రజలకు మెరుగైన సేవలు అంశాలన్నా.... మంచి సౌకర్యాలు కలగాలన్నా.... భారతీయ జనతా పార్టీ వల్లే సాధ్యమన్నారు. ఏళ్ల తరబడి డంపు యార్డు కంపుతో ఇబ్బందులు పడుతూ... అనారోగ్యాలకు గురౌతున్న నగరపాలక సంస్థ డంపింగ్ యార్డు సమస్య కూడ భారతీయ జనతా పార్టీ వల్లే సాధ్యమౌతుందని తెలిపారు. గత బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలకవర్గంలో ఏనాడు డంపు యార్డును తొలగించాలనే ఆలోచన చేయలేదని నిప్పులు చెరిగారు. గత కొద్దిరోజుల క్రితమే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గారు డంపు యార్డును సమూలంగా ప్రక్షాలన చేయాలని.... కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహార్ లాల్ కట్టర్ గారిని తీసుకొచ్చి.... డంపుయార్డు శాశ్వత పరిష్కారం చేసే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం నుండి డంపు యార్డు ప్రక్షాలన కోసం నిధులు రావడం జరుగుతుందని తెలిపారు. దీంతో ఎంతో కాలంగా ప్రజలు ఎదుర్కుంటున్న సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. కరీంనగర్ లోని రైల్వే స్టేషన్ ను గొప్పగా అధునీకరించి.... ప్రజలకు సౌకర్యం కలిగిందంటే దానికి కారణం బండి సంజయ్, భారతీయ జనతా పార్టే కారణం. ఇవన్ని చూసి ఒర్వలేక....కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఐఎం పార్టీతో పొత్తు పెట్టుకొని డివిజన్లను విభజన చేశారని తెలిపారు. అశాస్తీయంగా, అసంబందంగా చేసిన డివిజన్ల విభజనను జిల్లా కలెక్టర్, కమీషనర్లు మార్చేందుకు చొరవ తీస్కోవాలని డిమాండ్ చేశారు. ఎక్కడెక్కడైతే కుట్రలకు తెరలేపారో అక్కడ న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా డీ లిమిటేషన్ చేసి ప్రజల ముందు ఎన్నికలకు పోవాలని డిమాండ్ చేశారు. అధికారులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కుట్రలు చేస్తూ.... భారతీయ జనతా పార్టీ విజయాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, ఎంఐఎం, పార్టీలు ఎన్ని కుట్టలు చేసిన... అడ్డుకోవాలని ప్రయత్నం చేసినా... నగర ప్రజల మద్దతుతో బల్దియాలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం అన్నారు. బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలను కలుపుకొని కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలకు తెరలు లేపినా... బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని అన్నారు. కుట్రలు కుతంత్రాలకు తెరదింపి డివిజన్ల విభజనను శాస్త్రీయ బద్ధంగా చట్టబద్ధంగా బౌండరీలను, ఓటర్లను పరిగణలోకి తీస్కోని మళ్లీ డీ లిమిటేషన్ ప్రక్రియను చేయాలని డిమాండ చేశారు. డివిజన్ల విభజన విభజన విషయంలో ఎక్కడైతే తప్పులు జరిగాయో వాటి పై భారతీయ జనతా పార్టీ తరుపున జిల్లా కలెక్టర్, కమీషనర్ ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ, రాపర్తి విజయ, వంగల పవన్ కుమార్, కాసర్ల ఆనంద్ కుమార్, దుర్శేద్ అనుప్, బండ రమణారెడ్డి, తాడేపు చంద్రమౌళి, కొండపల్లి సతీష్, కొలిపాక శ్రీనివాస్, బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ నాయకులు శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు

# హుస్నాబాద్-ఇందుర్తి ప్రయాణీకులకు తొలగనున్న కష్టాలు

- పూర్తయిన హుస్నాబాద్-ఇందుర్తి డబుల్ లేన్ రోడ్డు నిర్మాణ పనులు
- నేడు రోడ్డును ప్రారంభించనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- 24 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన అంచనాలకు పాలనాపరమైన ఆమోదం
- బండి సంజయ్ కృషితో సీఆర్ఐఎఫ్ నిధులతో చేపట్టిన రహదారి విస్తరణ పనులు
- నిర్ణీత గడువులోపే1(5 నెలల్లోపే) రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసిన అధికారులు

**హుస్నాబాద్ వెలుతురు జూన్ 05:**
హుస్నాబాద్- ఇందుర్తి వెళ్లే ప్రయాణీకులకు శుభవార్త. గుంతల మయమై మట్టికొట్టుకుపోయిన సింగిల్ లేన్ రోడ్డుపై ప్రయాణిస్తూ తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొన్న ప్రయాణీకులు ఇకపై డబుల్ రోడ్డుపై హాయిగా ప్రయాణించే అవకాశం కలిగింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో కేంద్ర రవాణా, జాతీయ రహదారుల సంస్థ హుస్నాబాద్ - ఇందుర్తి సింగిల్ లేన్ మట్టిరోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించింది. మొత్తం రూ.24 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలకు 2022 డిసెంబర్ లో పరిపాలనాపరమైన అనుమతులు మంజూరైన విషయం తెలిసిందే. కేంద్ర



**గతంలో ఇందుర్తి - హుస్నాబాద్ సింగిల్ రోడ్డు దుస్థితి**

రహదారుల మౌలిక సదుపాయాల నిధి(సీఆర్ఐఎఫ్) కింద నిధులు విడుదలయ్యాయి. 15 నెలల వ్యవధిలో ఈరోడ్డును నిర్మించాలని ఒప్పందం కుదిరింది. 2024 మార్చిలో డబుల్ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. నిర్ణీత వ్యవధిలోపే డబుల్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయడం విశేషం. హుస్నాబాద్- ఇందుర్తి డబుల్ రోడ్డు విస్తరణలో భాగంగా దాదాపు 12.05 కిలోమీటర్ల పొడువునా నిర్మాణ పనులను పూర్తి చేశారు. ఇందుర్తి నుండి నవాబుపేట, కొండాపురం, అరెపల్లి, పొట్లపల్లి గ్రామాల మీదుగా హుస్నాబాద్ వరకు ఈ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించారు. ఈ రహదారి విస్తరణలో భాగంగా 22 పైప్ కల్వర్టులను పునర్నించారు. రోడ్డు పక్కనున్న బావులకు రక్షణ గోడలను సైతం నిర్మించారు. నిర్మాణ పనులన్నీ పూర్తి చేసుకోవడంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రేపు (శుక్రవారం) ఉదయం హుస్నాబాద్-ఇందుర్తి రోడ్డును ప్రారంభించనున్నారు. వ్యవసాయ భూముల



**రోడ్డు విస్తరణ పనులు పూర్తై ప్రారంభానికి సిద్ధమైన హుస్నాబాద్ - ఇందుర్తి - డబుల్ రోడ్డు**

నడుమ సాగే ఈ రోడ్డు ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ కేంద్రాలకు రవాణా చేయడంలో రైతులకు ఎంతగానో మేలు చేయనుంది. దీంతోపాటు హుస్నాబాద్ నుండి ఇందుర్తి మధ్యనున్న గ్రామాల రవాణా వేగవంతం కావడంతోపాటు ఎంతగానో ప్రయోజనం చేకూరనుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మట్టికొట్టుకుపోయి గుంతలమైన హుస్నాబాద్-ఇందుర్తి సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు క్రుషి క్రుషి చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక క్రుతజతలు తెలియజేశారు. నిర్ణీత సమయంలో రోడ్డు నిర్మాణం పూర్తి చేసిన కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ అధికారులకు, కాంట్రాక్ట్ సంస్థను స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## "మా" కే నామ్ సే ఏక్ " పేడ్" లాగావో....

# అమ్మ పేరుతో ఒక మొక్క...

- ఎన్నో చారిత్రక విజయాలతో మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది..
- 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం సంకల్ప సాకారం పేరిట చేపట్టాల్సిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలి..
- కర్ణాటక బిజెపి శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి అభయ్ పాటిల్...

**కరీంనగర్ వెలుతురు జూన్ 05:**
మా కే నామ్ సే ఏక్ పేడ్ లాగావో... అమ్మ పేరుతో ఒక మొక్క.. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ పిలుపుమేరకు జూన్ 5 నుండి ఆగస్టు 15 వరకు ప్రతి ఒక్కరు తమ మాతృమూర్తి పేరిట ఒక్క మొక్క నాటి , దాన్ని పరిరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని బిజెపి కర్ణాటక శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి అభయ్ పాటిల్ పిలుపునిచ్చారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జేబీ నడ్డా ఆదేశాల మేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం - సంకల్పంతో సాకారం పేరిట చేపట్టే వివిధ కార్యక్రమాల కోసం జిల్లా కార్యశాల జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన , నిర్ణయాత్మక




నాయకత్వంలో , వికసిత్ భారత్ లక్ష్య సహకారం దిశగా ఆత్మవిశ్వాసం తో, ఎన్నో చారిత్రక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు విజయవంత పాలన పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంలో ఉన్నామని తెలిపారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, అదేవిధంగా ఆపరేషన్ సింధు లాంటి చారిత్రక విజయంతో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుంద న్నారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం... సంకల్పంతో సాకారం పేరిట చేపట్టాల్సిన ప్రోగ్రాంలను బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ముఖ్యంగాజూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం , 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను ఉన్నాయని, పార్టీ సూచన పత్రంలో ఉన్న అన్ని కార్యక్రమాలను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన సూచించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి మూగ జయ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాల పై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు భాస సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ , మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, ఎర్రబెల్లి సంపత్ రావు , గుర్రాల వెంకట్ రెడ్డి, కళ్లెం వాసుదేవ రెడ్డి , వైద రామానుజం , దండు కొమరయ్య, పుప్పాల రఘు, దూలం కళ్యాణ్, ఆడిచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



# జలమండలి విస్తరణకు సన్నాహాలు



హైదరాబాద్, జూన్5, ( వెలుతురు)

హైదరాబాద్ మహానగరానికి తాగునీటి సేవలు అందిస్తున్న జలమండలి తన పరిధిని విస్తరించడానికి సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం ఔటర్ రింగ్‌రోడ్డు లోపలి ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న జలమండలి.. ఇకపై ORR వెలుపల ఉన్న ప్రాంతాలకూ నీటిని అందించేలా కార్యాచరణ రూపొందిస్తోంది. దీనిపై అధికారులు ఇప్పటికే ప్రాథమిక ప్రణాళికను సిద్ధం చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగ్‌రోడ్డు లోపల అభివృద్ధికి మార్గం సుగమం అవుతున్న నేపథ్యంలో జలమండలి పరిధిని విస్తరించడం ద్వారా భవిష్యత్ తాగునీటి అవసరాలను తీర్చవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ ఉన్న శంషాబాద్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, నార్సింగి, తుక్కుగూడ, పెద్దఅంబర్‌పేట, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, తెల్లాపూర్, తూంకుంట, అమీన్‌పూర్ మున్సిపాలిటీలు ఓఆర్‌ఆర్‌కు అటూఇటూ విస్తరించి ఉన్నాయి. వీటి పరిధిలోని కొన్ని గ్రామాలు ఔటర్ రింగు రోడ్డు వెలుపలా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో భారీగా రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు జరుగుతుండటంతో.. తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ మేరకు జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి ఇటీవల విస్తరణ ప్రణాళికపై అధికారులతో సమీక్షించారు.గోదావరి 2,3 దశల ప్రాజెక్టుకు త్వరలో శంకుస్థాపన చేయనున్నారు. రూ. 7360 కోట్లతో 20 టీఎంసీల గోదావరి జలాలు హైదరాబాద్ నగరానికి సరఫరా కానున్నాయి. ఇందులో 15 టీఎంసీలను నేరుగా తాగునీటి అవసరాలకు వినియోగిస్తారు. రెండేళ్లలో ఈ జలాలు అందుబాటులోకి రానుండటంతో.. దీనికి అనుగుణంగా కొత్త ప్రాంతాలకు నీటిని అందించేందుకు జలమండలి కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం జల మండలి 13.72 లక్షల కనెక్షన్లు కలిగి ఉంది. 1.30 కోట్ల జనాభాకు 550 ఎంజీడీల ( మిలియన్ గ్యాలన్స్ పర్ డే) నీటిని ప్రతి రోజూ సరఫరా చేస్తుంది. జలమండలి విస్తరణతో హైదరాబాద్ దాని పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన తాగునీటి సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఆయా గ్రామాల ప్రజలు బోర్లు, ప్రైవేటు వాహనాల ద్వారా నీటికి కొనుక్కొని తాగుతున్నారు. జల మండలి విస్తరణతో ఎలాంటి తాగునీటి ఇబ్బందులు ఉండవని అధికారులు అంటున్నారు.

# లేఅవుట్లలో ప్లాట్ల వేలం..

- **ఈ ప్రాంతాల్లోనే, గజం ధర ఎంతంటే..?**

హైదరాబాద్, జూన్5, ( వెలుతురు)

హైదరాబాద్ మహానగరం చుట్టూ హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ అభివృద్ధి చేసిన లేఅవుట్లలో ప్లాట్ల విక్రయానికి రంగం సిద్ధమైంది. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే ఈ ప్లాట్ల విక్రయ ప్రక్రియను ప్రారంభించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డు కు ఇరువైపులా ఉన్న ఇమ్మల్‌నర్వ, ప్రతాప్‌సింగారం, తొర్రూరు, లేమూరు ప్రాంతాల్లో ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా రైతుల నుంచి భూములను సేకరించి హెచ్‌ఎండీఏ లేఅవుట్‌లను అభివృద్ధి చేసింది. ఈ ప్రాంతాల్లో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను కూడా కల్పించింది. హెచ్‌ఎండీఏ 60-40 నిష్పత్తిలో భూములను అభివృద్ధి చేసి 60 శాతం ప్లాట్లను భూములు ఇచ్చిన రైతులకు కేటాయించింది. మిగిలిన 40 శాతం ప్లాట్లు హెచ్‌ఎండీఏ ఆధీనంలో ఉన్నాయి. వీటిని ప్రస్తుతం అమ్మకానికి పెట్టేందుకు సిద్ధమయ్యారు. లేమూరులో 83 ఎకరాల్లో అభివృద్ధి చేసిన లేఅవుట్‌లో మొత్తం 497 ప్లాట్లు ఉండగా.. 333 ప్లాట్లు రైతులకు కేటాయించారు. మిగిలిన 164 ప్లాట్లను హెచ్‌ఎండీఏ విక్రయించనుందిప్రతాప్‌సింగారంలో 165 ఎకరాల్లో విస్తరించి ఉన్న లేఅవుట్‌లో మొత్తం 1093 ప్లాట్లు అభివృద్ధి చేశారు. రైతులకు కేటాయించినవి పోగా.. 793 ప్లాట్లు హెచ్‌ఎండీఏ ఆధీనంలో విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. తొర్రూరులో 117 ఎకరాల్లో అతిపెద్ద లేఅవుట్‌గా అభివృద్ధి చేయగా.. ఇందులో 985 ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. కొన్ని అమ్ముడుపోగా.. ప్రస్తుతం 493 ప్లాట్లు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ ప్లాట్లకు గజానికి కనీస ధర రూ.20-30 వేలపైనే ఉండవచ్చని అంచనా. అత్యధిక ధర కోట్ చేసిన వారికి ప్లాట్లను వేలం ద్వారా విక్రయించనున్నారుప్రస్తుతం స్థిరాస్తి రంగంలో కొంత స్తబ్దత నెలకొన్నప్పటికీ.. హైదరాబాద్ మార్కెట్‌కు పెద్దగా ఇబ్బంది ఉండదని రియల్ ఎస్టేట్ నిపుణులు, అధికారులు అంచనా వేస్తున్నారు. గతంలో మాదిరిగానే ఈ ప్లాట్లకు మంచి స్పందన లభిస్తుందని ఆశిస్తున్నారు. ప్లాట్ల విక్రయం ద్వారా వచ్చే నిధులను నగర అభివృద్ధి పనులకు మళ్లించాలని హెచ్‌ఎండీఏ యోచిస్తోంది. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే వేలం ప్రక్రియ ప్రారంభమవుతుంది.

# బాచుపల్లి... పూర్తయ్యేది ఎప్పుడూ..



హైదరాబాద్, జూన్5, ( వెలుతురు)

మియాపూర్ నుండి బొల్లారం వరకు పెరుగుతున్న ట్రాఫిక్‌ను తగ్గించడానికి హైదరాబాద్‌లోని బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతూ ఉంది. ఈ ఫ్లైఓవర్ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఉన్నాయి. పరిపాలనాపరమైన అడ్డంకులు, యుటిలిటీ బదిలీ, నిధుల కొరత కారణంగా నిర్మాణం ఆలస్యమవుతూ వస్తోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న బాచుపల్లి ప్రాంతంలో కనెక్టివిటీని పెంచడానికి ప్రారంభించబడిన ఈ ప్రాజెక్ట్ పూర్తవ్వడానికి చాలా సమయమే తీసుకునేలా ఉంది.ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోతోందని, ఆఫీసులకు వెళ్లాలన్నా, రావాలన్నా చాలా సమయం తీసుకుంటూ ఉందని స్థానికులు చెబుతున్నారు. ట్రాఫిక్ భరించలేని విధంగా మారిపోయిందని, ఫ్లైఓవర్ పూర్తవ్వడం కోసం సంవత్సరాలుగా వేచి ఉన్నామని నిజాంపేట నివాసితులు చెబుతున్నారు. ఫ్లై ఓవర్ పని నిర్మాణం చాలా నెమ్మదిగా సాగుతూ ఉందని, ఎప్పటికీ అంతం కానిదిగా అనిపిస్తుందని స్థానిక మెకానిక్ శివ అన్నారు. ఎన్నికల కారణంగా కూడా నిర్మాణం ఆలస్యమైందని, ఇకనైనా వేగంగా పనులు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఐటీ ఉద్యోగి విష్ణు చెప్పారు. బాచుపల్లి, మల్లంపేట, నిజాంపేట ప్రాంతాల ప్రయాణికులు రద్దీ సమయాల్లో ప్రయాణ సమయం చాలా ఎక్కువగా ఉందని అంటున్నారు. ఇరుకైన మళ్లింపులు, కొన్ని సార్లు వాహనాలు బ్రేక్‌డౌన్ అవ్వడం సమస్యను మరింత తీవ్రం చేస్తుంటాయి. నిర్మాణ స్థలంలోని చాలా చోట్ల సరైన బారికేడ్లు, సూచికలు లేవని తెలుస్తోంది. ఇక జాప్యానికి ప్రధాన కారణం భూసేకరణ అని కూడా స్థానికులు చెప్పారు. అందుకోసమే రెండు సంవత్సరాలకు పైగా సమయం పట్టిందని, అలైన్‌మెంట్‌లోని అనేక ఆస్తులకు క్లియరెన్స్ అవసరం ఉండడంతో సుదీర్ఘమైన చట్టపరమైన ఫార్మాలిటీలు నిర్మాణ సమయాన్ని పొడిగించాయి. నీటి పైపులైన్ల పనులకు కూడా మరో మూడు నెలలు సమయం ఎక్కువైందని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల కారణంగా విద్యుత్ స్తంభాల తరలింపు మరింత వాయిదా పడింది. ఈ దశలో విద్యుత్తు అంతరాయం ఎన్నికల కార్యకలాపాలకు అంతరాయం కలిగించే అవకాశం ఉందని అధికారులు గుర్తించారు. ఎన్నికల సీజన్ లో విద్యుత్ మౌలిక సదుపాయాలను పట్టించుకోకపోవడంతో పనులు మరింత ఆలస్యమయ్యాయి. ఇలా ఎన్నో కారణాల వలన బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తవ్వడం ఆలస్యమవుతూనే వస్తోంది.

# అట్టహాసంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమం

## పండుగ వాతావరణంగా మంజూరి పత్రాల పంపిణీ



**మునుగోడు వెలుతురు జూన్ 05:**

మునుగోడు నియోజకవర్గం వ్యాప్తంగా మొదటి దశ లో అర్హులైన నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లుల లబ్ధిదారులకు మునుగోడు లోని క్యాంపు కార్యాలయం వద్ద అట్టహాసంగా పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇల్లుల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు... చండూరు మున్సిపాలిటి, చండూరు, మునుగోడు, నాంపల్లి, మర్రిగూడెం, గట్టుప్పల్ మండలాలలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరైన లబ్ధిదారులకు నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం గారితో కలిసి ఇందిరమ్మ ఇల్లుల మంజూరి పత్రాలను పంపిణీ చేసిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి కామెంట్స్....

ఇండ్లు మంజూరు అయిన ప్రతి ఒక్క లబ్దిదారునికి పేరు



పేరునా శుభాకాంక్షలు. ఇండ్లు రాని వాళ్ళు అధైర్య పడొద్దు అర్హులైన పేద వాళ్ళందరికీ ఇండ్లు ఇప్పించే బాధ్యత నాది. మునుగోడు నియోజకవర్గం లో కనీసం 10 000 (పదివేల) ఇండ్లు మంజూరి అవసరం ఉంది.. కానీ ప్రస్తుతానికి 3500 మంజూరు అయ్యాయి పదవీ ఉన్నా లేకున్నా.... నా జీవితము మునుగోడు ప్రజలకు అంకితం. మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా చెబుతున్నా... కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లులు మా ప్రభుత్వం ఇస్తుంది నియోజకవర్గంలో కనీసం పది వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు కావాలి ,ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా.. ఇల్లు రానివారు ఎట్టి పరిస్థితిలో బాధపడొద్దు, భయపడొద్దు, అధైర్య పడొద్దు మొదటి విడతన అర్హులైన నిరుపేదలకు 3500 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం, తక్కినవారందరికీ రెండవ విడతలో ఇల్లులు ఇస్తాము ఇల్లు అనేది ఆత్మ గౌరవం, గత పది సంవత్సరాలలో ప్రభుత్వం ఏ ఒక్కరికి ఇల్లు కట్టిన పాపాన పోలేదు... అర్హులు ఏ ఒక్కరు ఇందిరమ్మ ఇళ్లు లేకుండా ఉండరాదు, అదే సమయంలో ఎట్టి పరిస్థితుల్లో అనర్హులకు ఇల్లు రాకూడదు, ఈ బాధ్యత అధికారులపై ఉంది కొంత మంది నిరుపేదలు ఇదివరకే బేస్మెంట్ నిర్మించుకున్నారు, అలాంటి వారికి సైతం ఇల్లు ఇచ్చే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని జిల్లా కలెక్టర్ కు సూచన ఇళ్ల కేటాయింపులో పూర్తి పారదర్శకంగా ఉండాలి ప్రభుత్వం ఇంటి కోసం మంజూరు చేస్తున్న 5 లక్షల రూపాయలు సరిపోవని ,ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నల్గొండ జిల్లాలోని అన్ని సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నందున డిస్కౌంట్ పై సిమెంట్ ఇచ్చే విధంగా లబ్ధిదారులకు మేలు జరిగేలా మాట్లాడతా.. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం కృషి చేస్తాను నిరుపేద కుటుంబాల అందరికీ సొంతింటి కళ నెరవేరే





వరకూ పోరాడుతా.... శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం గారి కామెంట్స్.... సంవత్సరాల తరబడి పూరి గుడిసెలో నివసిస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం సంతోషం నియోజకవర్గంలో సుమారు పది వేల మంది వరకు నిరుపేదలు ఉన్నారు, వారందరికీ ఇల్లు రావాల్సిన అవసరం ఉంది. మునుగోడు నియోజకవర్గం పూర్తిగా ఫ్లోరైడ్ ప్రాంతమని ,సుమారు 1500 ఫీట్లు బోరూ వేసినా నీరు పడని పరిస్థితి.. అర్హులకే అన్ని ప్రభుత్వ పథకాలు అందేలా చూసే బాధ్యత అధికారులపై ఉంది అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా డిండి, ఎస్ఎల్బీసీ, బ్రాహ్మణ వెల్లంల సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే మునుగోడు సస్యశ్యామలం అవుతుంది క్షేత్ర స్థాయిలో మరోసారి పూర్తిగా పరిశీలించి అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేస్తున్న... ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,రెవిన్యూ. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు హాజరయ్యారు.

# లిక్కర్ క్వీన్ అంటూ యాష్కీ టార్గెట్

నిజామాబాద్, జూన్5, ( వెలుతురు)

ఆమె యాక్షన్‌కి ఈయన రియాక్షన్. అప్పుడైనా ఇప్పుడైనా ఆమెకి కౌంటర్ వేసేది ఆయనేనా..? పార్టీ ఇక ఫుల్ పవర్స్ ఇచ్చేసిందా? అట్నుంచి ఎప్పుడు పొలిటికల్ మిసైల్ వదిలినా . మన పార్టీకి ఎస్ 400లా అడ్డుకోవాల్సింది నువ్వేనని అధిష్టానం చెప్పేసిందా? ఇంతకీ ఎవరా ఇద్దరు నేతలు? వాళ్ళ మధ్యనే పొలిటికల్ యుద్ధం ఎందుకు ఎక్కువగా జరుగుతోంది? తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్ అంటే . బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఇష్యూ నే. బీజేపీ కాంగ్రెస్ అంటూ మాటల తూటాలు ఎక్కు పెడుతున్నారామె. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టార్గెట్ గా ఆరోపణలు గుప్పిస్తున్నారు. తెలంగాణ సంస్కృతిని ధ్వంసం చేసే కుట్ర జరుగుతోందని ఫైరై పోతున్నారు కవిత. ఆమె పరంగా వ్యవహారం అలా ఉంటే ఇటు కాంగ్రెస్‌వైపు నుంచి మాత్రం పెద్దగా ఎవరూ రియాక్ట్ అవ్వొద్దన్న అనధికార ఆదేశాలున్నాయట. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ని టార్గెట్ చేస్తున్నా . ఆమె విషయంలో అట్నుంచి ఇంతవరకు రియాక్షన్ రానప్పుడు మనం మాత్రం స్పందించడం ఎందుకని అనుకుంటున్నారట కాంగ్రెస్ లీడర్స్. అయితే తాజాగా మాజీ ఎంపీ మధు యాష్కీ రియాక్ట్ అవడంతో ఆసక్తిగా గమనిస్తున్నాయి రాజకీయ వర్గాలు. గతంలో కూడా కవితపై మాట్లాడాలంటే ముందుండే వారు కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ. ఇద్దరు నేతలు గతంలో





నిజామాబాద్ ఎంపీలుగా పనిచేసిన వారే. ఇద్దరి మధ్య రాజకీయ వైరం అక్కడి నుంచే ఉందని అంటున్నారు పరిశీలకులు. కవిత, యాష్కీ మధ్య నిజామాబాద్‌లో మొదలైన యుద్ధం ఇప్పుడు హైదరాబాద్ చేరినట్టు చెప్పుకుంటున్నారు. మొదట్నుంచి కూడా కవిత చేసే విమర్శలపై మధుయాష్కీనే ఎక్కువగా స్పందిస్తున్నారు. ఈ క్రమంలో వరుసగా వారం రోజులుగా సాగుతున్న వ్యవహారం పై.. సీరియస్ గానే స్పందించారు మధు యాష్కి. లిక్కర్ క్వీన్ కవిత బీజేపీ వదిలిన బాణమేనంటూ ఘాటుగా స్పందించారాయన. లిక్కర్ కేసునుండి బయట పడటానికి బీజేపీ సహకారం కవితకే కావాలని, ఆమె మీద నిజామాబాద్ లో gst స్కామ్ కూడా ఉందని ఆరోపించారు యాష్కీ. తన అవినీతిని కప్పి పుచ్చుకోవడానికే ఆమె పొలిటికల్ డ్రామాలు మొదలుపెట్టారంటూ అటాక్ చేశారు కాంగ్రెస్ మాజీ ఎంపీ. ఆమె సొంత సంస్థ జాగృతిలో 800 కోట్ల రూపాయల అవినీతి జరిగిందంటూ బాంబు పేల్చారాయన. జాగృతి మీద విచారణ జరిపించాలని, ఆ దిశగా సీఎం రేవంత్ ఆదేశించాలని కూడా కోరారు మధు యాష్కి. అసలామెను కాంగ్రెస్‌లో చేర్చుకొనేంత అంత ఖర్మ మాకు పట్టలేదంటూ స్ట్రాంగ్‌గా రియాక్ట్ అయ్యారాయన. మొత్తం మీద కవిత విషయంలో ఇన్నాళ్లు సమయమనం పాటించిన కాంగ్రెస్ పార్టీ తమ తరపున కౌంటర్ వేయడానికి మధు యాష్కీకి ఫుల్ పవర్స్ ఇచ్చినట్టు చెప్పుకుంటున్నారు. నిజామాబాద్ ఎంపీ సీట్లో ఇద్దరికీ డైరెక్ట్ ఫైట్ ఉన్నందున ఆయనే కరెక్ట్ అని భావిస్తున్నారట కాంగ్రెస్ పెద్దలు. మరీ స్పందించకుండా ఉన్నా.. ఇబ్బందే కాబట్టి అవసరమైనట్టు, సందర్భానికి తగ్గట్టుగా కవిత చేసే ఆరోపణలకు కౌంటర్స్ వేసే బాధ్యతను మధుకు అప్పగించారట కాంగ్రెస్ పెద్దలు.

# కాపు నేతలకు గాలం

విజయవాడ, జూన్5, ( వెలుతురు)

వంగవీటి రాధాకృష్ణ కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రయత్నించిందా? ఆయనకు ఆహ్వానం పంపిందా? పార్టీలోకి వస్తే సముచిత స్థానం కల్పిస్తామని చెప్పిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. రెండు ప్రధాన సామాజిక వర్గాలతో పాటు వెనుకబడిన తరగతులు వారు సైతం టిడిపి కూటమికి జై కొట్టారు. ఆపై జగన్మోహన్ రెడ్డి సొంత సామాజిక వర్గం సైతం సైలెంట్ అయింది. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాజయం తప్పలేదు. అయితే ఇప్పుడు సామాజిక వర్గాల లెక్కలు కట్టుకొని పార్టీని బలోపేతం చేయాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. అందులో భాగంగానే వంగవీటి రాధాకృష్ణకు ప్రత్యేకంగా ఆహ్వానం పంపినట్లు సమాచారం.2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు కూడా వంగవీటి రాధాకృష్ణకు ప్రత్యేక ఆహ్వానం వచ్చింది. అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నేతలుగా ఉన్న కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ మధ్యవర్తిత్వం వహించారు. వంగవీటి రాధా తో ఉన్న స్నేహంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ అందుకు వంగవీటి రాధాకృష్ణ అంగీకరించలేదు. తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారు. కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో వంగవీటి రాధాకృష్ణకు నామినేటెడ్ పదవి గ్యారెంటీ అని అంతా భావించారు. అయితే ఏడాది అవుతున్నా వంగవీటి రాధాకృష్ణకు పదవి లభించలేదు. దీంతో ఆయన పార్టీలో అసంతృప్తిగా ఉన్నట్లు ప్రచారం జరిగింది. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి ఆయనకు టచ్ లోకి వెళ్లినట్లు తెలుస్తోంది.2004లో




పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు వంగవీటి రాధాకృష్ణ. 2003లో వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేశారు. ఆ సమయంలో వంగవీటి మోహన్ రంగా కుమారుడు రాధాకృష్ణను చూశారు. కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. విజయవాడ సిటీ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. 2004లో తొలిసారిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టారు. అయితే 2009లో రాజశేఖర్ రెడ్డి వద్దని చెప్పినా రాధాకృష్ణ ప్రజారాజ్యం పార్టీలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2014 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. అక్కడ కూడా ఓటమి ఎదురైంది. 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఆశించిన టికెట్ ఇవ్వకపోవడంతో టిడిపిలో చేరారు. ఆ పార్టీ ఓడిపోయిన అదే పార్టీలో కొనసాగుతూ వచ్చారు. మొన్నటి ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేశారు. ఇప్పుడు నామినేటెడ్ పదవి కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.మొన్నటికి మొన్న టిడిపి మహానాడుజరిగిన సంగతి తెలిసిందే. అయితే మహానాడు కార్యక్రమంలో వంగవీటి రాధాకృష్ణ కనిపించలేదు. దీంతో ఆయనకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు టచ్ లోకి వెళ్లినట్లు సమాచారం. పార్టీలోకి ఆహ్వానించగా ముఖం మీదే ఆయన నో చెప్పారట. ఇప్పటికే వంగవీటి రాధాకృష్ణకు చంద్రబాబు నుంచి భారీ ఆఫర్ ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. మొన్న ఆ మధ్యన రాధాకృష్ణకు అనారోగ్యం కావడంతో యువనేత లోకేష్ పరామర్శించారు కూడా. సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా పిలిపించుకొని మాట్లాడారు. ఆలస్యం అయినా వెయిట్ చేయాలని.. నీకు తగ్గ పదవి ఇస్తానంటూ చంద్రబాబు హామీ ఇచ్చినట్లు సమాచారం. అందుకే చంద్రబాబు పై ఉన్న నమ్మకంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పదేపదే ఆహ్వానిస్తున్నా అటువైపు రాధాకృష్ణ చూడడం లేదు. మొత్తానికి అయితే వంగవీటి రాధాకృష్ణ కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రయత్నం లేదన్నమాట.

# రేషన్... పరేషాన్...




కరీంనగర్, జూన్ 5, ( వెలుతురు)

సన్నబియ్యానికి తెలంగాణలో డిమాండ్ పెరిగింది. తెలంగాణలో రేషన్ షాపుల ముందు ప్రజలు బియ్యం తీసుకోవడానికి పడిగాపులు కాస్తున్నారు. గంటల తరబడి క్యూలో నిలబడలేక సంచులు, చెప్పులు పెడుతున్నారు. ఒక వ్యక్తికి రేషన్ ఇచ్చేందుకు దాదాపు 30 నిమిషాల సమయం పడుతుందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వడంతో ఉదయం ఆరు గంటల నుంచే క్యూలో నిల్చొని, సర్వర్ ప్రాబ్లం ఉండడంతో గంటల తరబడి క్యూ లైన్లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎందుకు ఆలస్యమవుతుందని రేషన్ డీలర్ లను నిలదీయగా, సర్వర్ ప్రాబ్లం ఉందని సాంకేతిక నిపుణులు వచ్చి సరి చేసేవరకు ఏం చేయలేమని సమాధానం ఇస్తున్నారు. కూలి పనులు, ఉద్యోగాలు మానుకొని లైన్ లో నిలుచుంటున్నామని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల రేషన్ ఒకేసారి ఇచ్చేముందు సాంకేతిక లోపాలను సరిచేసుకోవడం తెలియదా అంటూ ప్రభుత్వాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రేషన్ ఇచ్చే ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో సన్న బియ్యానికి మంచి డిమాండ్ ఏర్పడింది. రేషన్ దుకాణాల్లో తెలుపు రంగు రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తుండటంతో ప్రజలు హ్యాపీ ఫీలవుతున్నారు. గతంలో దొడ్డు బియ్యం ఇచ్చేటప్పుడు ఇంతటి రష్ ఉండేది కాదని రేషన్ దుకాణాల డీలర్లు చెబుతున్నారు. చాలా వరకూ బియ్యాన్ని తీసుకునే వారు కాదని, కొందరు తీసుకున్న బియ్యాన్ని బయట వ్యాపారులకు విక్రయించే వారని చెబుతున్నారు.సన్న బియ్యం కావడంతో... సన్న బియ్యం కావడంతో అందులోనూ ఉచితంగా ఇవ్వడం, ఇంట్లో ఎంత మంది ఉన్నప్పటికీ ఒక్కొక్కరికీ ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తుండటంతో సన్న బియ్యానికి మంచి డిమాండ్ ఏర్పడింది. తెలంగాణలో మొత్తం 90 లక్షలకు పైగా రేషన్ కార్డులున్నాయి. అందులో మూడుకోట్ల మందికి సన్నబియ్యాన్ని తెలంగాణ ప్రభుత్వం అందిస్తుంది. ప్రతినెల రేషన్ దుకాణాలకు రెండు లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తుంది. ఎక్కడా బియ్యం కొరత అంటూ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. కొత్త రేషన్ కార్డులు వస్తే మరో ముప్పయి లక్షల మంది లబ్దిదారులు పెరిగే అవకాశముంటున్నారు. ఈ సన్నబియ్యం పథకం కోసం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం 10,615 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. అందులో రాష్ట్ర ప్రభుత్వం ఐదు వేలకోట్ల రూపాయలను ఖర్చుచేస్తుంది. అదనంగా ప్రభుత్వం పై మూడు కోట్ల రూపాయలు భారం పడినప్పటికీ గతంలో అరవై శాతం మంది మాత్రమే రేషన్ బియ్యం తీసుకునే వారని, ఇప్పుడు వందశాతం మంది తీసుకోవడం పథకం సూపర్ సక్సెస్ అయిందని చెప్పడానికి ఉదాహరణ అని ప్రభుత్వ వర్గాలు అందనున్నాయి. ఇదే సమయంలో మూడు నెలల పాటు భారీ వర్షాలు, వరదలు ఉంటాయని భావించి మూడు నెలలకు ఒకేసారి సన్న బియ్యం ఇస్తుండటంతో దీనికి డిమాండ్ ఏర్పడింది. అందుకే రేషన్ దుకాణాల వద్దకు క్యూ కడుతున్నారు. అనేక చోట్ల రద్దీ ఎక్కువగా ఉండటంతో బియ్యం తీసుకునేందుకు ఎక్కువ సమయంపడుతుంది.

# 26భక్తుల విశ్వాసాన్ని నమ్మకాన్ని కాపాడుతాం

రాజన్న సిరిసిల్ల, జూన్ 5, ( వెలుతురు)



వేములవాడ రాజన్న కోడెల గోశాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. గోశాలను పరిశీలించి, కోడెల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న కోడెలు అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరం. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడెల మృతి విషయంలో వాకబ్ చేసి రాష్ట్రస్థాయి అధికారులను పంపించడం జరిగింది. పశుసంవర్ధక శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, ఆలయ ఈవో, సిబ్బందితో పాటు అన్ని విభాగాల అధికారులు గోవులను నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు. సీజనల్ వ్యాధులు వర్షా కాలం రావడంతో అందులో కొన్ని కోడెలకు లంపి స్కిన్ వ్యాధి వచ్చినట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు చెప్పారు. 16 మంది వైద్య సిబ్బంది కోడెలను పర్యవేక్షిస్తున్నారు. వైద్యధికారులు ఇచ్చిన సూచనలు సలహాలతో గోవులకు పచ్చి గడ్డి, ఇతర బలవర్ధకమైన ఆహార పదార్థాలను అందజేయడం జరుగుతుంది. కోడెల మృతి చాలా కలిసి వేసిందని అన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే 18 నుండి 20 కోడెలు ఆనారోగ్యం భారీ నుండి కుదుటపడి ఆరోగ్యంగా ఉన్నాయి భక్తులు కోడె మొక్కులు చెల్లించే క్రమంలో పాలు మరవని వాటిని, చిన్న కోడెలను సమర్పించడంతో ఇబ్బంది తప్పడంలేదు. సువిశాలమైన ప్రదేశంలో గోశాల నిర్మాణం చేపడతాం. ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ లో నిర్మించే గోషాల తరహాలో వేములవాడ లో విశాలమైన గోషాల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. కోడె మొక్కు భక్తుల విశ్వాసానికి నమ్మకానికి ప్రతీక. రాజన్న ఆలయం,కోడెల పై రాజకీయం చేయడం మానుకోవాలి. భవిష్యత్తులో గోశాలకు సంబంధించి ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కోడెలను రైతులకు అందజేయడం జరుగుతోంది. మొదటి దశలో సుమారు 1000 కోడెలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. భక్తుల విశ్వాసాన్ని నమ్మకాన్ని కాపాడుతాం. గోశాలలో జరిగే వాటిపై భక్తులు, ఇతరులు ఎలాంటి అపోహాలు పెట్టుకోకుడదు. భక్తులు సమర్పించిన కోడెలలో కొన్నింటికి లంపీ స్కిన్ వ్యాధి ఉండడంతో ఇతర కోడేలకు వ్యాపించినట్లు అధికారులు గుర్తించారు. భక్తులు సమర్పించే నూతన కోడెలను పది రోజుల పాటు క్వారంటెన్ లో పెట్టీ తరవాత మిగితా వాటితో కలిపేలా చర్యలు వుంటాయి. రాబోవు రోజుల్లో సువిశాలమైన అత్యాధునిక గోశాల నిర్మాణానికి చర్యలు చేపడతాం. రాజన్న భక్తులకు శీఘ్రదర్శనం కల్పించే విధంగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం. భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన కోడెల అంశాన్ని రాజకీయాలను చేయడం మానుకోవాలి. మీరు ఏమైనా సూచనలు సలహాలు ఇస్తే వాటిని స్వీకరించి ముందుకు పోతాం. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# జూలై 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు

న్యూఢిల్లీ, జూన్ 5, ( వెలుతురు)

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. పార్లమెంటు వర్షాకాల సమావేశాల షెడ్యూల్ విడుదల చేసింది. జులై 21వ తేదీ నుంచి ఆగస్ట్ 12వ తేదీ వరకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. ఒకవైపు.. ఆపరేషన్ సిందూర్ గురించి చర్చకు పట్టుబడుతున్న ప్రతిపక్షాలు.. పార్లమెంటును ప్రత్యేకంగా సమావేశపరచాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో కేంద్రం నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. అయితే నిబంధనల ప్రకారం పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే అన్ని అంశాలపై చర్చించవచ్చని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు సంబంధించి.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ తేదీలను సిఫార్సు చేసినట్లు కిరణ్ రిజిజు వెల్లడించారు.ఈ క్రమంలోనే పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్.. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకుని.. ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ ఆపరేషన్ సిందూర్ గురించి పూర్తి సమాచారం ప్రజలకు వెల్లడించాలని.. ఆపరేషన్ సిందూర్



గురించి పార్లమెంటులో చర్చించాలని పట్టుబడుతున్న ప్రతిపక్ష పార్టీలు.. ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేసిన విషయం కూడా తెలిసిందే.ఈ నేపథ్యంలోనే ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌పై స్పందించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు.. తాము నిబంధనల ప్రకారం వర్షాకాల సమావేశాల్లోనే అన్ని అంశాలపై చర్చించవచ్చని వెల్లడించారు. దీంతో ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్ అయిన ఆపరేషన్ సిందూర్‌ను పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే చర్చించే అవకాశం ఉందని స్పష్టంగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఈసారి సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ తొలి ప్రాధాన్యతా అంశంగా మారనుంది. అయితే ఆపరేషన్ సిందూర్ గురించి పార్లమెంటు ఉభయ సభల్లో చర్చిస్తే.. సభలు ఎంతవరకు సజావుగా సాగుతాయి అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారిందిఆపరేషన్ సిందూర్ జరిగినప్పటి నుంచి.. దానిపై చర్చించేందుకు స్పెషల్ పార్లమెంట్ సెషన్స్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ సహా దేశంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ కేంద్రంలోని మోదీ సర్కార్‌ను డిమాండ్ చేస్తున్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం అందుకు ససేమిరా అంటోంది. ఈ నేపథ్యంలోనే పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు సంబంధించిన షెడ్యూల్ రావడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే నరేంద్ర మోదీ సర్కార్‌ను నిలదీయాలని విపక్షాలు భావిస్తున్నాయి. మరోవైపు.. గత కొన్ని రోజులుగా ఆపరేషన్ సిందూర్ విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని.. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే.

# కాళేశ్వరం ప్రాజెక్టులో ఏం జరగబోతోంది

హైదరాబాద్, జూన్ 5, ( వెలుతురు)



తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఒక అద్భుతమైన ఇంజినీరింగ్ ప్రతిభకు నిదర్శనమని చాలామంది భావిస్తారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అవినీతి, నాణ్యతా లోపాలకు నిలయంగా ఆరోపిస్తోంది. ఈ ప్రాజెక్టు తెలంగాణకు జీవనాడి అని గులాబీ నేతలు అంటుంటే, ఇది మొత్తం అవినీతిమయం అని హస్తం నేతలు విమర్శిస్తున్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడంతో, ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలున్నాయని, డిజైన్‌లో తప్పులున్నాయని, అంచనాలు పెంచేశారని, భారీగా అవినీతి జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం మార్చి 2024లో ఒక జుడిషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఏకసభ్య కమిషన్‌గా ఏర్పాటు చేయబడిన దీనికి మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ అధిపతిగా వ్యవహరిస్తున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రధాన ఆరోపణలు

మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం, పంపుహౌస్‌లు మునిగిపోవడం వంటి సంఘటనలు ప్రాజెక్టు డిజైన్‌లో, నిర్మాణంలో తీవ్రమైన లోపాలను ఎత్తిచూపుతున్నాయి. ప్రాజెక్టు అంచనా వ్యయం ప్రారంభంలో వేల కోట్ల రూపాయలు ఉండగా, అది లక్ష కోట్ల రూపాయలకు పైగా పెరిగింది. ఇందులో అవినీతి జరిగిందన్న ఆరోపణలున్నాయి. నిర్మాణ పనుల్లో నాణ్యత లోపాలుఉన్నాయని, తక్కువ నాణ్యత కలిగిన సామగ్రిని ఉపయోగించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రాజెక్టు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, ఇందులో ముఖ్య నేతలకు లబ్ధి చేకూరిందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ పాత్రపై విచారణ

తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్న సమయంలోనే ఈ కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. ఆయనే స్వయంగా ఈ ప్రాజెక్టును ఒక ఇంజినీర్‌గా రూపొందించారన్న ప్రచారం విస్తృతంగా సాగింది. ఈ ప్రాజెక్టు నిర్మాణం సహా అన్ని విషయాల్లో కేసీఆర్ కీలకపాత్ర పోషించారన్నది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భావన. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం, అంచనాల పెంపు, నిధుల్లో అవినీతి వంటి వాటిపై విచారణ జరిపేందుకు కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసింది.జూన్ 5వ తేదీన విచారణకు హాజరు కావాలని మొదట నోటీసుల్లో పేర్కొంది. అయితే, కేసీఆర్ విజ్ఞప్తి మేరకు కమిషన్ విచారణ తేదీని జూన్ 11కు మార్చింది. ప్రాజెక్టు రూపకల్పన దశ నుండి ప్రాజెక్టు ప్రారంభం వరకు జరిగిన అన్ని అంశాలపై కేసీఆర్‌ను కమిషన్ ప్రశ్నించే అవకాశం ఉంది. ప్రాజెక్టు నిర్ణయాలు, పర్యవేక్షణ వంటి అంశాల్లో ఆయన పాత్రపై ఆరా తీయనుంది.తెలంగాణ ఏర్పడిన తొలి ప్రభుత్వంలో హరీశ్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన హయాంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభమైంది. ఈ ప్రాజెక్టు రూపకల్పన, నిర్మాణ పనుల పర్యవేక్షణ, అంచనాల పెంపు, పర్యవేక్షణ లోపాలు, మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం వెనుక గల కారణాలు, నిధుల్లో అవకతవకల ఆరోపణలు వంటి అంశాలపై కాళేశ్వరం కమిషన్ విచారణ జరపనుంది.

జూన్ 9వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆయనకు నోటీసులు జారీ చేసింది. ప్రాజెక్టు అమలులో మాజీ మంత్రి హరీశ్ రావు పాత్ర, ఆయన నిర్ణయాలు, బాధ్యతలపై కమిషన్ దృష్టి సారించనుంది.కేసీఆర్ తొలి కేబినెట్‌లో ప్రస్తుత బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన, వ్యయ అంచనాలు, ఆర్థిక శాఖ అనుమతుల జారీ, నిధుల పంపిణీ, బడ్జెట్ కేటాయింపులు, ఆర్థిక అవకతవకలపై ఆరోపణలు వంటి అంశాలపై విచారణకు ఈటల రాజేందర్‌ను కమిషన్ ప్రశ్నించనుంది. జూన్ 6వ తేదీన విచారణకు హాజరు కావాలని కాళేశ్వరం కమిషన్ నోటీసుల్లో పేర్కొంది.కాళేశ్వరం ప్రాజెక్టుపై ఈ విచారణ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మాజీ సీఎం కేసీఆర్ కమిషన్ ఎదుట హాజరు కావాలని నిర్ణయించుకోవడం ఇప్పుడు మరింత చర్చకు దారితీసింది.

# గ్రేటర్ రేషన్ కార్డుల దందా

హైదరాబాద్, జూన్ 5, ( వెలుతురు)

రేషన్ కార్డుల కోసం ఇప్పుడు ప్రజలు మీ సేవా కేంద్రాలకు క్యూ కడుతున్నారు. ఇదే అదునుగా భావించిన పౌరసరఫరాల అధికారులు డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో 30 శాతం కమీషన్లు ఇస్తేనే పనులు చేస్తున్నారంటూ పలువురు రాష్ట్ర మంత్రులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో మేమేం తక్కువ తిన్నామా అంటూ కొందరు అధికారులు సైతం వారిని ఆదర్శంగా తీసుకొని అవినీతి దందాకు తెరలేపారు. ప్రతి రోజూ అందినకాడికి దండుకుంటున్నారు. రెండు మూడు రోజుల్లోనే కొత్త రేషన్ కార్డులు ఇప్పిస్తామని కొందరు సివిల్ సప్లై ఉద్యోగులతో పాటు పలువురు దళారులు భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారనే అరోపణలు వెల్లువెత్తుతున్నాయి.రాష్ట్రంలో ఏ సంక్షేమ పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నా కావాల్సింది ప్రధానంగా రేషన్ కార్డు. ప్రతి పేద, నిరు పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డు అనేది అవసరం. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలనే ఉద్దేశంతో మీసేవ సెంటర్ల ఆన్‌లైన్ చేసుకొని పౌరసరఫరాల కార్యాలయాల్లో వాటిని వెరిఫికేషన్ చేసి వెంటనే కార్డు మంజూరు చేయాలని ప్రభుత్వం చెబుతుంటే దీనికి భిన్నంగా పౌరసరఫరాల అధికారులు వ్యవహరిస్తున్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం గత ఏడాది నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించారు. వాటి విచారణను మాత్రం పౌరసరఫరాల అధికారులు జీహెచ్ఎంసీకి అప్పగించించారు. కొత్తగా కార్డు కావాలనుకునే వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినా ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే అవసరం లేదంటూ అప్పట్లో అధికారులు ప్రకటించారు. అయితే రెండు శాఖల అధికారుల సమన్వయ లోపంతో తీరా ప్రజా పాలన దరఖాస్తులను పక్కన పెట్టి జీహెచ్ఎంసీ అధికారులు చేతులెత్తేశారు. దీంతో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు కూడా తాజాగా మరో సారి మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు ప్రకటించారు. దీంతో గతంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న కుటుంబాలతో పాటు కొత్తగా రేషన్ కార్డు కావాలనుకునే వారు, కార్డులో మార్పులు చేర్పులు చేసుకునే వారు మీ సేవా కేంద్రాలకు క్యూ కడుతున్నారు. అయితే వీరిది అవసరం..ఇదే మనకు అవకాశంగా భావించిన కొంత మంది పౌరసరఫరాల అధికారులు కొందరు దళారుల అండతో



అక్రమంగా డబ్బుల వసూళ్లకు పాల్పడుతూ భారీ అవినీతికి తెరలేపారని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.కొత్త రేషన్ కార్డుల మంజూరులో ఏరియా సివిల్ సప్లై ఇన్ స్పెక్టర్లు కీలకంగా మారారు. దీంతో అంబర్ పేట సర్కిల్ పరిధిలోని అంబర్ పేట డివిజన్ పరిధిలోకి వచ్చే 2 , 3 ఇంటి నంబర్లకు సంబంధించిన విచారణ అధికారిగా విధులు నిర్వహిస్తోన్న ఓ సివిల్ సప్లై ఇన్ స్పెక్టర్ అవినీతికి పాల్పడుతున్నాడని ఆరోపణలు ఉన్నాయి. సదరు అధికారి కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబాల ఇంటి వెళ్లి క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి అసలైన అర్హులను గుర్తించి వారికి కొత్త రేషకార్డులను మంజూరు చేయాల్సి ఉంటుంది.. కానీ అతను అంబర్ పేట పటేల్ నగర్ హనుమాండ్ల గుడి వద్ద ఓ వారం రోజుల పాటు క్యాంపు ఏర్పాటు చేసుకొని తూతూ మంత్రంగా విచారణ చేపట్టి వదిలేశాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఇక దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి విచారణ పేరుతో వెళ్లి ఏదో కారణం చూపిస్తూ మీకు కార్డు రాదంటూ బయపెడుతున్నారని దీంతో చేసేది ఏమీ లేక రూ.వెయ్యి లంచం ఇచ్చుకోక తప్పడం లేదని పలువురు పేరు తెలపడానికి ఇష్ట పడని అర్హులైన పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లంచం ఇచ్చే వారి పట్ల ప్రేమగా ఉంటూ .. నెలలు గడిచినా ఇంకా కొత్త కార్డు రాలేదని అర్హులైన దరఖాస్తు చేసుకున్న సామాన్య ప్రజలు సర్కిల్ కార్యాలయం వద్దకు వెళితే బెదిరింపులకు పాల్పడుతూ సరైన సమాధానం చెప్పకుండా వారి పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇదిలా ఉంటే కాంగ్రెస్ పాలనలో ఇది కామనే .. అంటూ ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఈ అక్రమ దందాలో పలు పార్టీల నాయకులతో పాటు తాడు, బొంగరం, ఊరు పేరు లేని పొట్ట చీల్చితే అక్షరం రాని కొందరు విలేకరులు కూడా దళారులుగా మారి అందిన కాడికి దండుకుంటున్నారు. కొత్త రేషన్ కార్డు వెంటనే ఇప్పిస్తామంటూ సదరు దళారులు మీ సేవా కేంద్రాల్లో నమోదు చేసిన దరఖాస్తులను లబ్ధిదారుల వద్ద తీసుకుని వారి వద్ద రూ.2వేల వరకు వసూళ్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. వీరు అంబర్ పేట డివిజన్ సివిల్ సప్లై ఇన్ స్పెక్టర్ తో కుమ్మక్కై ఓ ఒప్పందం కుదర్చుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. లబ్ధిదారుల వద్ద తీసుకున్న డబ్బుల్లో రూ.వెయ్యి ఇన్ స్పెక్టర్ కు లంచంగా ఇవ్వడంతో అదే రోజు అనర్హులైనా ఎలాంటి విచారణ చేయకుండా వాటిని క్లియరెన్స్ చేస్తున్నట్లు ఆరోపణలు సైతం ఉన్నాయి. దీంతో వారికి కేవలం రెండు రోజుల్లోనే కొత్త కార్డులు మంజూరు అవుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే కొంతమంది నెలలు గడిచినా రేషన్ కార్డు మంజూరు కాకపోవడంతో తమకు కార్డు వస్తుందో ..రాదో అంటూ ఆందోళన చెందుతున్నారు. డబ్బులు తీసుకొని రేషన్ కార్డులు మంజూరు చేసే అధికారుల పైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రేషన్ కార్డు లబ్ధిదారులు కోరుతున్నారు.

## పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మృతి

- తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులు




**న్యూఢిల్లీ, జూన్5( వెలుతురు):**

పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాల ధారంగా తెలంగాణ ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల సంఘం నోటీసులు జారీ చేసింది. ఇటీవల రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో యువకుడి మరణంపై రెండు వారాల్లో సమాధానం చెప్పాలంటూ నోటీసులు ఇచ్చింది. పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఎన్‌హెచ్‌ఆర్సీ పరిగణలోకి తీసుకుంది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న జాతీయ మానవ హక్కుల సంఘం.. ప్రభుత్వానికి నోటీ-సులు జారీ చేసింది. అలాగే ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ డీజీపీకి కూడా ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీ-సులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని కోరింది. మీడియా కథనాల్లో విషయాలు నిజమైతే, బాధితుడి మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించినట్లు-గా భావించాల్సి వస్తుందని కమిషన్ పేర్కొంది.

## తొక్కిసలాట ఘటనపై ఆర్సీబి విచారం

- మృతుల కుటుంబాలకు పదిలక్షల చొప్పన పరిహారం




**బెంగళూరు, జూన్5( వెలుతురు):**

బెంగళూరు తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పరిహారం ప్రకటించింది. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆర్సీబి.. రూ.10 లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు వెల్లడించింది. కాగా, 18ఏళ్ల తర్వాత తొలిసారి ఆర్సీబి జట్టు- కప్ గెలిచిన సందర్భంగా బెంగళూరులో నిన్న విక్టరీ పరేడ్ నిర్వహించారు. అయితే, అభిమానులు భారీగా తరలిరావడంతో చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. మరణించినవారిలో ఓ పాపతోపాటు మహిళ కూడా ఉంది. దీంతో ఆర్సీబి విజయోత్సవం తీవ్ర విషాదాన్ని నింపింది.

## వరంగల్ మహాకాళి ఆలయానికి మహర్దశ

**వరంగల్, జూన్5( వెలుతురు):**



వరంగల్‌లోని చారిత్రక శ్రీ భద్రకాళి దేవాలయాన్ని గొప్ప క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని రాష్ట్ర దేవాదాయ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఇందులో భాగంగా రూ.20 కోట్లతో ఆలయానికి నాలుగు వైపులా రాజగోపురాలు నిర్మిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. బుధవారం భద్రకాళి వేద విద్యాలయం నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మంత్రి ఈ విషయాలు వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని ఆలయాలను అభివృద్ధి చేస్తామని, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ పరిధిలో ఉన్న దేవాలయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆమె పేర్కొన్నారు. కొత్తగా 14 ఆలయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇప్పటికే రూ.30 కోట్లతో భద్రకాళి ఆలయం చుట్టూ మాడవీధుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. దేవాదాయశాఖ స్థలంలో ఆలయ సంబంధిత పనులు చేపడుతుంటే అభ్యంతరాలు తెలపడం సరికాదన్నారు. అంతకుముందు, ప్రధానార్చకుడు శేషు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. వరంగల్ నగరానికి వాయువ్య దిశలో ఉన్న భద్రకాళి దేవాలయం కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన పురాతన, శక్తివంతమైన ఆలయాల్లో ఒకటి. సుమారు 625 %ూణ%లో చాళుక్యులచే నిర్మించబడి ఆ తర్వాత కాకతీయ చక్రవర్తులు దీనిని పునరుద్ధరించారని చరిత్రకారులు పేర్కొంటారు. ఈ ఆలయంలో కొలువైన భద్రకాళి అమ్మవారు ఉగ్రరూపంలో దర్శనమిస్తారు. అమ్మవారి విగ్రహం అద్భుతమైన శిల్పకళతో చెక్కబడిన ఏకశిలారూపం. ఆలయం పక్కన ఉన్న భద్రకాళి చెరువు ఆలయ ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. ఈ చెరువు కాకతీయుల కాలంలో వ్యవసాయానికి, తాగునీటికి ప్రధాన వనరుగా ఉండేది. ఈ ఆలయం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షిస్తుంది. దేవీ శరన్నవరాత్రులు, దసరా వంటి పండుగలకు ఇక్కడ ప్రత్యేక పూజలు, ఉత్సవాలు జరుగుతాయి. వేలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శించి అమ్మావారి ఆశీస్సులు పొందుతారు. ప్రధాని మోదీ సహా.. పలువురు ప్రముఖులు ఈ ఆలయాన్ని సందర్శించారు. ఈ ఆలయం కాకతీయ వైభవాన్ని, నిర్మాణ శైలిని ప్రతిబింబిస్తుంది.



# నేను విన్నాను... నేను ఉన్నాను అంటున్న కేటీఆర్

**హైదరాబాద్, జూన్5( వెలుతురు):**



కేటీఆర్, జగన్ మోహన్ రెడ్డి ప్రసిద్ధ డైలాగ్ "నేను విన్నాను... నేను ఉన్నాను"ను ఒక ఇంటర్వ్యూ లేదా బహిరంగ సమావేశంలో ఉటంకించారని సోషల్ మీడియా పోస్ట్‌లు సూచిస్తున్నాయి. ఈ డైలాగ్ జగన్ 2019 ఎన్నికల సమయంలో తన పాదయాత్రలో విస్తృతంగా ఉపయోగించిన "నేను విన్నాను భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు (కేటీఆర్) కొన్ని రోజులుగా సహనం కోల్పోతున్నారు. ఓటమి తర్వాత కేటీఆర్ వైఖరిలో చాలా మార్పులు వచ్చాయి. అప్పటి వరకు డీసెంట్ నేత అనుకున్న అందరూ ఆయన నోటివెంట వస్తున్న మాటలు చూసి షాక్ అవుతున్నారు. తాజాగా ఆయన తన మిత్రులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డైలాగులను ఉటంకిస్తూ వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇవి రాజకీయ వర్గాల్లో సంచలనం రేకెత్తించాయి. సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ డైనమిక్స్‌పై కొత్త చర్చకు దారితీసింది. కేటీఆర్, జగన్ మోహన్ రెడ్డి ప్రసిద్ధ డైలాగ్ "నేను విన్నాను.. నేను ఉన్నాను"ను ఒక ఇంటర్వ్యూ లేదా బహిరంగ సమావేశంలో ఉటంకించారని సోషల్ మీడియా పోస్ట్‌లు సూచిస్తున్నాయి. ఈ డైలాగ్ జగన్ 2019 ఎన్నికల సమయంలో తన పాదయాత్రలో విస్తృతంగా ఉపయోగించిన "నేను విన్నాన.. నేను ఉన్నాను" అనే నినాదం నుంచి పుట్టింది, ఇది మొదట వైఎస్ రాజశేఖర రెడ్డి బయోపిక్ "యాత్ర" సినిమాలో ప్రముఖంగా వినిపించింది. 2023లో ఒక యూట్యూబర్ సందీప్‌తో జరిగిన ఇంటర్వ్యూలో కేటీఆర్, జగన్‌తో తన వ్యక్తిగత స్నేహాన్ని ప్రస్తావిస్తూ, వారిద్దరూ దావోస్ పర్యటనలో రెండు గంటల పాటు కలిసి డిన్నర్ చేశామని చెప్పారు. ఈ సందర్భంలో జగన్‌ను "పెద్దన్న లాంటి వాడు" అని సంబోధించారు. ఈ స్నేహం, రాజకీయ సందర్భంలో జగన్ డైలాగులను కేటీఆర్ ఉపయోగించడానికి ఒక నేపథ్యంగా కనిపిస్తుంది. 2025 మార్చి 23న ఒక ఎక్స్ పోస్ట్‌లో, కేటీఆర్ జగన్ డైలాగ్‌ను ఉపయోగించడం వైఎస్‌ఆర్‌సీపీ మద్దతుదారులను ఉత్తేజపరిచిందని, ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారిందని పేర్కొన్నారు. కేటీఆర్ జగన్ డైలాగులను ఉపయోగించడం వెనుక రాజకీయ వ్యూహం కనిపిస్తుంది. 2023 తెలంగాణ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఓటమి, 2024 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌సీపీ ఓటమి తర్వాత, కేటీఆర్, జగన్ ఇద్దరూ తమ పార్టీలను పునర్నిర్మించే ప్రయత్నంలో ఉన్నారు. కేటీఆర్, జగన్ డైలాగ్‌ను ఉపయోగించడం ద్వారా, వైఎస్‌ఆర్‌సీపీ మద్దతుదారుల మనోభావాలను ఆకర్షించే ప్రయత్నం చేసి ఉండవచ్చు, ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో సమానమైన రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో. జగన్ యొక్క "నేను విన్నాను.. నేను ఉన్నాను" డైలాగ్ ప్రజల సమస్యలను ఆలకించడం, వారికి అండగా ఉండటం అనే సందేశాన్ని సూచిస్తుంది. కేటీఆర్ ఈ డైలాగ్‌ను ఉపయోగించడం ద్వారా తెలంగాణలో ప్రజలతో తన సాన్నిహిత్యాన్ని, వారి సమస్యల పట్ల తన నిబద్ధతను చాటి ఉండవచ్చు. అలాగే, ఈ డైలాగ్‌ను ఉపయోగించడం ద్వారా జగన్‌తో తన స్నేహాన్ని, రాజకీయ సహకారాన్ని హైలైట్ చేసే ప్రయత్నం కూడా కనిపిస్తుంది. కేటీఆర్ జగన్ డైలాగ్‌ను ఉపయోగించడం సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశమైంది. ఒక ఎక్స్ పోస్ట్‌లో, "జగన్ అన్న డైలాగ్ కేటీఆర్ గారు చెప్తే ఫైర్" అని పేర్కొన్న యూజర్, ఈ వ్యాఖ్యలు వైఎస్‌ఆర్‌సీపీ మద్దతుదారులను ఉత్తేజపరిచాయని తెలిపారు. ఈ డైలాగ్ వైరల్ కావడంతో, రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో కేటీఆర్ వ్యూహాత్మకంగా జగన్ ఇమేజ్‌ను ఉపయోగించుకున్నారనే చర్చ మొదలైంది. అయితే, ఈ వ్యాఖ్యలు కొంత వివాదాన్ని కూడా రేకెత్తించాయి. 2024లో ఒక నివేదిక ప్రకారం, కేటీఆర్, జగన్ ఇద్దరూ సోషల్ మీడియా ద్వారా రాజకీయ ప్రచారం చేయడంలో ఓడిపోయారని, వారి సోషల్ మీడియా వ్యూహాలు ఓట్లుగా మారలేదని విశ్లేషకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, కేటీఆర్ జగన్ డైలాగ్‌ను ఉపయోగించడం కొందరు సోషల్ మీడియా ఆధారిత రాజకీయ ఆకర్షణగా చూస్తున్నారు, మరికొందరు దీనిని రాజకీయ స్నేహానికి సంకేతంగా భావిస్తున్నారు. "నేను విన్నాను.. నేను ఉన్నాను" డైలాగ్ జగన్ రాజకీయ ఇమేజ్‌కు సినిమాటిక్ ఆకర్షణను జోడించింది. ఈ డైలాగ్ మొదట "యాత్ర" సినిమాలో వైఎస్ రాజశేఖర రెడ్డి పాత్రలో మమ్ముట్టి చెప్పగా, జగన్ తన పాదయాత్రలో దీనిని రాజకీయ నినాదంగా మార్చారు. ఈ డైలాగ్ 2022లో మహేష్ బాబు నటించిన "సర్కారు వారి పాట" సినిమాలో కూడా ఉపయోగించబడింది, దీనిపై వైఎస్‌ఆర్‌సీపీ మద్దతుదారులు హర్షం వ్యక్తం చేశారు. కేటీఆర్ ఈ డైలాగ్‌ను ఉపయోగించడం ద్వారా, జగన్ యొక్క రాజకీయ, సాంస్కృతిక ప్రభావాన్ని తెలంగాణ సందర్భంలో ఉపయోగించే ప్రయత్నం చేసినట్లు కనిపిస్తుంది. ఈ డైలాగ్ యొక్క సినిమాటిక్, రాజకీయ నేపథ్యం దానిని సోషల్ మీడియాలో వైరల్‌గా మార్చడానికి దోహదపడింది. ఇక ఇప్పుడు ఎవరినీ వదిలి పెట్టం.. విదేశాల్లో ఉన్నా పట్టుకొస్తా.. అంటూ కేటీఆర్ జగన్ డైలాగులు చెబుతున్నారు. ఇప్పుడు నేతలు చెబుతున్న డైలాగులన్నీ అధికారులను బెదిరించేందుకే. కేసీఆర్ సర్కారే దీనికి మొదట తెరతీసింది. ఏపీలో జగన్ కూడా అధికారులను రాజకీయాలకు వాడుకున్నారు. అధికారం కోల్పోగానే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, టీడీపీ అదే పనిచేస్తున్నాయి. దీంతో ఇప్పుడు ప్రతిపక్ష నేతలు గగ్గోలు పెడుతున్నారు. అధికారులను తమ దారికి తెచ్చుకునేందుకే ఇలాంటి డైలాగులు కొడుతున్నారు.

# గులాబీలో దెయ్యాలు మాయమైనట్టేనా


**హైదరాబాద్, జూన్5( వెలుతురు):**



బీఆర్ఎస్ పార్టీలో ఏం జరుగుతోంది. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంలో ఏం జరగబోతోంది. కవిత విషయంలో నెక్ట్స్ ఏంటి.. షోకాజ్ నోటీసులు ఇస్తారా.. ఇవ్వరా.., కవితపై చర్యలు తీసుకుంటారా లేదా.. ఇంతకీ కవిత కొత్త పార్టీ పెడుతుందా.. ఇలా ఎన్నో ప్రశ్నలు .. ఇన్నాళ్లు లక్షలాది మెదళ్లను కదిలిస్తూనే ఉన్నాయి. కానీ తాజాగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే..ఈ ప్రశ్నలకు సమాధానం మాత్రం దొరకదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. మే 2 వతేదిన బీఆర్ ఎస్ పార్టీ అధినేత, తన తండ్రి కేసీఆర్ కు ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత లేఖరాశారు. మైడియర్ డాడీ అంటూ మొదలుపెట్టి, మీరు అలా మాట్లాడటం బాగుంది, కానీ ఇలా కూడా మాట్లాడవలసింది. బిజెపితో దోస్తీ అనే అనుమానం రాకుండా విమర్శల డోస్ పెంచాల్సింది. అంటూ బిఆర్ఎస్ వరంగల్ రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రసంగంపై , పార్టీలో అనుమానాలు , కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయంపై లేఖలో వివరిస్తూ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు..మే 22వ తేది.. సరిగ్గా లేఖ రాసిన ఇరవైరోజుల తరువాత కవిత రాసిన లేఖ లీకైయ్యింది. మీడియా చేతికి కవిత తండ్రికి రాసిన సీక్రెట్ లేఖ చిక్కింది. ఇంకేముంది వరుస కథనాలతో మీడియా హోరెత్తించింది. పార్టీలో ఇన్నాళ్లు గుట్టుచప్పుడుకాకుండా ఉన్న లోపాలు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాయి. మే 23వ తేది.. అమెరికా పర్యటన తిరుగు ప్రయాణంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న కవిత మీడియాతో మాట్లాడారు. తాను రాసిన లేఖ లీక్ పై ప్రశ్నించిన మీడియా సైతం అవక్కాయ్యేలా సొంత పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. తన తండ్రి కేసీఆర్ దేవుడు అంటూ మొదలుపెట్టి, ఆయన చుట్టూ కొన్ని దెయ్యాలున్నాయి, పార్టీ నుండి కోవర్టులను బయటకు పంపాలి. తాను తన తండ్రికి రాసిన లేఖను లీక్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.మే 29వ తేది.. నేను జైలులో ఉన్నప్పుడు బిజెపిలో బిఆర్ ఎస్ విలీనం చేసేందుకు సిద్దమైయ్యారు. ఆ ప్రయత్నాన్ని నేనే అడ్డుకున్నానంటూ తెలంగాణ రాజకీయాల్లో గ్రానేడ్ పేల్చింది. నా జోలికొస్తే బాగోదు. నాపై విదేశాల నుండి బీఆర్ ఎస్ సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయిస్తున్నారంటూ మీడియా చిట్ చాట్ లో తీవ్ర పదజాలంతో సొంత పార్టీ నేతల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు కవిత. కేసీఆర్ కు నోటీసులు ఇస్తే స్పందించలేదు కానీ, మరో నేతకు నోటీసులు ఇస్తే నానా హంగామా చేస్తారా అంటూ నేరుగా అన్న కేటీఆర్, బావ హరీష్ రావులను టార్గెట్ చేశారు.ఇదే చివరిగా బీఆర్ ఎస్ పార్టీపై కవిత చేసిన విమర్శలు. నేరుగా మీడియా కెమెరాల ముందు ఓసారి, చిట్ చాట్ పేరుతో మరోసారి సొంత పార్టీలో పరిణామాలపై విరుచుకుపడిన కవిత, ఆ దెయ్యాల వల్లే పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని ధిక్కార స్వరంతో మాట్లాడిన కవిత. ఆ తరువాత మూడు సార్లు మీడియా సమావేశాల్లో మాట్లాడినా, ఎక్కడా పార్టీ ఊసే తేలేదు. దెయ్యాల విషయం తేల్చాలంటూ ప్రశ్నించలేదు. లేఖ లీకు వీరుల మాటెత్తలేదు. ఇదిలా ఉంటే గతంలో ఎన్నడూ లేనట్లుగా మే 31వ తేది తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం ప్రారంభించారు. కేసీఆర్ కు కాళేశ్వరంపై నోటీసులు ఇవ్వడం అంటే తెలంగాణకు నోటీసులు ఇవ్వడమేనంటూ, ఈనెల 4వ తేదిన మహాధర్నాకు పిలుపునిచ్చారు.ఇలా పార్టీపై తీవ్ర ధిక్కార స్వరంతో మే 23వ తేదిన మ్మొదలైన కవిత ఎపిసోడ్ కు కేవలం ఆరే ఆరు రోజుల్లో గతనెల 29వ తేదితో బ్రేక్ పడింది. ఈ బ్రేక్ తాత్కాలికమా లేక శాశ్వతమా అనేది క్లారిటీ లేదుకానీ ,ఒక్కటైతే స్పష్టమవుతోందనే వాదనలు వినిపిస్తున్నాయి. అంతన్నారింతన్నారే.. అన్నట్లుగా కవిత వ్యాఖ్యలతో బిఆర్ ఎస్ లో లీకు వీరులపై చర్యలు తీసుకుంటారు, లేదా కవితకు షోకాజ్ ఇస్తారు అనే ప్రచారం జరిగింది. వడ్డించేవాడు మనవాడైతే.. బంతిలో చివరిన కూర్చున్నా అన్నీ అందుతాయనే సామతే ఉండేనే ఉంది. అచ్చం ఆ సామెతను తలదన్నేలా ., కవిత ఎపిసోడ్ ముగిసిందనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. చిట్ చాట్ లో మాట్లడిన మాటలపై షోకాజ్ ఇవ్వడం సాధ్యం కాకపోవచ్చు. కానీ శంషాబాద్ ఎయిర్ పోర్టు సాక్షిగా మీడియా కెమెరాల ముందు కేసీఆర్ చుట్టూ దెయ్యాలు అంటూ పార్టీ పరువు పోయేలా మాట్లడారు కవిత. కేసీఆర్ ను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ అధినేత పార్టీ నడుపుతున్న తీరునే ప్రశ్నించారు. ఇలా పార్టీ లైన్ దాటినా మరి షోకాజ్ ఎందుకు ఇవ్వలేదనేవారు లేకపోలేదు. అదే మరో నేత బిఆర్ ఎస్ కవితలా విమర్శలు చేస్తే పార్టీ నుండి సాగనంపి వారం దాటేది అన్నవారు లేకపోలేదు. బిఆర్ ఎస్ పార్టీలో తన తండ్రి చుట్టూ దెయ్యాలున్నాయి అంటూ మొదలైన కవిత ఆగ్రహం, తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం ఏర్పాటుతో వేరు కుంపటి పెట్టడం, కేసీఆర్ కు జాగృతి రెండో కన్ను అనడం, జాగృతీ జిల్లా నేతలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో బీఆర్ ఎస్ కు దూరమైయ్యారు.తాజాగా మరో అడుగు ముందుకేసి బీఆర్ ఎస్ బాస్ నోటీసులకు నిరసనగా, బీఆర్ ఎస్ చేయాల్సిన నిరసనలు తాను బుజానకెత్తుకుని, జాగృతి ఆధ్వర్యంలో మహాధర్నాకు పిలుపునివ్వడం చూస్తుంటే, బీఆర్ ఎస్ లో కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలను జాగృతీ మంత్రంతో వదిలించినట్లయ్యిందనే విమర్శలొస్తున్నాయి. సొంత కుంపటి కోసం ఇంత రాద్దాంతం అవసరమా అనే వాదనలు విపిస్తున్నాయి.

# నోటరీ ప్రాపర్టీ కొన్నారో... అంతే సంగతులు

**హైదరాబాద్, జూన్5( వెలుతురు):**




హైదరాబాద్ నగరంలో నోటరీ స్థలాల కొనుగోళ్లు సర్వసాధారణం. అయితే అటువంటి స్థలాలకు నిర్మాణ అనుమతులు పొందడంలో కొనుగోలుదారులు తరచుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. నోటరీ స్థలాలకు పూర్తిస్థాయి చట్టబద్ధమైన యాజమాన్య హక్కులు ఉండవు. కేవలం నోటరీ పత్రం ద్వారా అమ్మకందారునికి, కొనుగోలుదారునికి మధ్య లావాదేవీని ధృవీకరించినట్లు మాత్రమే అవుతుంది. ఇది రిజిస్టర్డ్ డాక్యుమెంట్ మాదిరిగా పటిష్టమైన చట్టపరమైన ఆధారం కాదు. కాబట్టి వీటి భవన నిర్మాణ అనుమతులు, లేఅవుట్ అనుమతులు వంటివి మంజూరు చేయడానికి నిరాకరిస్తాయి. తాజాగా నోటరీ స్థలాల నిర్మాణ అనుమతలుపై హైదరాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులు కీలక ప్రకటన చేశారు. హైదరాబాద్ నగరంలో నోటరీ పత్రాలతో కొనుగోలు చేసిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలకు ఎదురవుతున్న సమస్యలపై ప్రధాన కార్యాలయంలో జరిగిన పాలకమండలి సమావేశంలో వాడివేడిగా చర్చ జరిగింది. ఈ వివాదం ఒక ఆత్మహత్య కేసుతో ముడిపడి ఉండటంతో సభలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బోరబండ కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్ ఫిర్యాదుతో టౌన్‌ప్లానింగ్ అధికారులు బీఆర్‌ఎస్ కార్యకర్త సర్దార్ సింగ్ ఇంటిని ఏకపక్షంగా సీజ్ చేశారని, దాంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నారని బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు సభలో చర్చ ప్రారంభించారు. ఈ ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేశారని, బాబా ఫసీయుద్దీన్ పాత్ర ఉందా? లేదా అనే విషయం విచారణలో వెలుగు చూస్తుందని వారు పేర్కొన్నారు. నోటరీ స్థలాలకు నిర్మాణ అనుమతులు ఇవ్వకపోవడంపై సభలో ప్రశ్నించినప్పుడు.. నగర ముఖ్య ప్రణాళికాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జీహెచ్‌ఎంసీ చట్టం ప్రకారం రిజిస్టర్డ్ సేల్ డీడ్ ఉన్న స్థలాలకు మాత్రమే నిర్మాణ అనుమతులు మంజూరు చేయగలమన్నారు. నోటరీ స్థలాలకు అనుమతులు ఇవ్వలేమని స్పష్టం చేశారు. ఈ వివరణపై మేయర్ విజయలక్ష్మితోపాటు పలువురు కార్పొరేటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు అనుమతిచ్చే అధికారం లేనప్పుడు పేదల ఇళ్లను కూల్చే అధికారం కూడా లేదని మేయర్ విజయలక్ష్మి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇది అధికారుల తీరుపై ప్రజలు, ప్రజాప్రతినిధుల్లో ఉన్న అసంతృప్తిని స్పష్టం చేసింది. హైదరాబాద్‌లో వేలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు తక్కువ ధరలకు లభిస్తున్నాయని నోటరీ స్థలాలను కొనుగోలు చేస్తుంటారు. అయితే, వీటిని చట్టబద్ధం చేయకపోవడం, నిర్మాణ అనుమతులు లభించకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ వంటి పథకాలు ప్రవేశపెట్టినా అవి పూర్తిగా సమస్యను పరిష్కరించలేకపోయాయి. ఈ అంశంపై భవిష్యత్తులో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

https://epaper.velthuru.com


వెలుతురు

cinema

# రొటీన్ గ్యాంగ్‌స్టర్ మూవీ థగ్‌లైఫ్

## మణిరత్నం లెవల్‌ను అందుకోలేక పోయిన కథ

కమల్ హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన నాయకన్ సినిమా దాదాపు 38 ఏళ్ల క్రితం విడుదలై సూపర్ హిట్ అయింది. ఇప్పుడు వీరిద్దరూ కలిసి థగ్ లైఫ్ అనే సినిమాను రూపొందించారు. త్రిష, అభిరామి హీరోయిన్‌లుగా, శింబు, జోజూ జార్జ్ వంటి వారు ఇతర కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాను స్వయంగా కమల్ హాసన్ తన రాజ్‌కమల్ ఫిల్మ్స్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. తెలుగులో ఈ సినిమాను నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి విడుదల చేశారు. నాయకన్ కంటే ఇది ఉత్తమ సినిమా అని కమల్ హాసన్ పేర్కొనడంతో అందరి దృష్టి ఈ సినిమాపై పడింది. తన అన్న మాణిక్యం (నాజర్)తో కలిసి రంగరాయ శక్తి రాజు (కమల్ హాసన్) ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్‌గా ఒక గ్యాంగ్‌ను నడుపుతూ ఉంటాడు. సదానంద్ (మహేష్ మంజ్రేకర్) గ్యాంగ్‌తో గ్యాంగ్ వార్ నడుస్తూ ఉంటుంది. ఇలాంటి ఒక సందర్భంలో సదానంద్, శక్తి రాజు గ్యాంగ్‌ను పట్టించే ప్రయత్నం చేస్తాడు. అయితే, శక్తి రాజు ఒక చిన్నారిని (శింబు) కవచంగా ఉపయోగించి తప్పించుకుంటాడు. ఆ రోజు నుంచి ఆ చిన్నారి అమర్‌ను సొంత కొడుకులా పెంచుతాడు. అయితే, ఒకసారి జరిగిన దాడిలో శక్తి రాజు అమర్‌పై అనుమానం వ్యక్తం చేస్తాడు. అదే సమయంలో, తన తండ్రిని చంపింది శక్తి రాజేనని తెలుసుకున్న అమర్, శక్తి రాజును ఒక లోయలోకి తోసేస్తాడు. చనిపోయాడు అనుకుని తిరిగి వచ్చి అతని సామ్రాజ్యం అంతటినీ తన కంట్రోల్లోకి తెచ్చుకుంటాడు. రెండేళ్ల తర్వాత తిరిగి వచ్చిన శక్తి రాజు మళ్ళీ తిరిగి తన సామ్రాజ్యాన్ని దక్కించుకున్నాడా? తన భార్య లక్ష్మి (అభిరామి), కూతురు మంగా? ఏమయ్యారు? చిన్నప్పుడే తప్పిపోయిన అమర్, చంద్ర మళ్లీ కలిసారా? చివరికి ఏం జరిగింది? అనేది బిగ్ స్క్రీన్ కథ. నిజానికి ఇలాంటి కథలు మనం గతంలో ఎన్నో సినిమాలలో చూశాం. ఇందులో కూడా అలాంటి గ్యాంగ్‌స్టర్ డ్రామాతోనే కథను నడిపించే ప్రయత్నం చేశాడు దర్శకుడు మణిరత్నం. ఒక గ్యాంగ్‌స్టర్, ఒక చిన్న కుర్రాడి కారణంగా ప్రాణాలు కాపాడుకుని, అతన్ని తనతో పాటు పెంచుకుంటూ ఉంటాడు. కొన్నాళ్లకు చాకులా తయారైన ఆ కుర్రాడు, గ్యాంగ్‌స్టర్ మీద తిరగబడతాడు. చివరికి వారిద్దరిలో ఎవరు మిగిలారు అనే లైన్‌తో ఇప్పటికే మనం ఎన్నో సినిమాలు చూశాం. ఈ సినిమాను కూడా దాదాపు అదే లైన్‌తో రాసుకున్నాడు మణిరత్నం. దానికి కాస్త ఫ్యామిలీ ఎమోషన్స్ టచ్ ఇచ్చే ప్రయత్నం చేశాడు. నిజానికి ఈ ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా గ్యాంగ్‌స్టర్ డ్రామాలో సరిగ్గా మిక్స్ అవ్వకపోవడంతో, ఇది ఒక సంపూర్ణమైన మణిరత్నం సినిమా ఫీలింగ్ కలగదు. ప్రేక్షకులందరూ చాలా హైప్‌తో సినిమా థియేటర్‌కు వస్తే, అది ప్రేక్షకులను పూర్తిగా కనెక్ట్ చేయలేకపోయింది. నిజానికి కమల్ హాసన్ లాంటి హీరోలు ఇలాంటి కథలు ఒప్పుకోవడం కాస్త ఇబ్బందికర అంశం. ఎందుకంటే, ఒకపక్క ఫ్యామిలీ మ్యాన్‌గా ఉంటూనే, మరోపక్క ఒక అఫైర్ నడుపుతూ ప్రేమాయణం సాగించేలాంటి పాత్రలో కమల్ హాసన్ కనిపించాడు. తెలుగులో వచ్చిన ఎన్నో గ్యాంగ్ స్టార్ డ్రామా సినిమాలు దాదాపు ఇదే లైన్లో సాగుతూ ఉంటాయి. కొత్తదనం ఆశించి ఈ సినిమాకి వెళితే మాత్రం ప్రేక్షకుడు నిరాశ చెందక తప్పదు. నటనలో ఆయన లోకనాయకుడనే మాటకు నిజమైన నిదర్శనంగా ఈ సినిమా నిలుస్తుంది. త్రిష స్క్రీన్ మీద కనిపించిన ప్రతిసారీ చూపు తిప్పుకోకుండా చేసింది. అభిరామి నటన ఎమోషనల్‌గా బాగా వర్కౌట్ అయింది. ఇక జోజూ జార్జ్, నాజర్ సహా మిగతా పాత్రధారులు అందరూ తమ పాత్రల పరిధి మేరకు నటించారు.








## హరిహర వీర మల్లు మరోమారు వాయిదా?

### విజువల్ ఎఫెక్ట్ పనులు అసంపూర్తితో నిర్ణయం

ఈ నెల 12న రావాల్సిన 'హరిహర వీర మల్లు' వాయిదా పడినట్టే కనిపిస్తోంది! విజువల్ ఎఫెక్ట్స్ పనులు పూర్తి కాకపోవడంతో మరోమారు సినిమాని వాయిదా వేయాలని నిర్ణయించారు. కొత్త తేదీ ఖరారుపై ప్రస్తుతం చిత్రబృందం కసరత్తులు చేస్తోంది. వచ్చే నెలలో సినిమాని విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. తేదీపై స్పష్టత వచ్చిన వెంటనే చిత్రబృందం అధికారికంగా ప్రకటించనుంది. ఐదేళ్ల కిందట మొదలైన ఈ సినిమా, సుదీర్ఘకాలం సెట్స్‌పైనే ఉంది. ఇటీవలే చిత్రీకరణ పూర్తయింది. 12న విడుదల చేయాలని నిర్ణయించిన చిత్రబృందం, ఆ మేరకు ప్రచార కార్యక్రమాల్ని నిర్వహించింది. అయితే . పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటించిన చిత్రమిది. నిధి అగర్వాల్ కథానాయిక. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకులు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు. ఎ.ఎమ్.రత్నం సమర్పకులు. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. ఈ చిత్రానికి కీరవాణి స్వరకర్త. పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'ఓజీ' చిత్రీకరణ వడివడిగా సాగుతోంది. ఇటీవలే ముంబయి షెడ్యూల్‌ని పూర్తి చేసుకున్న ఈ చిత్రం గురువారం నుంచి విజయవాడలో చిత్రీకరణ చేసుకోనుంది. ఈ షెడ్యూల్‌తోనే సినిమా పూర్తి కానున్నట్టు సమాచారం. సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని డి.వి.వి.దానయ్య నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టు ఇటీవలే నిర్మాత అధికారికంగా ప్రకటించారు.



## అనుష్కను చూస్తూ కిందపడ్డ వాహనదారులు

### వేదం పోస్టర్‌పై నెట్టింట వైరల్

టాలీవుడ్ గోల్డెన్ లెగ్ అనుష్క గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. మామూలుగా ఒక హీరోయిన్ కెరీర్ మహా అయితే పదేళ్లు ఉంటుంది. గట్టిగా నిలుపుకుంటే మరో 5 ఏళ్లు వేసుకున్న 15 ఏళ్లు. కానీ.. అనుష్క మాత్రం దాదాపు రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో ఉంది. ఉండటమే కాదు.. ఇప్పటికీ అంతే క్రేజ్.సరిగ్గా 2005లో 'సూపర్' సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ- ఇచ్చి.. ఫస్ట్ సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత మళ్లీ అనుష్క వెనక్కి తిరిగి చూసుకోలేదు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో హిట్ల మీద హిట్లు- కొడుతూ తిరుగులేని క్రేజ్ సంపాదించుకుంది. అయితే కెరీర్ పీక్స్‌లో ఉండగా పాత్రల విషయంలో హీరోయిన్ లు చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ అనుష్క తన కెరీర్‌లో కొన్ని రిస్కీ పాత్రలు కూడా చేసింది. అందులో ఆమె 'వేదం' చిత్రంలో చేసిన వేశ్య పాత్ర ఒకటి. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కించిన ఈ సినిమా రిలీజ్ అయి 15 ఏళ్లు పూర్తి చేసుకుంది. దీంతో రీసెంట్ ఈ మూవీ రిలీజ్ టైం లో జరిగిన సంఘటన ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే వేదం సినిమా ప్రమోషన్ కోసం అనుష్క పసుపు చీర కట్టుకొని వెనక్కి తిరిగి చూస్తున్న స్టిల్స్ తెగ వాడేశారు. పలు చోట్ల హోర్డింగ్ కూడా పెట్టారు. అయితే పంజాగుట్ట సర్కిల్ లో కూడా అనుష్క వెనక్కి తిరిగి చూస్తున్న ఫొటోని చాలా పెద్దగా పెట్టారట. అయితే అనుష్కని చూస్తూ వాహనదారులు యాక్సిడెంట్ల బారిన పడడం అప్పట్లో చర్చనీయాంశం అయింది. దాదాపు 40 మైనర్ యాక్సిడెంట్స్ జరగడంతో పోలీసులు ఏఃఈ అధికారులతో కలిసి అనుష్క హోర్డింగ్ ని తొలగించారట. ప్రజంట్ ఈ న్యూస్ తెగ వైరల్ అవుతుంది.

## లోకేశ్ కనగరాజ్‌తో అమిర్ చిత్రం

### ధృవీకరించిన బాలీవుడ్ స్టార్

బాలీవుడ్ స్టార్ హీరో అమిర్ ఖాన్ ప్రస్తుతం ఆయన చిత్రం 'సితారే జమీన్ పర్' ప్రమోషన్స్‌ల్లో బిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా తాజాగా అమిర్ ప్రెస్ మీట్‌ల్లో పాల్గొని పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన తదుపరి చిత్రాల గురించి కూడా మాట్లాడారు.. ఓ విలేకరి 'పీకే 2' గురించి ప్రశ్నించగా.. 'అది కేవలం ప్రచారం మాత్రమే. ఆ ప్రాజెక్టు గురించి నాకు ఎలాంటి సమాచారం లేదు. 'దాదా సాహెబ్ ఫాల్కే' పై సినిమా చేయడానికి సన్నద్ధమవుతున్నాం. తప్పకుండా సినిమా చేస్తాం. రాజ్ కుమార్ హిరాణీ, నేను ఆ పనిలోనే ఉన్నాం. 'మహాభారతం' పై సినిమా చేయాలని నా 25 ఏళ్ళ కళ. అది కేవలం సినిమా మాత్రమే కాదు. దానిని ఒక యజ్ఞంలా ఎంతో క్రమశిక్షణతో చేయాలి. అందుకు అనుగుణంగా సన్నాహాలు జరుగుతున్నాయి. నా కల నెరవేరుతుందో, లేదో తెలియదు. చూడాలి' అని తెలిపారు. లోకేష్ కనగరాజ్ తో మూవీ గురించి అడగగా..అవును నిజమే.. మేమిద్దరం ఓ సినిమా చేస్తున్నాం. ప్రస్తుతం దాని పనుల్లోనే బిజీగా ఉన్నాం. సూపర్ హీరో జానర్లో ఈ కథ ఉంటుంది. భారీ స్థాయిలో యాక్షన్ మూవీగా రాబోతుంది. వచ్చే ఏడాది జూన్ తర్వాత దీనిని పట్టాలెక్కించాలనుకుంటున్నాం. ప్రస్తుతానికి ఈ ప్రాజెక్ట్ గురించి ఇంతకు మించి ఏమీ చెప్పలేను. రెండేళ్ల తర్వాత దీని గురించి చర్చించుకుందాం' అని అమిర్ కుండబద్దలు కొట్టాడు. ఆమిర్ ఖాన్, కోలీవుడ్ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కలిసి ఒక సినిమా చేయబోతున్నట్లు- గత ఏడాది నుంచి వార్తలు వైరలవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ- ఇచ్చాడు మిస్టర్ ఫర్‌ఫెక్ట్. భవిష్యత్‌లో లోకేష్‌తో సినిమా ఉండబోతుందని కన్ఫర్మ్ చేశాడు. ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమిర్.. లోకేష్ కనగరాజ్‌తో కలిసి ఒక సూపర్ హీరో సినిమా చేయబోతున్నట్లు- అధికారికంగా



ధృవీకరించారు. ఇది ఒక భారీ యాక్షన్ సినిమా అని, 2026లో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని వెల్లడించారు. 'సితారే జమీన్ పర్' సినిమా విడుదలైన తర్వాత లోకేష్ కనగరాజ్ సినిమానే తన తొలి ప్రాజెక్ట్ అని ఆమిర్ ఖాన్ క్లారిటీ ఇచ్చాడు. ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## రామోజీ ఫిలిం సిటీలో అగ్రతారల సందడి

### ఎన్టీఆర్, ప్రభాస్ మూవీల చిత్రీకరణ

రామోజీ ఫిల్మ్ సిటీలో సినిమాల చిత్రీకరణ హంగామా మళ్లీ మొదలయ్యింది. ప్రస్తుతం ప్రభాస్, ఎన్టీఆర్‌లు ఆర్‌ఎఫ్‌సీలో షూటింగ్‌లతో బిజీబిజీగా గడుపుతున్నారు. భారీ అంచనాలున్న పాన్ ఇండియా ప్రాజెక్టుల్లో ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ చిత్రం ముందు వరుసలో ఉంటుంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇటీవలే ఈ సినిమా చిత్రీకరణ అధికారికంగా మొదలైంది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో భాగంగానే ఎన్టీఆర్‌తో పాటు- 2000 మంది జూనియర్ ఆర్టిస్ట్‌లతో ఈ చిత్రానికి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. పీరియాడిక్ మాస్ యాక్షన్ కథతో రూపొందుతున్న ఈ సినిమాకి 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉంది. ఇందులో ఎన్టీఆర్ సరసన రుక్మిణీ వసంత్ నటిస్తున్నట్లు- సమాచారం. కల్యాణ్‌రామ్ నందమూరి, నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 జూన్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'సలార్', 'కల్కి2898ఏడీ' చిత్రాలతో వరుస విజయాలందుకొని జోరు మీదున్నారు అగ్రకథానాయకుడు ప్రభాస్. ప్రస్తుతం ఆయన తన తదుపరి సినిమాల చిత్రీకరణల్ని పరుగులు పెట్టిస్తున్నారు. ప్రభాస్ ప్రధాన పాత్రలో హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఫౌజీ' (వర్కింగ్ -టైటిల్). 1940ల కాలం నాటి కథతో వార్ డ్రామాగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రంతోనే ఇమాన్వి కథానాయికగా పరిచయం అవుతోంది. తాజాగా ఈ సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాలను ఆర్‌ఎఫ్‌సీలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభాస్‌పై టింబర్ డిపో నేపథ్యంలో సాగే సన్నివేశాలను తీర్చిదిద్దుతున్నారు. చారిత్రక అంశాలతో ముడిపడిన ఈ సినిమాలో మిథున్ చక్రవర్తి, జయసుధ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# ఆదర్శంగా తెలంగాణ అభివృద్ధి

● రైతులకు అండగా రేవంత్ సర్కార్



**కామారెడ్డి,జూన్5( వెలుతురు):**
ముఖ్యమంత్రి రేంవత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వం సలహాదారు, మాజీమంత్రి షబ్బీర్ అలీ అన్నారు. తెలంగాన అభివృద్ధి ఇప్పుడు దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు దేశానికి ఆదర్శమని, ఇతర రాష్ట్రాల వారు తెలంగాణను ఆధ్యయనం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో అందిస్తున్న పథకాలు, ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఎందుకు లేవో సమాధానం చెప్పాలన్నారు. గాలి మాటలు చెప్పే వారికి గట్టి సమాధానం ఇవ్వాలని అన్నారు. ప్రజలు ఆలోచించి.. మంచి పనిచేసే వారికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో నీటి, కరెంట్ కొరత లేదని స్పష్టం చేశారు. రైతు లేనిదే రాజ్యం లేదని, రైతు పంట పండిస్తేనే కడుపునిండా తిని బతుకుతామని, అలాంటి రైతును కాపాడుకోవాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పమని షబ్బీర్ అలీ అన్నారు. సాగునీరు, ఉచిత కరెంటు, పంట పెట్టుబడి సాయం, ధాన్యం కొనుగోలు కేంద్రాలతో మద్దతు ధర అందిస్తున్నది తెలంగాణ ప్రభుత్వమని, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక సీఎం రేవంత్ వివరించారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారని రైతులను బతికించాలనే ఉద్దేశంతో పూర్తిస్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకున్నారని కొనియాడారు.

# పర్యావరణహితంగా హైదరాబాద్

● ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యం



**హైదరాబాద్,జూన్5( వెలుతురు):**
హైదరాబాద్ నగరం విశ్వనగరంగా మారాలన్న తపనతో సిఎంరేవంత్ అనేక చర్యలు తీసుకుంటున్నారని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మూసీ సుందరీకరణ ఇందులో భాగమేనని అన్నారు. హైదరాబాద్ ఖ్యాతిని పెంచడంతో పాటు, అందమైన నగరంగా తీర్చిదిద్దడం కూడా తమ లక్ష్యంగా ఉందని అన్నారు. ప్రపంచపర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ, నగర పరిశుభ్రతకు ప్రజలుకూడా తోడ్పాటును ఇవ్వాలన్నారు. మననగరాన్ని మనమే మంచిచేసుకోవాలన్న లక్ష్యం రావాలన్నారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏమీ చేయలేమని అన్నారు. ప్రజలు ఇది తమ నగరం అని గుర్తించి ముందుకు సాగాలన్నారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందడానికి జరగాల్సిన పని చాలా ఉంది. సాగునీరు, తాగునీరు, అటవీ సంపద, పట్టణాభివృద్ధి, పరిశ్రమల్లో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దేశంలోనే హైదరాబాద్ ఉత్తమ నగరంగా ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇతర నగరాలతో పోల్చితే హైదరాబాద్ బాగానే ఉంది. ప్రపంచంతో పోల్చితే విశ్వనగరం కావాలంటే అనేక చర్యు తీసుకోవాల్సి ఉందన్నారు. నగరంలో పచ్చదనం కోసం చెట్లను నాటి కాపాడాలని అన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: పవన్



**అమరావతి,జూన్5( వెలుతురు):**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పర్యావరణ దినోత్సవం సందర్భంగా డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్టుపెట్టారు. భవిష్యత్ తరాలకి అందించాల్సిన గొప్ప బహుమతి శుభ్రమైన పర్యావరణం.. చెట్లు నాటి పచ్చదనాన్ని పెంచుదాం.. నీటి కాలుష్యాన్ని నివారిద్దాం నీటి వనరులను కాపాడుకుందాం.. వన్యప్రాణులను రక్షించుకుందాం.. జీవవైవిధ్యాన్ని పరిరక్షిద్దాం.. పర్యావరణాన్ని ప్రేమిద్దాం.. భవిష్యత్ తరాల భద్రతకై కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు.. ఇక, సుసంపన్నమైన ప్రకృతిని మన పిల్లలకు బహుమతిగా ఇద్దాం.. ఇది మన భూమి.. ఇది మన బాధ్యత అని తన ట్వీట్‌లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు..

# కొండగట్టు వద్ద రోడ్డు ప్రమాదం

● కారును ఢీకొన్న డిసిఎం..చిన్నారి మృతి

● వరుడికి గాయాలతో ఆగిన పెళ్లి

**జగిత్యాల, జూన్5( వెలుతురు):**
జగిత్యాల జిల్లా కొండగట్టు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం రాత్రి పెళ్లి బృందంతో వెళ్తున్న కారు డిసిఎం ఢీకొట్టడంతో ఓ చిన్నారి మృతి చెందగా ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. వరుడు తీవ్రంగా గాయపడడంతో పెళ్లి ఆగిపోయింది. క్షతగాత్రులను జగిత్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పెళ్లి బృందం నాందేడ్ నుంచి హుజూరాబాద్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మూడునెలల చిన్నారి మరణించగా, వరుడు తీవ్రంగా గాయపడ్డాడు. నాందేడ్‌కు చెందిన పెండ్లి బృందం హుజూరాబాద్‌కు కారులో వెళ్తున్నది. అందులో వరుడితోపాటు మరికొందరు ఉన్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం 4 గంటల సమయంలో కొండగట్టు పంచముఖ ఆంజనేయ స్వామి రోడ్డు సమీపంలో ఓ మామిడికాయల లోడుతో వెళ్తున్న డీసీఎం.. కారును ఢీకొట్టింది. ప్రమాదం ధాటికి కారు ముందు భాగంగా నుజ్జునుజ్జు అయింది. దీంతో అందులో ఉన్న పెండ్లికొడుకుతోసహా ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మూడు నెలల బాలుడు రుద్ర అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. ప్రమాదం నేపథ్యంలో వివాహం నిలిచిపోయింది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సామాన్యుల ప్రాణాలకు విలువ లేదా

● సామాన్యుడి ప్రాణం చాయ్‌కంటే చౌక

● వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా పోస్ట్‌తో సర్వత్రా చర్చ

**న్యూఢిల్లీ, జూన్5( వెలుతురు):**
మనదేశంలో సామాన్యుల ప్రాణాలకు విలువ లేకుండా పోయిందని ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా ఆందళన వ్యక్తం చేశారు.ఆర్సీబీ విజయోత్సవాల వేళ సంభవించిన తొక్కిసలాట ఘటన పెను విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదానికి కర్ణాటక ప్రభుత్వం వైఫల్యమే కారణమంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలపై ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా చేసిన పోస్ట్ చర్చనీయాంశమైంది. గతంలో జరిగిన పలు తొక్కిసలాట ఘటనలను ప్రస్తావిస్తూ.. సామాన్యుడి ప్రాణాలకు విలువ లేదా అని ఆయన ప్రశ్నించారు. దిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట.. కుంభమేళాలో తొక్కిసలాట.. బెంగళూరులో తొక్కిసలాట.. ఈ ఘటనలో డజన్లకొద్దీ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. కానీ, ఇంతవరకూ ఎవరూ బాధ్యత తీసుకోలేదు. రాజీనామాలు చేయలేదు. పాఠాలు నేర్చుకోలేదు. మన దేశంలో సామాన్యుడి ప్రాణాలు





అమూల్యమైనవి కావా? అంత విలువ లేదా? వారి ప్రాణం విలువ కప్ చాయ్ కంటే చౌకగా మారింది. ఇలాంటి ఘటనల తర్వాత అంతా యథావిధిగానే ఉంటోంది. ఏమీ మారట్లేదని గోయెంకా తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. హృదయం ముక్కలైన ఎమోజీని జత చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట చర్చకు దారితీసింది. దీనిపై పలువురు నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. ఇది చాలా దురదృష్టకర ఘటన. నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలి. అయితే, అంతకంటే ముందు సామాన్యులు కూడా బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కొందరు రాసుకొచ్చారు. సామాన్యుల భద్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని మరికొందరు అభిప్రాయపడ్డారు. బెంగళూరు తొక్కిసలాటలో మొత్తం 11 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత బెంగళూరు జట్టు ఐపీఎల్ కప్‌ను సొంతం చేసుకోవడంతో చిన్నస్వామి స్టేడియానికి అభిమానులు పో-టె-త్తారు. అంచనాకు మించి జనం రావడంతో వారిని నియంత్రించడం పోలీసుల వల్ల కాలేదు. అదే సమయంలో వర్షం కురవడంతో తొక్కిసలాట మొదలై పలువురు మృత్యువాత పడినట్లు పోలీసులు తెలిపారు.

# తొక్కిసలాటల్లో 189 మంది మృతి



**హైదరాబాద్, జూన్5( వెలుతురు):**
దేశంలో గత ఏడాది కాలంలో పలు తొక్కిసలాట ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ విషాధ ఘటనల్లో ఇప్పటివరకు 182 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొన్ని వందల మంది గాయాలపాలయ్యారు. ఈ నేపథ్యంలోనే తాజాగా చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో ఇప్పటిదాకా 11 మంది మృతి చెందారు. గతేడాది ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా సందర్భంగా న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన దగ్గరి నుంచి తాజా ఘటన వరకు ఏమేం ఘటనలు జరిగాయో ఈ స్టోరీలో తెలుసుకుందాం. ఐపీఎల్ విజేతగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిలవాలని దేశవ్యాప్తంగా 18 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కోట్లాది మంది ఫ్యాన్స్ ఆశలు నెరవేరుస్తూ.. మంగళవారం ఆర్సీబీ పంజాబ్‌పై జయభేరి మోగించి.. కప్‌ను ముద్దాడింది. ఈ నేపథ్యంలోనే ఆర్సీబీ జట్టుకు బెంగళూరులో ఘన సన్మానం చేశారు. అయితే ఆర్సీబీ విక్టరీ పరేడ్ సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ ఘటనలో ఏకంగా 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 33 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే దేశంలో గత ఏడాది కాలంగా జరిగిన 6 తొక్కిసలాట ఘటనల్లో 182 మంది మృతి చెందారు. మరికొన్ని వందల మంది గాయాల పాలయ్యారు. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో 18 మంది, మహా కుంభమేళాలో 30 మంది, గోవా ఆలయంలో ఆరుగురు, తిరుపతిలో ఆరుగురు, హైదరాబాద్ సంధ్యా థియేటర్ వద్ద ఒకరు, హత్రాస్ సత్సంగ్ 121 మంది ప్రాణాలు కోల్పోయారు.

### న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట





ఈ ఏడాది ఫిబ్రవరి 15వ తేదీన దేశ రాజధానిలోని న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది దుర్మరణం పాలయ్యారు. వీరిలో 11 మంది మహిళలు, ఐదుగురు పిల్లలు ఉన్నారు. ఈ ఏడాది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహాకుంభమేళాకు వెళ్లేందుకు రైళ్ల కోసం వేచి ఉన్న ప్రయాణికులు.. ఒక్కసారిగా గందరగోళానికి గురై పరుగులు తీయడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. స్టేషన్‌లోని 14, 15 ప్లాట్‌ఫారాలను కలిపే ఫుట్‌ఓవర్ బ్రిడ్జిపై కొంతమంది ప్రయాణికులు జారిపడటంతో ఈ విషాదం జరిగింది. రైలు బయలుదేరడంలో ఆలస్యం, ప్రతి గంటకు 1500 జనరల్ టికెట్ల విక్రయించడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అంతేకాకుండా రైలు ప్లాట్‌ఫారాలు మారినట్లు తప్పుడు ప్రకటనలు రావడం ప్రయాణికుల్లో గందరగోళం సృష్టించడంతో.. అది ఈ తొక్కిసలాటకు దారితీసినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు.

### ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా తొక్కిసలాట



144 ఏళ్లకోసారి జరిగే మహా కుంభమేళా సందర్భంగా ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో కనీసం 30 మంది మరణించగా.. 60 మంది గాయపడ్డారు. జనవరి 29వ తేదీన మౌని అమావాస్య సందర్భంగా అమృత్ స్నానం చేసేందుకు కోట్లాది సంఖ్యలో భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది.

### గోవా ఆలయంలో తొక్కిసలాట



ఉత్తర గోవాలోని షిర్‌గావ్‌లో జరిగిన వార్షిక లైరై దేవి జాతర (ఊరేగింపు)లో తొక్కిసలాట జరగడంతో కనీసం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. రాజధాని పనాజి నుంచి సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ దేవి లైరై ఆలయం వద్ద ఈ వార్షిక ఉత్సవం నిర్వహించగా.. దాన్ని చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అధిక రద్దీ, సరిపడా భద్రతా బలగాలు లేకపోవడం గందరగోళానికి దారితీసి తొక్కిసలాటకు కారణమైందని వార్తలు వెలువడ్డాయి.

### తిరుపతి తొక్కిసలాట



ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల టోకెన్ల పంపిణీ సందర్భంగా తొక్కిసలాట జరిగి ఆరుగురు ప్రాణాలు విడిచారు. ఈ ఏడాది జనవరి 8వ తేదీన తిరుపతిలోని విష్ణు నివాసం వద్ద వైకుంఠ ద్వార సర్వదర్శనం, భక్తుల కోసం ప్రత్యేక దర్శనం, టోకెన్ల పంపిణీ సందర్భంగా ఈ సంఘటన చోటు చేసుకుంది. 10 రోజుల పండుగ కోసం దర్శనం టోకెన్లను జనవరి 9వ తేదీన ఉదయం 5 గంటల నుంచి పంపిణీ చేయాల్సి ఉండగా.. అర్ధరాత్రి నుంచే కౌంటర్ల వద్ద వేలాది మంది భక్తులు చేరుకున్నారు. దీంతో టికెట్ కౌంటర్ల వద్ద తీవ్ర గందరగోళం చెలరేగడంతో తొక్కిసలాట చోటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. క్యూ లైన్లలో ఉన్న ఒక మహిళకు ఆరోగ్యం బాగోలేదని సహాయం చేయడానికి గేటు తెరవగా.. భక్తుల గుంపు మొత్తం ఒకేసారి ముందుకు దూసుకురావడంతో గందరగోళం చెలరేగినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.

### సంధ్యా థియేటర్ తొక్కిసలాట

గతేడాది డిసెంబర్ 4వ తేదీన హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో ఉన్న సంధ్యా థియేటర్‌లో పుష్ప 2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకుంది. హీరో అల్లు



అర్జున్‌ను చూసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు థియేటర్ వద్ద గుమిగూడటంతో మెయిన్ గేటు విరిగిపోయింది. ప్రేక్షకులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ఈ ఘటనలో 35 ఏళ్ల మహిళ ప్రాణాలు కోల్పోగా.. ఆమె 9 ఏళ్ల కొడుకు తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం అతడ్ని సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించగా.. ఇటీవలె డాక్టర్లు డిశ్చార్జ్ చేశారు.

### హత్రాస్ సత్సంగ్ తొక్కిసలాట



గతేడాది జూలైలో ఉత్తర్‌ప్రదేశ్‌లోని హత్రాస్‌లో ఉన్న భోలే బాబా అని పిలువబడే నారాయణ్ సాకర్ హరి సత్సంగ్‌లో జరిగిన తొక్కిసలాట పైన చెప్పిన అన్ని ఘటనల కంటే చాలా పెద్దది. ఈ సత్సంగ్‌లో భారీగా భక్తులు గుమిగూడినపుడు తీవ్ర గందరగోళం చెలరేగింది. దీంతో తొక్కిసలాట జరగ్గా.. అక్కడ 121 మంది మరణించారు. సత్సంగ్ నిర్వాహకులు 80 వేల మంది భక్తులు వస్తారని అంచనా వేయగా.. అంచనాలకు మించి ఏకంగా 2.5 లక్షల మందికి పైగా హాజరయ్యారు.

### సింహాచలంతొక్కిసలాట



విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో అపశ్రుతి జరిగింది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఏడుగురు మృతిచెందగా, ఒకరు గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. తెల్లవారుజామున సింహాచలంలో 3:30 గంటలకు ఉరుములు, మెరుపులు, భారీ ఈదురుగాలులతో కురిసిన వర్షం కురిసింది.దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ కౌంటర్ వద్ద ఇటీవల నిర్మించిన గోడ కుప్పకూలడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మరోవైపు భారీ ఈదురుగాలుల ధాటికి రేకులు, ఐరన్ పైపులు పడడంతో గోడ కూలిపోయింది. మహిళ ఆర్తనాదాలతో ఆలయ సిబ్బంది ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించారు.

# సిరాజ్ నెట్ వర్క్‌పై ఫోకస్

**హైదరాబాద్, జూన్5( వెలుతురు):**
విజయనగరం బాంబు పేలళ్ల కుట్ర కేసులో మరికొన్ని పేర్లు బయటకు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ కౌంటర్ ఇంటలిజెన్స్ తో పాటు ఎన్ఐఏ అధికారుల విచారణలో మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూశాయి. విజయనగరంతో పాటు హైదరాబాద్, వరంగల్, బెంగళూరు, ఢిల్లీ వంటి నగరాల్లో బాంబ్ బ్లాస్ట్ లు చేయడానికి ప్లాన్ వేసిన సిరాజ్ గ్యాంగ్ కు పేలుడు పదార్థాల కొనుగోలుకు సంబంధించిన నిధులు ఇమ్రాన్ అక్రమ్ పంపినట్లు తేలింది. ఇమ్రాన్ అక్రమద్ హైదరాబాద్. అయితే ఇమ్రాన్ సౌదీలో సెటిలయ్యాడు. సిరాజ్ ఏర్పాటు చేసిన అహీం గ్రూపునకు సంబందించి ఆకర్షితుడైన ఇమ్రాన్ ఎంత డబ్బులు అయినా పేలుడు సామగ్రి కొనుగోలుకు పంపుతానని సిరాజ్ తో చెప్పినట్లు తేలింది. ఇమ్రాన్ అక్రమ్ సిరాజ్ కు సౌదీ లో ఉండి ఆర్థిక సహాకారం అందించగా, వరంగల్ కు చెందిన ఫర్హాన్ మొహియుద్దీన్ తో పాటు ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన బదర్ తో పాటు మరికొందరు సిరాజ్ గ్యాంగ్ లో యాక్టివ్ గా ఉన్నట్లు పోలీసు అధికారులు గుర్తించారు. గత ఏడాది చివరలో ముంబయి, ఈ ఏడాది ప్రారంభంలో ఢిల్లీకి వెళ్లిన సిరాజ్ పలువురిని కలిశారు.అద్నార్ ఖురేషీ, దిల్షన్, మోషిన్ షేక్, జస్సీర్, షమద్, అమీర్ అన్సారీలో సిరాజ్ భేటీ అయి మాట్లాడినట్లు కౌంటర్ఇం లిజెన్స్ అధికారులు, ఎన్ఐఏ అధికారులు తేల్చారు. వారితో సిరాజ్ ఏం మాట్లాడారు? వారిని సిరాజ్ ఎలా ఉపయోగించుకోవాలనుకున్నాడు? అన్న దానిపైనే ప్రస్తుతం అధికారులు దర్యాప్తు కొనసాగుతుంది సిరాజ్, సమీర్ ల కదలికలను ముందుగా గుర్తించడంతో బాంబుపేలుళ్ల కుట్ర భగ్నమయింది. ఈ ఇద్దరికి అన్ని రకాలుగా సహకారం అందించిన వారిపైనే ఇప్పుడు ఎన్ఐఏ అధికారులు ఫోకస్ పెట్టారు. ఇంకా ఎవరెవరి ఖాతాలో నిధులు ఏమైనాజమ అయ్యాయా? సిరాజ్ తో పాటు ఇంకా ఎవరైనా పేలుడు పదార్థాలు కొనుగోలు చేశారా? అన్న కోణంలో ఎన్ఐఏ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. విజయనగరం పోలీసులు నమోదు చేసిన ఈ కేసును ఎన్ఐఏ అధికారులు తీసుకుని దేశ వ్యాప్తంగా సిరాజ్ నెట్ వర్క్ ను ఛేదించాలన్న భావనలో ఉన్నారు. విదేశీ హ్యాండర్లను గుర్తించడంతో పాటు దేశంలోని పలు ప్రాంతంలో ఉన్న స్లీపర్ సెల్స్ ను తమ కస్టడీలోకి తీసుకోవడం ద్వారా మరిన్ని వివరాలు బయటకు వచ్చే అవకాశముందని ఎన్ఐఏ అధికారులు భావిస్తున్నారు

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com